జ్ఞానధ్వస్తకటుంబశాదులు తపోంచత్సిద్ధయోగీంద్రులే। ప్రాణజ్యోతిఁ బరాత్పరునిలిపి తారధ్యాత్మలంజాతురా। నానాజంతుకదంబగర్భనిలయుం డై త్రిలోక్యసంతానునీశానుంగొల్చెదనిష్టసిద్ధికినజస్రంబంతరంగంబునన్॥ ౧౦౭॥ చ॥ అనివినయోక్తినిట్లుకొనియాడెడుగౌతమమౌనిచెంగటం। దనరగశంకరుండు గణనాథముఖప్రమథాళితోనుమా। వనరుహనేత్రతోఁబొలిచి వత్సలభావము హెచ్చనమ్మహా। మునివరుఁడాసిమైనిమిరి మోదమునాదలఁదెల్పియిట్లనున్॥ ౧౦౮॥ కం॥ పుత్రా గౌతమ తగనీ। స్తోత్రంబున మెచ్చువచ్చెదుర్లభమైయా। ధాత్రిఁ బ్రసిద్ధంబగు వర। మాత్రంబున వేడుమిత్తునతికుతుకముగన్॥ ౧౦౯॥ వ॥ అనియివ్విధంబునఁ జంద్రశేఖరుండు ప్రత్యక్షుండై వరంబడుగుమనుటయు నతండత్యంతభక్తితాత్పర్యసంభ్రమసంతోషవినయవిస్మయాదులొక్క మొగింబిక్కటిల్లియుల్లంబునం బెల్లుగ నల్లుకొనన లఘునవహర్షబాష్పాకులితలోచనయుగళుండై లేచి సాష్టాంగదండప్రమాణంబాచరించి నిలిచి ముకుళితకరకమలుండై మెండుగ వెండియు వినుతించి యిట్లనియె॥ ౧౧౦॥ శా॥ దేవా నన్ను గరుణించి యిష్టము ప్రసాదింపందలంతేని స। ద్భావంబందు భవజ్జటాంతరమునన్వర్తించు గంగామహా। దేవిం గౌరిలనీవెనాపుడు మహాదేవుండు సంప్రీతిమై। నీవీవిశ్వముఁ బ్రోవఁ గేఁడితివిదానిం గొమ్ము నేనిచ్చితిన్॥ ౧౧౧॥ వ॥ అనికలకలంబలికెడు వలిమలయల్లునిపలుకులు వినికులుకుచు నప్పారుతపసీయప్పరమేశ్వరుంగనియప్పా యేరునాయీస్తోత్రంబున దేవీసహితుండవగు నిన్నుఁ బ్రస్తుతించువారికెప్పుడును సర్వకామసమృద్ధియుం బరమార్థంబునుంగలుగునటులం బ్రసాదింపవేయనినఁ బరితుష్టుండై యష్టమూర్తియట్లకాయిచ్చితి నింకం గొన్ని వరంబులిత్తు వేఁడుమనిన వినయవినమితశిరస్కుండై యుష్మజ్జటాజూటికాంతరంగయగు గంగ బ్రహ్మగిరిఁజేరునట్లును ఇందెక్కడనైననొక్కచోఁ దానమాడిన మాత్రన మనోవాక్కాయజంబులగు బ్రహ్మహత్యాది పాతకంబులు విలయంబునొందునట్లును సూర్యసోమోపరాగసంక్రమణ పుష్యార్కజన్మనక్షత్రవ్యతీపాత దినత్రయమహాలయ పుష్కరాదిపుణ్యదినంబుల నన్యతీర్థంబులస్నానదానాదులనగు ఫలంబీజగత్పావని నిస్మరియించునంతనలభించునట్లును చతుర్యుగధర్మంబులును సకలదేశధర్మంబులును దేశకాలాదిసంయోగధర్మంబుల్లును నిందుఁదగియుత్తమోత్తమంబులగు నట్లును ఇజ్జగస్నాతకుశతయోజనాంతరప్రవిష్టులగు మహాపాతకులును దశపూర్వదశాపరస్వపితృగణంబులతో ముక్తింగనునట్లును స్వర్గమర్త్యపాతాలంబులనున్న సకలతీర్థరాజంబులందమలో నంగలుప్రకొని సాగరసంగమంబువనుక నుభయతీరప్రదేశంబులను త్తరోత్తర ప్రబలములైన పుణ్యతీర్థంబులడుగడుగునకు ననేకశతసహస్రంబులు నిందుగలిగి విశిష్టంబగునట్లును, దైవప్రేరణంబున నేతజ్జలాంతరంబునఁ బంచత్వమందిన పంచమహాపాతకులగు పంచజనులకును భవత్సరూపంబున ముక్తికాంతా

శాదుబుః కల్మషములు

మౌక్తికమణిహారకర్పూరసారదర్పితవక్షఃపీఠికావాస సౌఖ్యానుభవంబనంతంబగునట్లును, మరియు మదగోచరానంతపుణ్యఫలంబులెన్నియేనగునవియన్నియు నిగ్గౌంతమీయంబులం గలసియుండునట్లును, గరుణించి వరంబులొసంగవేయనినఁ బరమానందభరితాంతరంగుండై గంగాధరుండిట్లనియె॥ ౧౧౨॥ క॥ ముతివర నీకేడినయతు। లితవరములనెల్ల నీకు లీలమెయి నొసం। గితిని గోదావరి చిం। తితములొసఁగుననిశివుండదృశ్యం

—※ గౌతముఁడు బ్రహ్మగిరికి గోదావరిందెచ్చుట. ※—

డయ్యెన్॥ ౧౧౩॥ సీ॥ అంతట శివునాజ్ఞ నాలోకపావనభాగమనోన్ముఖబుద్ధినుండఁ। దని గౌతముండును మనమున హర్షించి సరిదన్వితంబగు జడనుగొంచు। అమరాచలామరేంద్రావృతుఁడై బ్రహ్మగిరికేగ జేజేయనిరులవాన। గురియించిరంత భూసురులెల్ల జయజయయంచునాతని నాశ్రయించిరంత॥ గీ॥ సరగఁ దత్కూటమందునజ్జడను దించి। సారెకును సంస్మరింపుచుఁ జంద్రమౌళి। నిటలతటమున నంజలిపుటిఘటించి। గంగనిట్లని ప్రార్థించెఁ గలితభక్తి॥ ౧౧౪॥ గీ॥ బుడుతనెలదాల్పు టాడయనిజడను బోడమి। యురువడిని నామపాపౌఘముడుపఁ బుడమి। కవతరించిన యోతల్లియలరినాకు। సౌఖ్యము హితంబు ప్రజ్ఞయొసంగవమ్మ॥ ౧౧౫॥ చ॥ అనవుడు గంగ తానాకవియచ్చరకామినినైయె మునీంద్రుతో। ననుఁగృతకృత్యుడైతివి మహామహ! యేనిక శంభుచెంతనై। ననుమరియేడకైననుఁ జనంగలదాననటన్నఁ బల్లిరో। వినువినుమజ్జగంబులు పవిత్రము సేయఁగఁ గాదె తెచ్చితిన్॥ ౧౧౬॥ క॥ పురహరుఁడును నాకట్లనె। వరమొసఁగెనుఁ గాన తల్లి వరగుణవల్లీ। కరుణన్నీవటు సేయుము। తిరముగ నిఁక నన్యగతియదిందలఁపకుమీ॥ ౧౧౭॥ వ॥ అనితన్నుమిగుల వేడెడునజ్జడదారినుడువులాలించి గంగయుం గరుణాతరంగితాంతరంగయైయట్లయగుంగాక యనితదనుమతంబువడసి తామూడువిధంబులై యంతటను సమఫలప్రదాయినియగుచుఁ దొరగంటిదొరలతెరువున నలుదెసంగులనుఁ బుడమి నేడుగతులనురసాతలంబున నాల్గుప్రకారంబులను నిలిచి ముజ్జగంబులావరించెనంత బ్రహ్మగిరినుండి విడువంబడి ప్రాక్సముద్రగామినియైయెల్లకడలను నుత్తరోత్తరాధికపుణ్యఫలంబులొసంగు గోదావరీగంగ నంతరంగంబుప్పొంగ నప్పారుతపసితాపసపరివృతుండై వలఁగొనుచు నొక్కనాఁడు సుతోలుతండొలి నెలఁదాల్పు సాన్నిధ్యంబుఁ గల్పించుకుని పూజించి తానెల్లతీర్థంబులస్నానంబుఁ జేయందలంచి యదియెట్లు సిద్ధించుననియడిగిన నతండిట్లనియె॥ ౧౧౮॥ గీ॥ లోకనుత! చారచారకనేకతీర్థ। ములు ప్రకాశిలు గౌతమీపుణ్యనదిని। నెల్లకడలను నేసన్నిహితుఁడనగుచు। నుండి జనులకుకామప్రదుండనగుదు॥ ౧౧౯॥ వ॥ అనిమరియు మునిపుంగవ పుంగవాంహోభంగయగు భాగీరథీగంగ గంగాహరిద్వారప్రయాగగంగాసాగరసంగమాదులయందును, నిఖిలజనశర్మదయగు నర్మదదేవగిరియందు యమునం గలసిన తావునను సరస్వతియమునాసంగతయై ప్రయాగప్రాంతంబునను, ప్రభాసతీర్థంబున సరస్వతిం గూడిన చోటు

నను, కృష్ణ, భీమనది, తుంగభద్రలు, మూడుంగూడు నెలవుననుు, తపతిపయోష్ణితోఁగ లియుచోటనుమాత్రన నొక్కొక్క కాలంబున సేవించు నొక్కొకరికిని నొక్కొకదాని నిచ్చుగాని నెల్లెడలనెల్లరకు నెల్లఫలంబులీఁజాలుటకుంజాలియుండవని వెండియు॥ ౨౦॥సీ॥ ఈ గౌతమీనదియొటనయిన నెప్పుడదాఢ్ఢ నన్నియునిచ్చునందరకును। అట యోజనశతద్వయమునందు సార్ధత్రికోటితీర్థంబులుకొమరునిందు। బ్రాహ్మి, మాహేశ్వరి, వైష్ణవి, గౌతమి, కామదాయి, సునంద, గంగ, నంద। గోదావరి, యనెడుగోత్రంబులఁజెలంగిస్మరణమాత్రన పాపసమితిడించు। నెపుడునైననీగంగాంబనెడఁద నొకటఁ। దలఁచువారికి మోక్షంబుగలదటన్న। పుణ్యదినమున నొకతీర్థమునమునుంగఁ। గలుఁగుఫలమే మొనేనెరుంగనుమునీంద్ర॥౨౧॥గీ॥ అధికతరము రేవాతీరమందుఁదపము। ధరఁగురుక్షేత్రమునయందుఁదానమలరు। కాశిగంగకడఁజావుఘనతరంబు। మూటగౌతమిదగిఫలంబులనొసంగు॥౨౨॥గీ॥ అఖిలభూతములనువారియధికమందుఁ। దీర్థభూతములగుసురద్వీపవతులు। వానికెక్కుడుజాహ్నవిదానికన్న। ఘనము గౌతమితత్సమధునిగనము॥౨౩॥క॥అనియమ్మునియత్నమ్మా। తనుమాన్పెను వింటివేక దానారదద। క్షీణగంగరూపఫలములనననాతడునలువగాంచియునుసిట్లమ

—❋ భాగీరథీవృత్తాంతసంగ్రహము. ❋—

రిక॥౨౪॥గీ॥అనఘధరణీసురాహృతంబైనగంగ। మహిమవినినంతనలరెనామనము మరియు। బాహాంబాహృతమైయొండుబరఁగునంత। వదియుఁగరుణింపువినియెదనని ననతఁడు॥౨౫॥సీ॥ వసుధవై వస్వతాన్వయసింధుజాతుఁడిక్ష్వాకునానొకరాజవర్యుఁడొప్పు। నతనిసంతతిసగరాఖ్యుఁడుపేర్వొంది। హయమేధదీక్షితుఁడగుచుఁబశువు। విడిచిననఱువదివేవురుపుత్రులువెనువెంటఁగాచుచువెడలుచెటిఁగి। శతమఖుఁడత్తేజిశాంబరిఁగొనిపోయిబలిసద్మఁగపిలునిపజ్జడాచె। సాగరులెల్లనాసన్నదొరుంగకచెదరిదీవులనెల్లవెదకివెదకి॥విసికివేసారిచింతిలివింటివాఁకు। వలనవుడమిని గ్రొచ్చుచాకలికిమన్ను। మెసవుచురసాతలముఁజేరిమెలఁగనచట। గపిలుచెంగటసవసత్తిఁగాంచికనలి॥౨౬॥ఉ॥ పట్టితిమద్దిరయ్యామనప్రజ్ఞ బ్రకాశిలనేడుజన్నపుఁ। బట్టువదొంగవీఁడెజడదారితెరంగుననాట్యమాడెడుం। బట్టుఁడుకొట్టుఁడంచుఁదన పజ్జకురాఁగనిమానితెప్పల। ట్టిట్టుఁగదల్చిచూచుచునవుడేబసుమంబయిరెల్లసాగరుల్ ॥ ౨౭ ॥ వ ॥ అంతనక్కడ ॥ గీ ॥ నేఁటరేపటవత్తురన్నాటవిడిచి। సగరుఁడేగినపుత్రులజాడవినక। శోకదందహ్యమానుఁడైసోలినీడు। వలననంతఃనిమరింతవనటనొంది॥౨౮॥వ॥ అంతఁదనతనయులరువదివేవురునుఁగపిలుఁగోపానలంబునభస్మావశేషులగుటయునసమంజసుండనునపరపుత్రుండ సమంజసుండగుటకతనననన్యదేశప్రాపితుండగుటయుఁదానుయజ్ఞదీక్షితుండగుటయునెరింగిజన్నంబుపూర్ణంబగుటకు నెద్దియుపాయంబుఁగానకతనమనుమండసమంజసపుత్రుం డనుమం

తుండనుబాలకుంబిలిచికార్యంబెరింగించియిట్లనియె॥ ౨౯॥ వ॥ ఇపుడుకుమారసీవుచనియెవ్విధినైననిమఖాశ్వరాజము। కపిలునివేఁడితెచ్చినవకార్యసమాప్తినొనర్చినన్నుఁగా। వ్యవినిలఁజేయవేయనినవచ్చియుతండురుసంతసంబుతో। నపగతభీరుడైనడిచెనకపిలుండువసించుచక్కికి॥౩౦॥ గీ॥ పోయిపెతరులబసుమంబు పోగువులవుల। విమలవిజ్ఞాననిష్ఠాప్రవిష్ఠుఁడయిన। కపిలసంయమితల్లజుఁగాంచియెదద। భక్తిమీరఁగస్తుతియించిపలికెనిట్లు॥౩౧॥శా॥ సత్రార్వాహృతతస్కరభ్రమమునంజచిరంపలేనట్టిమ। త్పిత్రజ్ఞానమునైఁచిసంయమివరా పేర్కొందుఁడైతామహా। పుత్రత్వప్రతిపాదకానఘమఖాశ్వంబిచ్చిరక్షింపుమా। క్షత్రత్రాణప్రతిసక్తభూరికరుణాధారేయమానీశ్వరా॥౩౨॥క॥అనివేఁడుకుమారునిఁగని। మునిచంద్రుండైతఁదఁబొడలిపుత్రాయిదెకొమ్మనితన్మఖపశువాసఁగె। న్మునులిలఁగరుణాద్రిమ్మదుమన్నోభరులేకా॥౩౩॥ వ॥మునీంద్రా! యట్లిచ్చినవాసప్తతంతుతురంగమశ్రేష్ఠంబుఁబుచ్చుకొనియనుజ్ఞాతుండై యచ్చతురుండురువాహినీపరివృతుండయి నిజరాజధానికింబనివినిసగరచక్రవర్తికిందనవర్తనంబాద్యంతంబుగావిన్నవించుచును త్తమంబగునక్కత్తలానినివేదించుటయునతండునుదానయజ్ఞశేషావభృథాదికంబొనరించినిర్వర్తితనిత్యకృత్యుండయినిత్యంబప్పౌత్రునింగూఁడి విస్మృతపుత్రశోకుండయిపాకశాసనుబోలిలోకపాలనంబుఁగావించుచుసుఖంబుండె॥౩౪॥సీ॥ అంతటనయ్యంశుమంతునకాత్మజుఁడైభగీరథుఁడనునతఁడువొడమి। తాతలగతివిని యాతతచింతాస్వితాత్ముఁడయిముత్తాతనడిగిచెడలి। కపిలమహామునికడకేఁగిసాగరుల్ముక్తిజెందెడుదారిభక్తిఁడి। తదనుమతంబునఁవారుచుకెలిదిప్పకడకేఁగియొక్కకోనఁగనులఁగాంచి॥యచటవీరాసనాసీనుఁడగుచువాచి। యతఁడునియతాత్ముఁడయియుండియధికతపము। శివునిగురియించిపెక్కేండ్లుసేయునంతఁ। బొలిచెఁదనచెంతనెమ్మనుపులకరింప॥౩౫॥చ॥పొలిచినభూతనాధునకుమ్రొక్కిమహాసాదుమహాత్మ! మానులుం। దెలియఁగలేరుపోయనినసేనొకబాలుఁడమూఢచిత్తుఁడం। దెలిసినుతింపఁజాలఁగలనే! సచరాచరజంతుకోటిలో। నిలిపిననిన్నునన్నుఁగరుణింపుదయాకర! చంద్రశేఖరా॥౩౬॥చ॥ అనివినయంబుదోఁపఁగొనియాఁడుభగీరథుఁజూచిశంకరుం। డనియెఁగుమార! నీమదికినైనవరంబొకడిత్తుఁగోరుమా। యనజడగంగనిమ్ము పరమాత్మ! పితామహపావనార్థమై। కొనియెదనన్న నిచ్చితినిఁగొండిక! గంగమువేఁడికొమ్మికన॥౩౭॥వ॥అనియానతిచ్చుటయు॥ఉ॥ తోఁడనెగంగవేఁడిపరితుష్టఁగఁజేసియమేటినాజ్ఞచేఁ। గూడినదానిఁదోడుకొనిగొబ్బనబోయిరసాతలంబునకు। బూడిదప్రోవులైనతనపూర్వులఁబూతులఁజేసిదాననీ। తేఁడుజగంబులన్నియునుతిక్కభగీరథుఁడెన్నఁనల్పుఁడే॥౩౮॥వ॥ఆభాగీరథిగంగయుంబోలుతశివుజటాజూటంబువలనహిమవచ్ఛిఖరాగ్రంబునంబడియటనుండిభారతవర్షమధ్యమార్గంబునసా

గరళిలంబు సేరితద్భస్మరాసులం బారివారికి పుణ్యగతులొసంగి పూర్వసముద్రగామి
యై బ్రాహ్మీ మాహేశ్వరి వైష్ణవి భాగీరథి జాహ్నవి గంగ యను దివ్యనామంబుల సకల
సంపత్కరంబై కరంబు డంబు మీరు నది భాగీరథ్యవతరణ ప్రకారంబని మరియును॥ గీ॥ శి
వుజడలనుండి బుడమికి ద్వివిధమగుచు। నవతరించిన గంగ వింధ్యాద్రికుత్త। రమున జా
హ్నవియన దక్షిణమున గౌత।మియని పొగడొందిపాపప్రచయములడఁచు॥ ౨౮౦॥ వ
హాస్రగ్ధర। మునివర్యా! గంగజన్మంబును నదిజగతిం బొందుటల్లోనుగానై। చనునీయా
ఖ్యానమెల్లం జదివిన విని నర్వపాపౌఘనాశం। బును సౌఖ్యావాప్తి చేతస్ఫురిత స
కలమప్పున్యధార్థంబు జన్మం। చనియింకొద్దానినస్నీవడుగఁదలచితో హాళి మైఁదె
ల్పుదానిన్॥ ౨౮౧॥ వ॥ అనవుడు నారదుం డేమియడిగెనట మీద నడచిన కథావృత్తాం
తం బెట్టియది యంతయుసవిస్తరంబుగాఁ గృపాయత్తచిత్తంబున నానతిమ్మని నైమి
శారణ్యవాసులు సూతు నడుగుటయును॥ ౨౮౨॥

—※ ఆశ్వాసాంతము. ※—

శా॥ దుగ్ధాదుగ్ధకుచోపగూహనమిళల్లోకప్రియామోదరు। న్మార్గా
మార్గితవల్గువిస్తృత సువత్సస్స్వర్గస్స్వర్గాధిపో। త్సర్గోత్సర్గసురేషణా
వృతజగద్వర్గా చతుర్వర్గదా। భర్గాభర్గనిసర్గ సర్గగళితోత్పత్త్యాది
సంసర్గకా॥ ౨౮౩॥ కం॥ అక్షయాక్షయామల। వీక్షాప్రక్షోభమోక్షభిక్షా
ధ్యక్షా।దక్షాధ్వరశిక్షజగ।ద్రక్షాధికదక్షపక్షరాక్షసరూక్షా॥ ౨౮౪॥ మాలినీవృత్త
ము। నిరుపమవృషపత్రా నిర్జరస్తోత్రపాత్రా। సురుచిరశుచిగాత్రా సూర్యసోమా
గ్ని నేత్రా। గురుతరసుచరిత్రా గోత్రకన్యాకళత్రా। పరమపురుషమిత్రా భక్తచిత్తా
బ్జమిత్రా॥ ౨౮౫॥

గద్యము॥

ఇది శ్రీపరమేశ్వరానుగ్రహ సమాసాదిత కవితావిచిత్రాపస్తంబసూత్రపవి
త్ర కౌశికమునిచక్రవర్తిగోత్ర, శ్రీపాదకులకలశార్ణవపూర్ణరాకాకైరవమి
త్ర, సుబ్రహ్మణ్యార్యపౌత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర, సుచారిత్రాగ్రిఘునాతనోభయక
విమిత్ర, సకలసజ్జనవిధేయ, కృష్ణమూర్తినామధేయ ప్రణీతంబైన గౌతమీమాహా
త్మ్యంబను మహాపురాణంబునం బూర్వభాగంబునందుఁ

ప్రథమాశ్వాసము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.

మార్గామార్గితః కస్తూరిచేనంతటను వెదుకఁదగినటువంటి॥ స్వర్గః॥ అ
క్షిత॥ నింద్రియగ్రహము కలిగిన నాశము లేని స్వచ్ఛమైన చూపుకలవాడా॥ పక్షః
వాహన॥ పక్షశత్రులగు॥ రూక్షాః సహనము లేనివాడా॥

శ్రీరస్తు.

గౌతమీమాహాత్మ్యము.

పూర్వభాగము, ద్వితీయాశ్వాసము.

కం॥ శ్రీకరహైమవతీకుచ। నాకాగమసుమగుళుచ్ఛనవ్యవిహారీ। ప్యాకలి
తేందిందిరవ। ర్యా! కారుణ్యరసధుర్య! రాజితశౌర్యా॥ ౧॥ వ॥ దేవా! దివ్యచిత్తం
బున నవధరింపు మక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లని చెప్పందొడంగె న
ట్లడుగుమనిన నలువం గాంచి నారదుం డిట్లనియె॥ ౨॥ చ॥ జలజజ! దీననావనసము సం
తసమందెడుఁగాని దీనిపై। బొలుపగు నెల్లతీర్థఫలముల్వినఁగోరెద గానవాని
లోఁ। దొలుత మహీసురుండిలకుఁదోకొనివచ్చిన గాంగతీర్థము। ల్ఫలముల వే
ఱువేఱు కథలన్వినుపింపు యథాక్రమంబునన్॥ ౩॥ ఉ॥ నావుడుఁ దమ్మిచూలియను
నారద! తీర్థమహత్వముల్పృథ। గ్భావఫలేతిహాసముల పారములాఁదుట కేను
వింటకు। న్నీవునుఁ జాలమైన శివునిన్మదినిల్పి యొకింత తెల్పెదం। గావున తీర్థరూప

—※ త్య్రంబకతీర్థము. ※—

ములిఁకంగడకన్వినుమంచునిట్లనున్॥ ౪॥ మ॥ ఎచటన్మానికిఁ ద్ర్యంబకుండు మది
లో నెంచంగఁ బ్రత్యక్షుఁడై। రచనల్సొంపెనాగంగ పారుటకొంగిం బ్రారంభమై భవ్య
మౌ। నచటం ద్ర్యంబకనామతీర్థము జనేష్టార్థప్రదంబై జగ। త్పవిత్రయంబం
దునఁ బేరుపొందితొలుత న్వర్ణింపఁగా నొప్పగున్॥ ౫॥ శా॥ ఆ తీర్థంబు సదేశదేశము
న బ్రహ్మజ్ఞానదీక్షుండు శ్రీ। గౌతమ్యానయనైకదక్షుఁడు తపఃకర్త్రీన్వయాధ్య
క్షుఁడా। పూతాత్ముండుగులాంగనామణియుఁదాఁ బున్నామదుర్నారకా। తీ
ర్థాధకంబయి కన్నయట్టు ప్రజతో దీపించుమన్నేస్తువై॥ ౬॥ గీ॥ అటస్వయంవ్యక్తమ
గ్గౌతమార్చితంబు। త్య్రంబకేశ్వరలింగంబు దర్శనమునఁ। బరమపుణ్యదమైన తద్భ
క్తలోక। హృదయతాపహమై నేటికి సకమెసఁగు॥ ౭॥ కం॥ అటనాకపెనుచరియం
ద్రి। స్ఫుటముగ జటవలెఁగనంగఁ బొఁసఁగెడుఁ మదిఁద। త్తటమున విలములు రెం
డ। చ్చోటనుండియ వెడలు గంగ సుకృత మొసంగన్॥ ౮॥ గీ॥ కాశికేగి గంగఁ గావ
డితోఁ దెచ్చి। భక్తినచటఁ బారువారి గలిపి। త్య్రంబకేశుదాన నభిషేక మొనరిం
చి। తగగ మించు చుండ్రుఁ దైర్థికాళి॥ ౯॥ వ॥ వాచంయమకౌశికా! నాసికాపురం
బున కనతిదూరంబుననున్న బ్రహ్మగిరియందు గోదావరి ధారనారంభించుచోటం

త్ర్యంబక సాక్షాత్కారకారణంబునవై స్నానపానాదుల ననంతఫలదంబగు నా
త్ర్యంబక తీర్థమహత్త్వంబు సవిస్తరంబుగా నెఱింగింప దుస్తరంబది మొదలు
సాగరసంగమంబు దనుకం జేర్పొందు తీర్థరాజంబులెల్లఁ గ్రమక్రమంబున నాను
పూర్వికకథావృత్తాంతంబులతో నభివర్ణించెద సావధానమనస్కుండవై వినుము
నద్వితీయంబగు వారాహతీర్థ స్వరూపంబిట్లని చెప్పందొడంగె॥ ౧౦॥ క॥ తొలి
సింధుసేనుఁడనసురుఁ । కులజేఁడొగిఁదెల్లదేవకోటులఁగలనం । గెలిచితదధ్వరము

—※ వరాహతీర్థకథనము. ※—

రసా । తలమునకుంగొంచుఁబరచెఁ దలకఁగవారల్॥ ౧౧॥ వ॥ ఇక్కరణినుక్కు
మిగిలి యెక్కుడెక్కుడంగలుగు యజ్ఞసంభారంబులం దోఁచుకొని పాతాళంబున
కుంభారిన నారేంద్రిమ్మరి సెద్దియుం జేయఁజాలక దేవతలెల్లరుం దల్లడంపడి॥౧౨॥ చ॥
ఇహముఁబరంబులేదిటుల నీసవనాశనమైననంచుబ । ల్లహతహవడ్డిలెక్కవెసఁదా
పురసాత్తునిఁ జేరిసర్వముక్ । బహుగతులన్వచించి తమపాటుదలంచుకకుంబ
వమ్ముహా । మహుఁడనుమీకునేఁగలుగమాఁటికిబీతునఁగుంము శేటికిన్॥౧౩॥సీ॥ స
నభుజులార! నేశంఖచక్రగదాస్త్రములు ధరించివరాహమూర్తినగుచుఁ । బాతాళ
మున కేఁగి పరిమార్చిదైత్యుసవనముఁదెచ్చెద మీరువనటదక్కి । పదుఁడుపదుండుమీ
పదమునకని యంపవెన్నుని వీడ్కొనివేల్పుమూఁక । ధరణిపైనగునజగిరికేగి గత
మథాపేక్షమైహరిరాఁక వేచియుండె ॥ హరియుశంఖచక్రగదాది పరికరములఁ ।
గొనికమలచేతననిపించు కొనిరయమున । బ్రహ్మగిరిచెంతకయిదెంచి క్రతుభుగా
ళి । మనమలరజెప్పవేయక కనుచునుండె॥ ౧౪॥ సీ॥ పృథివిఁగ్రక్కదలించి పెకలిం
పగాఁజాలు ఖురములఖరముతాకయుచ కాళ్లు । బ్రహ్మాండభాండంబు పగిలించిబ
య్యలుగాలిలగావించుకోలమోర । జగములీరేడు నేర్చఁగఁజాలుబల్మిడుం గుఱుల
రాల్చెడువాఁడికోరపోడె । మాడింపఁబుట్టుమహానిలంబునగట్టు చెట్టులనెగరించు
పొట్టితోక॥ మేకుదిఱుగనిగళము మూపురముభరము । తిర్యగాయతోదరమువిస్తీ
ర్ణఖురము । వెలుగశౌర్యముమూర్తీభవించెననఁగ । శౌరియప్పుడు ఘోరభూ
దారమయ్యె॥ ౧౫॥ మ॥ హరియిబ్భంగివరాహరూపమున బ్రహ్మాద్రి యంతికంబందు
నా । వరగోదావరితీరమందుధరతీ వ్రప్రక్రియన్ వ్రచ్చిచొ ! చ్చిరహింగన్గానెల
మూలబలి లక్ష్మీలోలశాలంబుశా । ర్వరరాత్రించరజాలముగ్రవిషముగ్వ్యాళంబుఁ
బాతాళముల్॥ ౧౬॥ గీ॥ కనియచటగాపురంబున్న దనుజనాథు । సింధుసేనునిరూ
పరఁజేసికడిమి । ముఖమునందునమ్మహామఖముదాల్చి । మఱలవెంచేసిజన్నమవ
రులకొసఁగె॥ ౧౭॥ వ॥ అప్పుడప్పరమపురుషుండు సింధుసేనకృతాహవసంమర్ద

కర్దమంబగ్గౌతమీ ప్రవాహంబునం బ్రక్షాళనంబు జేసికొనియె దానంజేసి తత్తీర్థం
బువారాహంబునాఁబడె నవ్వరాహ నారాయణకృతబిల మార్గంబున గంగరసా
తలంబునకు నిర్గమించుచుండు॥ ౧౮॥ శా॥ ఏవేళన్సకలార్థకామములుదన్నెన్నం
గనేయిచ్చునో । యావారాహకతీర్థరాజమున స్నానాక్తులౌవారికి । న్వేవేగ
ల్గునశేషయజ్ఞ ఫలము ల్నిత్యంబునాపొంజలు । ల్పాపీణ్యంబునఁజేయువారిపెత రు
ల్స్వర్గస్థితింగాంతురా॥ ౧౯॥ వ॥ అనంతరం బఖిలపాతక సంఘాత విఘాతంబ
గు కాపోతతీర్థంబు జగజ్జేగీయమానంబగుఁ దన్మహత్త్వం బెట్టిదనిన ॥ ౨౦॥

—※ కాపోతతీర్థమహత్త్వము. ※—

చ॥ అలగిరినాకుటింటఁ దనకన్నిటఁబోలిన నాలు బిడ్డలం । గలసివసించుఁ
గాపురముగా నొక వ్యాధుఁడసాధు గుణాధమక్రియా । కలితఖలాధినాథుఁడు,
జగన్నుత సాధుజనాపరాధుఁడా । కలుషమ్మృషాతి హేయగురు కర్మవచస్తనుబో
ధితాధుఁడై ॥ ౨౧ ॥ గీ ॥ బండికందెనజిగిబైసిమాలినకొకె । వికిరిబడుగుటాడలు,
వేసడంపు । సారము, బూచినడలు బరగజీవచ్ఛవ । మనగఁ గనఁగనయ్యెనల్ల
బోయ ॥ వ॥ అతిక్రూరుండగు నజ్జడుండు॥ ౨౨ ॥ మ ॥ పురమల్గాల్చుచుగోపు
రంబులు గుడుల్ప్రాకార్చుచు న్నూతులుం । జెరువుల్ ద్రెంచుచుఁదోటలన్నఱుకు
చున్ శిష్టాళిదూలించుచున్ । దెరువుల్గొట్టుచుఁ గన్నపెట్టుచును గోధేన్వాదు
లం జెద్దని । ద్దరజెందింపుచు సాధ్వులం జెఱుచుచుండు ర్వృత్తిమైవతిల్లుల్॥ ౨౩
వ ॥ ఇట్లు సకలప్రాణిలోకా కాలమృత్యు స్వరూపుఁడై పాపాత్ముండగునమ్మృ
గవధాజీవుండను దినంబును ॥ గీ ॥ పులుగులను జంపి తినుచును వెలకునమ్మ్యుకొ
నుచు నది యబ్రతుకుగాఁద ధనుసరంబు । లైన సాధనములనెన్ని యెనిఁగూర్చు
కొని యటవులెల్లఁ దిరుగుచు మనువసించు ॥ ౨౪ ॥ గీ ॥ అప్పుడొకనాడు గ
య్యాలియాలి । దూరమడవికి జనికడు పెరుగలుగు । పులుగు గములఁదెమ్మని
రోజువలెనుగాక । పీఁకమిక్కిలిగాఁగోసి పెట్టుటయును ॥ ౨౫ ॥ మ॥ జిగురుంగం
డెలువిల్లునంబులుబఁల్జిక్కంబురుల్గత్తులుం । దగునీటెల్గొని పేటకైఁగనఁగడుందవ్వైన
మహాద్గహనం । బగుబల్గానకుఁ బోయియందలరునానాండప్రభూతాళి, దై । వగతింజి
క్కఁగఁ బట్టెజిక్కువలలన్ వ్యాధుండు సక్రోధుఁడై ॥ ౨౬ ॥ వ ॥ ఇట్లుపరా
హ్ణంబు దనుక నానావిధపక్షిజాలంబులఁజాలంబులంబట్టి గరులువిఱిచి విరవక చంపియు
జంపకయు ఉక్కంబునం బెట్టుచుండ నట్టెడ గారుమెండగాయ వెట్టుగఁబుట్టినసీరు
వట్టినఁ దట్టుతడంబడుచు నడచుచు నెట్టకేలకు తనకు టీరంబునకుం బోవనుంకిం
చు సమయంబున ॥ ౨౭ ॥ చ ॥ కడువడిఁ జూడ్కిచీకటులుగ్రమ్ముత ళుక్కనుమిం

ఘనవీగలుం । బడబడ లాడుమబ్బులును బ్రాకులఁగూర్చెడు హోరుగాలులుం। బడువడిగండ్ల చప్పుడులు పర్వెడు సల్పరికింపఁ గాక పెం। గడవలఁద్రుమ్మరించుగతిగాఁ గురిసెం బలు వానమూడు జాల్ ॥ ౨౮ ॥ వ ॥ సంవర్తసమయంబునందుంబలె ఘనాఘనభోంతరాళంబులే కార్ణవంబుగా వించు నమ్మహావర్షంబున ॥ ౨౯ ॥ ఉ ॥ క్షుత్తృష్ణ బంటి నీటఁ బడి కొట్టుక యేడ్చుచు నన్నరాధమున్ । డత్తరిఁ జిక్కమున్విధికమాయఁ బుడేడకుఁ బోదు నొక్కయుం । బెత్తినభీతిచేఁ గదలి యేఁగుచుఁ జిక్కలరాఫిజొంపమై । హత్తిన మట్టిచెట్టు కటి యాడఁగనుంగొని దానిమిట్టునన్ ॥ ౩౦ ॥ కం ॥ తడిసినగుడ్డల వడవడ । వడకుచుఁ జెంబారునీరు పాణిందుడుచుచు। న్నుడుచుక క్షూర్చుని సతిపైఁ । గొడుకుల పైనానవట్టుకొని జీవించెన్ ॥ ౩౧ ॥ వ ॥ అంతనజ్జడిసూర్యుడ స్తంగతుఁడైన కొంతవడి కొక్కించుకఁ గుటయు నయ్యోటుకుఁ గన్నునుంగాలునుం గాన రాక మిన్నుమన్ను లేకంబులై కాటుకబ్రామినటులఁ జిక్కనగునక్కటికి చీకటిసద్దమతెయి నాభిదఘ్నంబైకంటకాకీర్ణంబగునడుసు ధారిమార్గతంబగు తనకుటీరంబునకుం బోఁజాలక మృత్తి మిట్టునశిలయై సజ్జగా శీతార్తుండై శయనించి కునుకకేకాకియై యనేక విధంబుల మనోవ్యధలం గదలుచుండె నాసమయంబున ॥ ౩౨ ॥ సీ ॥ అన్నగ కోటరమందుఁ గాపురముగా నొకగువ్వ పెక్కేండ్లనుండి యుండు । నాలుబిడ్డలతోడ నధికసుఖంబున" నానాఁడు మేతకై యటుగిపెట్టె । రాతిరిజామైన రాకుండి తడసిన నక్కపోతము నలుదిక్కులరసి । యెల్లరాల్పడఁ గూతలిడిన రామిఁ దపించి డగ్గుత్తికను పెట్టి దిగ్గుమనగ ॥ నకట యెట్టులయేనిఁ గడుదవ్వువికలయగచు । మేతకైఁ జనిపెంజడి మేనుదాకె । గాలులు తడిసీసనీతేయిఁ గదలలేక । నొకటఁబడియుండెఁ గాబోలు నొక్కతెలియ ॥ ౩౩ ॥ వ ॥ అనియిట్లక్కపోతము మిక్కిలి యక్కువంబగు చింతాసాగరంబున మునిఁగియొక్కింతకక్కపోతినుద్దేశించి ॥ ౩౪ ॥ సీ ॥ ఎచటనుంటివా చెలి ! యింత ప్రొద్దాక చోటననుఁ బాసియుండుట నాయమటవె । యేకారణంబున నేమైతివో వానయేపునఁ దెగితివోయి గురుబోడి । నవుటూలకే సజ్జనయయుండినన్నిట్టులాడించుచుంటి వోయలరుగొమ్మ ॥ నినుఁ బాసియే నొక్క నిమిషమాత్రంబైన నెమ్మినఁ బ్రాణముల్నిలుపఁ జాల ॥ నింటికిప్పుడవత్తోయికోనె వత్తువోయంచు । నాసవట్టి యెచటనలుకనైన।నోళ్లడచి నీదుపిల్లలువాపోవు । వానివనటదీర్పనైనరావే ॥ ౩౫ ॥ చ ॥ కడుకొనితేయునుంబవలుఁ గష్టములంటఁగ నీకె సౌఖ్యముల్ । దొడరఁగఁ జేయుచుంబయలదోచెడు ప్రాణమవై మెలంగుని । వెదసినబోటి సాకుసుతులేటికిఁ గాపుర మేటికోరుకు । చ్చెదుననదిమేని జేటికిఁ జీటికిమాటికిమాటలేటికిన్ ॥ ౩౬ ॥ వ ॥ అనివిక

లగవంబునంబలుకుచు పలువెఱంగులంబలవరించెడు తన చెలువుని పలుకులంతకుమున్న పన్నిన యక్కిరాతుని చిక్కంబునఁ జిక్కిచాఁ కొక్క మొగిప్రాణంబులు క్కఁబట్టుపడియుండిన యక్కపోతివిని పతిమదికింతయెక్కిన యతివగా? పుణ్యవతియని సంతోషితస్వాంతయై, సన్నంపుఁబొలుంగునఁ దానులుబ్ధక సంభ్రమైవలలఁ జిక్కి జీవమాత్రావశిష్టయై కష్టదశనుండుటమగని కెఱుంగించి, విధికృతంబునకు వగవంబని లేమడుగు మనుడు నప్పలుకులు మలుకుతై చెవులుసోకం జెగ్గిలి యగ్గువ్వ దిగ్గనన న్నగంబుఁ డిగ్గనుఱికి వలలోఁ బులుగులఱాపిడిం దగిలిపోగులు దాని చెంతకుంజని కనుంగొని కంటికిఁ గడ వెడునీళ్ళు గావలవలపోవుచు నిట్లనియె ॥ ౩౭ ॥

మ ॥ అకటా యొక్కని సొత్తుగాని వనమందావాసముం బొందియొండ్లకుకే డెన్నఁడుం జేయ కాకులలముల్ భక్షించుచుం గాలమి । ట్లొక చందంబున వెళ్లఁబుచ్చు మనకయ్యో దయ్యమేర్పంగఁజా । లకయిప్పాటులు సంఘటించె గదె వాల్గంటి! యికేమందునే ॥ ౩౮ ॥ వ ॥ అనియనేక విధంబులం జింతింపుచు నాగ్రహంబున ॥ కం ॥ వచ్చినవాడుం బతెనెఱు । కిచ్చటఁ బడియుండె వెరపొకించుకలేదీ । వచ్చినయాపదిజాలఁ గగ । నుచ్చులనడలింతు వెడలు ముగ్గురియనుడున్ ॥ ౩౯ ॥ గీ ॥ వలలఁ జిక్కి వీని వశవర్తినైతిని । మీరలిట్లు తలఁపమేరగాదు। ఇంతఁడు మనగృహమునకతిథియై విచ్చేసె । నతిథిపూజకన్న నన్యముస్నె ॥ ౪౦ ॥ కం ॥ నావలని దుఃఖమేమోనా । ధావిడుమభ్యాగతస్వయంవిష్ణువనం । గావిని వచ్చిన వీనికిఁ । గావింపుము యతిథిపూజ గౌతుక మతిమై ॥ ౪౧ ॥ చం ॥ అనవుడు నక్కపోత పతివా! యిపుడీవువచించునంతయె । ప్పనయిన నొక్కసందియము పుట్టె మనంబునఁ బత్తులేడభూ । జనులకుఁ బూజలేడ? యెటు సంఘటనంబగు షోపరస్పరం । బును విషమంబుగాదె తలపోయఁగ నీయది జేయనెట్లుగున్ ॥ ౪౨ ॥ చ ॥ అమరగనధ్యక్షపాద్యములకంబువులం బరముల్సుగంధపు । ష్పములు నివేదనార్థములుజాలమతేఁడిఁక షోడశోపచా । రములిడికొల్వనెట్టులగుఁ బ్రాణసఖీ! వివరింపవేయనం । గ్రమమదియంతయున్మదికి రాఁ జిఱునవ్వునఁ గువ్వ పెట్టయున్ ॥ ౪౩ ॥ వ ॥ ప్రాణేశ్వరా పరులకు భరంబగు కాలానుగుణ్యాగణ్యబాధానివారణంబొనరించుటయు పరమధర్మంబని పెద్దలు వలుకుచుందురు; ఈతండిపుడిట సీతునం బీతుపోవుచున్న వాడు-సీతార్తుండగు నీతనికి సీతుదుపుటయ పరమాతిధ్యంబుగాన నీవెటయేనియుం బోయెయెంకయియింధనాగ్రతలసంగతంబగు నింగలంబు నైనకే+ తెమ్మనుడు నమ్మతిలితనలోనిఖోకంబు వీకం బోఁగార్చి యక్కపోతంబక్కిరాతుని శక్కికింజనితమ జాతిదెల్పి మనుష్యవాక్యంబులనిట్లనియె ॥ ౪౪ ॥ శా ॥ అన్నా! శస్సితినేఁడు మాకతిథివైతాదిత్యమీనుం

కీయనుకున్నంతన్భవదీక్ష. తార్థమెదియో? యొప్పుంజుమీచెప్పఁగాఁ నన్నుప్పులకు పొచ్చమెచ్చిద్విజవర్య! సీతునంగొంకౌద. న్నన్నొక్కింతయనుగ్రహించి చిచలిమానుం జెల్లుఁబుణ్యంబగుర్ ॥ ౪౫॥ చ ॥ అదియని గువ్వపోతరయమారఁగనాకసమంటిచూచియ । ప్పదనునఁబొంతపల్లియకుఁ జారియటన్నాగిమండునింగలం।బొదవినవేద్కుముక్కు కొనమూకొని వెండియువచ్చియొక్కచోఁ । జిదుగుల ప్రోవునందిడివిశేషముగా రగిలించె తెక్కలర్ ॥ ౪౬ ॥ మ ॥ తనగూటంగల ప్రాత పేలికలచేత న్వహ్ని వెల్గించిబో। యనువీక్షించి మహాత్మ! కాచుకొను సర్వాంగంబులుర్ తేచిర । మ్మనవాడమ్మిథునమ్ము సంతసిలగా నయ్యగ్ని చే సీతబా। ధముఁబోకొట్టుకలోనియాకలియనంతంతెల్పి నిశ్చింతుడై ॥౪౭ ॥ కం ॥ ఆపెతవినిపులుగిటఁదిన । నేమియుమనుఁగూడఁజెట్టునేరుల్లైనన్ । వేసీతనిత్యుధ కెటుపో । దైవమ! యనివెల్లనగుచుఁ దల్లడపడుచోర్॥ ౪౮ ॥ గీ ॥ చిక్కమునఁ జిక్కిచిక్కినపక్కిమెలత । కలత యేఁటికి నీకింతసలలితాత్మ । యాత్మవల్లభ నేనిట్టులధిపుకరుణ । నన్నేఁటికి నాయితఃపడి యండనుండ ॥౪౯ ॥ చ ॥ అని సతిసారెకుంబలుకునప్పలుకుఁ జెవిఁజెట్టి పిట్టరా । జనుమతిబోయదిక్కుమొగమైయతిథీ! మఱియొండవెవ్విదే । ఘనమగునాకలింగెడపఁగాఁ గనరామి మదంగమిచ్చెదం । దినుమనిపావకేశలనుతించుచుఁ జిచ్చునఁజొచ్చెఁ జొచ్చినన్ ॥ ౫౦ ॥ గీ॥ దానిఁగన్గొని విస్మయమూనిబోయ । కలదె యిటువంటి చెయ్వలెక్కడనునైన । ననుచు ముక్కునఁ ప్రేలిడియుచటుబొమ్మఁవలెనుప్రాన్పడికనుచక్కనిలిచియుండె ॥ ౫౧ ॥వ॥పదంపడికొంతవడికిఁదనమనంబున॥ మ॥ వలినగ్నిన్విడఁజాపితాకలికినోర్వంజాలనన్నంతనిఁప్పలుగిట్లాలిని బిడ్డలందొఱఁగి వేల్పులైచ్చనిచ్చిచ్చునం । దళుకొక్కింతయులేకహరమిదె కొమ్మాయంచుమేనిచ్చెహా । తలపన్విoతలిటుండు నేజగతినేతత్కన్నసామాన్యమే ॥ ౫౨ ॥ వ ॥ అనిఘనంబుగ్గడింపుచు॥

చ॥ తనుసకలాఘకోటులకుఁ దావలమంచును మేనశాశ్వతంబనుచు నెఱింగలుబ్ధకుఁడనంత విరాగయుతాంతరంగుడై । తనవలనున్న పక్షితలిఁదక్షణమేవిడనాడి తొల్లసా । ధనములు పారఁజిమ్మినియతమ్ము నగువ్వఁదలంచుచుం డెగా॥ ౫౩ ॥ వ ॥ అంత నవ్వలనవ్వల వెలువడి వడినయ్యాడుగువ్వశోకానలదందహ్యమానాంతరంగయై దశనవసనంబు వెఱియనట్టుల జెట్టుగ మెట్టినిట్టూర్పులిచ్చుచుఁజచ్చునరణొచ్చిచచ్చి మండెడు పతిదండకఱు దెంచి కాంచి, యశ్రుజలతరంగితాస్యయగుచు నల్లురొల్లపడఁ గడువడినడలుచు నాడయు నుద్దేశించి కించననేకగతులంబత్యు మగనియనుగమనంబున నొడలువిడనాడినచేఁడియు పుణ్యగతులంబడయునని

హృదయజలజంబునందలఁచి, పెలుచంగోటరంబున మాటిమాటికిం జెవులుపూటిపగట్టునట్టిబిట్టుమిరపెట్టి తనలేతపోతంబుల నెగుబోదలగు దనుకనాదరించుమనినిపాదునకొప్పఁ జెప్పియప్పడప్పా వకుండలి కొల్పుచువలగొని జేజేలు మేలుమేలనుచుండఁ గీలాజాలంబున ప్రాలిప్రాణేశ్వరుస్మరియింపుచుఁ బ్రాణంబులువిడిచెనప్పుడు ॥ ౫౪ ॥ చ ॥ సురుచిరరత్నజాలపరిశోభిత రుక్మవిమానమొండుని । జఁరులొగఁదెర దంపతులురాజిత దివ్యశరీరధారులై । కరముగ నచ్చరల్గొలువఁగాఁగనిరేక్కినిపాదుఁజూచినీ । కరుణనుకాచె స్వర్గగతిగల్గెనుమాకిఁక బోయివత్తుమే॥ ౫౫ ॥ చ ॥ అనుచు వియచ్చరుల్గొలువనల్లన నేఁగెడు వారిఁగాంచివా। డనువెతగందిమస్తకకృతాంజలుఁడైయతిథిన్విరాగుని । న్ననువిడనాఁడిపోపుటలున్యాయము గాదు మహాత్ములార! నా । కును నాకదారిఁజూపిచనఁగోరితినావుడు వారలర్మిలిన్ ॥ ౫౬ ॥ గీ ॥ అనఘగోదావరీతీరమునకునేగి । స్నానపానాదులనుఁబాపసమితుఁడవిచి । యచటికర్మలనశ్వమేధాదిఫలము। లందిదివ్యుడవై నాకమందఁగలవు॥ ౫౭॥ వ॥ అనిననక్కిరాతుఁడధిక తరప్రార్థమానులగు వారలతోడంగూడివేడుకమీర గోదావరీతీరంబున కుంజనితదుక్తక్రమంబున నలువుచు నేకవిత్ర్యవగాహనంబుల బ్రహ్మహత్యాది పాతకఘాతంబొనర్చి పూతుండైయశ్వమేథాధ్వరాదిఫలంబులంబొందిస్వచ్ఛందమనోరథుండై,దివ్యతరసుగంధమాల్యాంబరాద్యలంకారాలంకృతదివ్యరూపధరుండై దేదీప్యమాన దివ్యానీతానూనప్రభాభాసమానవిమానంబునెక్కికొని దైవతకపోతవధూవర సహితంబుగ హితంబుగనప్సరోగణాపూజ్యమానుడై జగత్ప్రాజ్యంబగు స్వర్గంబునకునిగమించి యచ్చటనిచ్ఛావిహార సుఖంబులనుభవించుచు ధ్రువంబుండె ననివెండియు ॥ ౫౮ ॥ కం ॥ అతీర్థం బమునఁగా । పోతముకైరాతమనుచు ముజ్జగములవిఁ ఖ్యాతిం గొనిస్నానాదులఁ । బాతకముల ద్రచ్చిపుణ్య ఫలములనిచ్చున్ ॥ ౫౯ ॥ వ ॥ ఆవ్వలకార్తికేయ తీర్థంబునివ్వటిల్లుఁ దద్వృత్తాంతంబాకర్ణింపుము॥ ౬౦ ॥

—*కార్తికేయతీర్థవృత్తాంతము.*—

ఉ॥ తారకుఁజంపిలోకములు దారతబ్రోచినకార్తికేయునిఁ । గారవమారగౌరిగనిగాదివికుఱ్ఱ! యథేచ్ఛగాజగ । త్పారమునందుఁగోరికలఁబొందుమటన్ననాతఁడుం । గోరికదీర సర్వసురకోమలులం జెరవట్టెబల్మినై॥ ౬౧॥ చ॥ ఇట్టులమమించుఁబోండ్లరమియించెడు నాతనికోపలేక సంకటపడివేల్పులంతయును గౌరికిఁ గష్టెటుగంగఁజెప్పినం । తటనుమబాహులెయనకనంగలవన్నియునాఁడి వత్స! యిం । కిటనిటువంటికార్యములకేగకు మోసమువచ్చెదుంజుమీ॥ ౬౨॥ వ॥ అని

యనేకవిధములబుద్ధిగఱపుచు॥ సీ॥ సారెసారెకుఁజన్నుఁ బారించుతల్లిమాటలు కుడ
వెవిఁజెట్టిపలుగులోఁడుకు । నిచ్చలుమునువలె పిచ్చలవిడిఁదిరుగఁగఁ బార్వతిచింత
గడతులుకోనఁగ-। సేరుశపింతురోయెట్లొక్కొ-యని సుతప్రేమనన్నియు నెరవేర్పఁడ
లఁచి। యేచెలిగనయంగనిచ్చగించునా సుతుండాపడఁతినిఁజనరూపుడ్డానిపి॥ తే॥
గుబ్బలఁడునాకనాఁడుశబిబాండఁగోరియేగి। యాపెయందునఁతనతల్లిరూపుఁగాం
నఁ। బడినప్రెముక్కిడి మతికొన్నికడలకతిగి। యచటనట్లనకని సిగ్గునంతిమదిని॥
౬౩॥ ఉ॥ ఏచెలిఁజూడఁబోయిననదేతనయంబవతెన్మనంబులోఁ। దోఁచినతల్లులం
గలసిదోషుఁడనైతిని మున్నటంచులో। నేచినలజ్జగౌతమికినేగిన మస్కృతులె
న్నొచేసిస్నా। నాచరణంబునన్నలుప మంతయుదుల్చియు మేశువేడుదుఁ ॥ ౬౪॥
సీ॥ వేఁడుకొమరునిఁజూడఁబార్వతితోడఁజంద్రశేఖరుఁడుసాక్షాత్కరించి। నిర్దో
షుఁడైతినీకోర్కులీడేర్తుఁదెలుపుమీ! యనినదోయిలిఘటించి। అయ్యనీపుత్రుఁడ
నోసాకువరమేలనైననిత్తుఁజగద్ధితార్థమొండు। గురుదారగమనులకును నాప్లవ
నమాత్రనటఁబాపజాలము లేకునటులు ॥ నిచటదానమాఁడనెట్టుకురూపులు । రూ
పవంతులగుచు సేవుమీరు । నటులవరములీవెయన శంభుఁడట్లగు । ననుచుఁగొడు
కుముద్దుగొనుచుఁజనిరె॥ ౬౫॥ వ॥ అదిమొదలగాన త్తీర్థంబు గౌత్రికేయంబు
నాఁబడునందుస్నానదానాదులజనులుసర్వయజ్ఞఫలంబులందు దురనంతరం బకృత్తి
కాతీర్థంబగుఁదచ్చరితంబుముచ్చటింతువినుము॥౬౬॥సీ॥తొలిఁదారకునియావడు

—※కృత్తికాతీర్థము.※—

లుబతికోపకభవవీర్యసంభవుఁబడయఁగోరి। వేల్పులెల్లరునగ్నివేఁడనాతఁడుఁశివుం
డుమతోడరమియించుచున్నవేళ । నాడకేఁగఁగఁగనియట్టెసిగ్గున కౌరిదలవంచు
కవులకుఁబోలఁగెనంతఁ । దమినిప్పరామిఁదత్తరపడుహరునకు గ్రన్నన నింద్రియ
స్ఖలనమయ్యె ॥ నపుడునతఁడనుదత్కార్యమంతయెఱిఁగి । దహనుఁజెంతకురమ్మ
నిడాఁవినోరఁ । బోసియేఁగుమియని యంపిపుచ్చనిచ్చఁ । గదవికుచిరొఁగెఁదద్వీ
ర్యగర్భుఁడగుచు॥ ౬౭॥ వ॥ వీగియధేచ్ఛంబుగఁజరియించుచు నయ్యగ్నిదేవుండొ
క్కనాఁడుదశకయోగంబునకై । జనిసప్తర్షిపత్నులంగని మోహించి, తత్సమాగ
మంబు దుర్లభంబుకావఁగచి మదనవేదనాదోధూయమానమానసుండై యొక్కనేదీ
తీరంబునకేతంబపోయి, దళమానంగదశానశంబు నంబడిమున్న సమయంబు ననా
పన్నయొతింగనిజభార్యయగు స్వాహాదేవిజాణతనంబు ననఁబరమపతివ్రతా వతం
సంబగునరుంధతియొక్కతతక్కఁదక్కనార్వురు కృత్తికావేషంబునఁ బనికడకు
వచ్చియతని నతులితరతులం దేల్చిక్రమక్రమంబునఁదదర్పితంబగు శివవీర్యంబు శ్వేత

పర్వతంబునశరవణ సంవృతంబగు నొక్కసువర్ణకలశంబునఁ బెట్టుచువచ్చెదానసం
ముసార్గుమొగంబులు రెండారు చేతులుంగలకుమారుండు పుట్టెనట్టియెడమఱికృత్తిక
లకునగ్నివలనఁగుమారుఁడుపుట్టెననురట్టునము నులుతమకులసతులంబరిత్యజించిన
నిరపరాధులగువారునువిచారంబునఁగుమారునొద్దకువద్దికవచ్చినిచ్చలంబగు తమ
వృత్తాంతంబంతయుఁగొరయుంచ తెలుంగించిన మ్మనెమ్మనమ్మనననుగ్రహించి పుణ్య
మార్గమునంబోవునట్లు చేయవే తండ్రీ !యనిన నక్కుమారుఁడు సంతసిల్లి తల్లు
లకిట్లనియె॥౬౩॥ఉ ॥ కృత్తికలార- మీరిపుడు గేరుచుగౌతమి కేగియందునం।బత్తి
జెలంగనాఁడిశివుఁబత్తిరి బూఁజలొనర్చి రేనివే। హత్తునుమీకుదేవపదమందునివాసం
ముబొందునాగవా। రత్తరిఁబోయిస్నానము లనందిరిమోక్షపదంబునారదా॥ ౬౪॥
వ॥అప్పటినుండియునత్తీర్థంబు కృత్తికాతీర్థంబనంబడుకార్తికమాసంబునఁగృ
త్తికాయోగారుణోదయంబున ద్వాత్రింశద్వాసరంబులేకసరణిస్నాన మాచరించి
రేని మానవులుసకలక్రతుఫలంబులంది పునర్భవంబున జగతీశ్వరుల గుదురట మీ
దదశాశ్వమేధతీర్థంబు త్పన్నంబయ్యె నదియెట్టిదనిన' ॥౭౦॥ ... ... ✻

—దశాశ్వమేధతీర్థము—

గీ॥ విశ్వకర్మకొడుకు విశ్వరూపుఁడువాని। సుతుఁడుప్రమతియతనిసుతుఁడుభౌ
వ।నాఖ్యుఁడాతఁడనఘునాత్మ పురోహితుఘనునిఁ గాశ్యపమునిఁగడకఁబిలిచి॥౭౧
చ॥అలరదశాశ్వమేధముల హాయనిమెచ్చఁగనొక్కసారిజేఁ।దలచితినేఁడఁజేతునఁ
దాపసవర్యుఁడు వల్కుభూమిరా।త్తిలకమ!యెచ్చటెచ్చటన టింతురొసద్విజాల
చ్చటచ్చట। న్సలుపఁగఁజెల్లుజన్నములునా వుడుభౌవనుఁడుత్సుకాత్మఁడై॥౭౨॥
కం॥ మునివరులార్త్విజ్యమ్ములు। నొనరుపఁగాశ్యపులు వేడ్కనుపదశానము।కొనఁ
గదశాశ్వాధ్వరదీ। క్షనుఁగైకొని పూర్తిసేయఁజాలకజాలిఁ॥౭౩॥వ॥ దీక్షితుండు
రాక్షసాకీర్ణంబగు తత్ప్రదేశంబువాసి మఱియొండుకడకతిగి తిఱుగదేవయజనం
బునిర్మించి యజ్ఞశేషంబుని ర్వర్తింపందొడంగి యచ్చోటను ఁబెక్కువిఘ్న దోషం
బులుగలిగిసమాప్తంబు గామినత్యంతదుఃఖాక్రాంతుఁడై కారణంబేమి యనిదేశికుల
నడిగిననతండిట్లనరె॥౭౪॥గే॥ దేశకాలాదిదోషము ల్దివుటమగుట। నిట్లువిఘ్నమ్ము
లలవడెనీసవములు। గురునియనుజుఁడు సవర్తుఁడెఱుగునుపము। తతనినడుగఁబోన
వసరమయ్యెనిపుడు॥౭౫॥వ।అనినిశ్చితుండై గురుశిష్యులిరువురునుసవర్తుని సమక్ష్యా
దంబునకుంబోయి కార్యం దెలుంగించితదను మతంబునమీదంతికంబునకఱుదెంచినం
తనంతయుఁదెలుంగించిన నేనిట్లుయజమానునంటినెట్లనిన॥౭౬॥మ॥వినుమీదీక్షిత!గౌ
తమీతటినికిన్వేభోయితత్తీరమం।దుననికాశ్యపమౌనియేగురుఁడుగాదోషంబులం

బోలిఁజెం । పౌనరంజేయదశాశ్వమేధములు సంపూర్ణత్వముం బొందుఁ బో । మ్మ
ననాతండటుకేగి యజ్ఞదశకంబ ట్లాచరించె న్మోగిక ॥ ౭౭ ॥ వ॥ అవభృథస్నానం
తరంబున ॥ గీ ॥ అతఁడు ఋత్విక్కులకు భూమినంతయునిడఁ । దలఁచు నప్పుడు
పుష్కరతలమునుండి । గాలి యిట్టని పల్కె నన్నేలఁజేని । నచటివారికి నాశ్చర్య
మావహిల్ల ॥ ౭౮ ॥ చ॥ ఉడుగుమి రాజ! విప్రులకునుర్వి యొసంగుట దక్షిణార్థమై
కడుపులునిండ నన్నమిడఁగాఁ దగు వీరికిఁ బూజసేసి యి । క్కడఁ దక్షుఁ గృతార్థులైతి
విముఖంబులు బూర్ణములయ్యె నావుడా । తఁడువినకట్లు భూతలము దానముఁ జే
యఁగ నున్న భూమియుక్ ॥ ౭౯ ॥ ఉ ॥ భౌవనుఁ గూర్చి యిట్లనియెఁ బార్థివ !
నన్నిటులిచ్చి తేని నే । నీవనరాశిబ్బం గదఁటా మీయననాతఁడు భీతి జెంది యో!
దేవి! యిఁకేమి యీఁ దగునా తెల్పవె నావుడు నుర్వి శాంతియుక్ బావనమా
తిక నన్నృపతిఁ బల్కె మహాద్భుతమావహిల్లగక్ ॥ ౮౦ ॥ సీ ॥ ధనభృత గోతిల
ధాన్యఫలాన్నాది దానముల్గాత మీతటమునందు । నించుకించుక చేయ నెక్కుడై
ఫలములని చ్చెడు నాకమడినిచ్చె నేని । నవని నంతయు నిచ్చునంతటి ఫలమబ్బు ।
గాననన్నియ యంగఁ గాదుసుమ్మి । యనమంచిదని సదస్యసదుల కర్త్వుపా
ధ్యాయులఁ గొల్చి యిష్టాన్నములిడి ॥ కడుఁ బాగడ్తల కెక్క నప్పుడమితేఁడు । నాఁ
డుసుతనటఁ దత్కారణమునఁ దీర్థ । మలరెజగతి దశాశ్వమేధాఖ్య నాక ।
స్నానమున సవ ఫలదమై సంయమీంద్ర ॥ ౮౧ ॥ వ॥ దానికొక్కింత దూరంబునఁ
పైశాచంబను తీర్థంబొప్పు నది యెట్లనిన ॥ ౮౨ ॥

—*పైశాచతీర్థము.*—

చ॥ పరగెడు నల్లబ్రహ్మగిరి పార్శ్వమునందున నంజనంబు నా । గిరియొకఁ
డంచు శాపమునఁ గీశబిడాలముఖంబులందియ । చ్చరచెలులంజనాద్రికలు సాఖ్య
తనుండురు వారిని ర్వురక్ ! బరిణయమయ్యెఁ గేసరియునాఁబడువానర వర్యుఁ
డర్మిలిక్ ॥ ౮౩ ॥ ఇక్కకాలంబ క్కాంత లంగూడి సుఖం బనుభవించుచున క్కే
సరియొక్కనాఁడు ॥ ౮౪ ॥ చ ॥ తననవలాలనింటుని డితానాకఁడుం జనెదక్షిణం
పువా । ధిక్ నిఁ గననంతలోన, జనుఁదెంచియగస్త్యమునీంద్రుఁ డంజనం।బునకట
నంజనాద్రికల పూజలు గైకొని కాంతలార ! మీ । కనువగునట్టి సద్వరములాఁ
డుఁ డోసంగెద నన్న నన్నులుక్ ॥ ౮౫ ॥ గీ॥ బల పరాక్రమ శాలులు పరమపు
రుషు । లఖిల లోకోప కారకులైన యట్టి । సుతులు మాకిర్వర నొసంగు యతివతం
స । యనుడు నతఁడట్లయగుగా తమనుచునరిగె ॥ ౮౬ ॥ కం ॥ పదఁపడి విజన
స్థలమున । ముదమొదవగ నృత్తగీతములు నలుపగనా । సుదతు లవధ్యమువిజయ ।

ప్పదమునకనిలని బురుతులు వచ్చిరి వేడ్కక్ ॥ ౮౭ ॥ వ॥ వచ్చి యచ్చేడియలం గాంచి మో
హించి కామాక్రాంతచిత్తంబుల నిట్లనిరి ॥ ౮౮ ॥ ఉ ॥ కోమలులార! మీయుదుటు
గుబ్బలపొంకము చూచి నంతసే । మామనముల్ భ్రమించె నిఁక మారుని బారికిఁ
దాళలేము లే । మీమధురాధరామృతమ మేయముగా నిడి కౌఁగిలీయడీ । నామది ని
చ్చగించి రెలనాగలు నాథుని బాసియుండుటల్ ॥ ౮౯ ॥ వ ॥ అంతనవ్వాయునిఋ
రుతులంజ నాద్రికలయందు తమ తమ గార్యంబులు నిర్వర్తించుకొని యున్నంత
౯౦ ॥ గీ ॥ అంజనానిలులకుఁ బుట్టె హనుమనాఁగ । నద్రికా సురులకు రంతియను
పిశాచ । రాజుపుట్టెనలమునీశ్వర ప్రసాద । మునఁబరగు సద్యోగర్భమున మునీంద్ర
౯౧ ॥ సీ ॥ పుట్టుతోఁడన నెల్ల పోకిళ్లఁ బోవుచుఁ గొడుకులు దల్లులకెలనఁ జూచి । వికృ
తి మోముల నుండుటకుఁ గారణం బేమొయుక్తమెట్టులనగునో యటంచు । జనకులే
డుదుశతఘన్య శాపంబుకతన నిట్లయ్యెను గానవీరు । గౌతమీ స్నానంబు గా
వింప శాపమోక్షంబగునని వారుజనిరి దివికి ॥ నంతనంజనిఁ గొనియేగి యన్నమెచ్చ ।
స్నానమాడించె రంతిపిశాచరాజు । నటుల హనుమప విత్రియా నద్రికకును । శిర
ముదడిపెను గౌతమీవరజలముల ॥ ౯౨ ॥ వ ॥ దానంజేసి వారు శాపమోక్షంబుఁ
జెందివియచ్చరులై స్వర్గపదస్థులైరది యాదిగా నత్తీర్థంబు పైశాచంబనియు, నంజ
నంబనియు, మార్జాలంబనియు హనూమంతంబనియు నామంబుల సకలకటుహా
రంబై కీరంబొప్పున వలక్షుధాతీర్థంబగుఁ దన్మహాత్త్వంబు వినుము ॥ ౯౩ ॥

క్షుధాతీర్థమాహాత్త్వము.

కం॥ తొల్లిటఁ గణ్వుండను ముని । వల్లభుఁ డొకఁడెల్ల మాని వనములు
క్షుధచేఁ । దల్లడపడి తిరుగుచుఁ జనె । నల్లన గౌతమ మునీశ్వ రాశ్రమమున
కున్ ॥ ౯౪ ॥ గీ ॥ అరిగియన్నోదక సమృద్ధినలరు గౌత । మ మునిచంద్రుని నాఁ
కటమయు గుఁదన్నుఁ । దలచుకవిషాద మథితచేత స్కుఁడగుచు । నోర్వజాలక యి
టులెంచెనుల్లమందు ॥ ౯౫ ॥ చ ॥ ఇతఁడు మునీంద్రుఁ డేనును మహాసురవర్యుఁ
డసత్తపంబులన్ । సతతము నున్నవాఁడనఘనంబగు నాకలికోర్వఁ జాలకో । యరివ
ర ! యింతయో రెమిదుమా? యనుటొప్పనెనీటనైననా । వృతమగు నాఁకలి । న్వి
డుతు నీతని యింట భుజింపనింకిటన్ ॥ ౯౬ ॥ కం ॥ అనినిశ్చితమతియై యా । మ్ముని
నిగోదావరికి నేగి మురియుచునందిం । పెనరఁగ నాఁడికు శాసన । మునకుచితైయ్ కా
రుచుండి పూజితహరుఁడై ॥ ౯౭ ॥ వ ॥ అనంతర పిగ్గౌతమీక్షుధల నుద్దేశించి
యేకత్వంబున నిట్లని వినుతించె ॥ ౯౮ ॥ గీ ॥ మానిపరమా త్రిహారి! గంగే! నమో
స్తు నృఘనరోగాతి హారిక్షుధే నమోస్తు । త్రిణయన జటోద్భవే! శివే! తేన మో

స్తు । తీక్ష్ణనృత్యాధ్వనే । కృధే తేన మోస్తు ॥ ౯౯ ॥ కం ॥ ఈరీతిని వేఁడెడు జడధారి పురోభాగమందుఁ దనరెడు । గంగాకారము భీషణమైనతఱి । ధారూపము గానుపింపఁ దాపసివతియక్ ॥ ౧౦౦ ॥ వ ॥ వినయవినమితశిరస్కుండై వివిధవిధంబుల వేఁడుచున్నంత ॥ ౧౦౧ ॥ కం ॥ మునివినయోక్తులనిరువురు । విని మనములసంతసించి వేఁడుమనీంద్రా । ఘనవరముల ననినాతఁడు । మనములరఁగ వారితోఁ గ్రమంబునఁ బలికెన్ ॥ ౧౦౨ ॥ వ ॥ తొలుత గౌతమింజూచి ౧౦౩ ॥ కం ॥ భుక్తియుచిత్తంబాయువు । శక్తి సుతులు లోనికామ్య సంపదలనాఁగ । న్ముక్తి చిదానందముఁబ్రి । యుక్తముగాఁ జేయుమమ్మ యొప్పగనాకున్ ॥ ౧౦౪ ॥ వ ॥ క్షుధనుద్దేశించి ॥ ౧౦౫ ॥ చ ॥ అతులదరిద్రరూపిణి క్షుధా ననుఁ జీవికఁ జేఁగి పాయుమం । చితమిటనాడి నిందలఁ జుళిష్టులకష్టదరిద్రదుఃఖసం । తతుఁ దెడలించి శ్రోత్రప్రమదంబున నిక్కథవిన్నవారికి । న్సతతము సంపదల్గలుగ సాకుము నాకును వంబురా సెడన్ ॥ ౧౦౬ ॥ గీ ॥ అనుడు నీకోరువరములనన్నియిచ్చి । నారమని యంతిరోహితాకారులగుచు । గౌతమీక్షుధలటఁగిరి కణ్వమునియు । నిజనివాసంబునకుఁ బోయె విజయుఁడగుచు ॥ ౧౦౭ ॥ వ ॥ నాటంగోలె న త్తీర్థంబు కాణ్వ క్షుధాభిధానంబులఁ జెప్పనొప్పి దారిద్ర్యోపశమనంబై యుండుఁ బిమ్మట నహల్యాసంగమతీర్థంబుగలదు తచ్చరిత్రంబు విచిత్రంబది యెట్టులంటిరేని సావధానమనస్కుండవై యాకర్ణింపుము ॥ ౧౦౮ ॥

✻ అహల్యాసంగమతీర్థ చరిత్రము ✻

ఉ ॥ చక్కఁదనాలయిక్కలగు చక్కెరబొమ్మలను జెక్కఁజేసి యిం । కొక్క తెనెల్లరంగెలుచు నుగ్మలి నిమ్మహి సృష్టిసేతునం । చెక్కడ చెక్కడంగలుగు చెన్నికవస్తులసుందరాంశము । లక్కువఁ గూర్చి చేసితి సమస్తము మెచ్చ నహల్య నాఁ జెలిన్ ॥ ౧౦౯ ॥ మ ॥ మొగులన్నున్నఁగ సాగలాఁగి యమృతంబున్మోవియందుంచి పాం । దుగఁ జందుం గఱగించి కందు నెఱులందున్ బ్రోచి మేల్చందము । న్మగరాపానను బట్టు నవ్వులఁ జాలిందాకోల్పి క్రొమ్మించు తే । కగతిం గూర్చి చలత్వమీక్షణములం గానిల్పి తత్తద్విశిష్ట గుణాంశంబులఁ దక్కుచాస్యగళవర్షంబుల్వినిర్మించితిన్ ॥ ౧౧౦ ॥ చ ॥ నును బవడాలదాలిడి చనుంగవ కానడఁ గట్టి బెట్టికెం । పుననధరంబు, గప్పురపుముక్కల నల్లిత తావినిల్పి మై । నునుపున దల్లఁజెక్కులును, నూరిట నేర్చిన తమ్మిమొగ్గల । స్తానమధువుక్తి సొంపునఁ జనుంగవ గాసృజియించితిన్సతిన్ ॥ ౧౧౧ ॥ ఉ ॥ శ్రీనిడిలోనఁ జానుగులు చేతులు బూసరులం బొమ బీరమా । సూనుని వింటమున్కు దిలసూనము నెన్నదరర్ధచంద్రుచేఁ । గౌనువియత్తలంబునను గాళులు గాహళులం బదంబులా । శోణబిస

ప్రసూనములఁ జుక్కలగోరులు గానొనర్చితిన్ ॥ ౧౧౨ ॥ వ ॥ ఇట్లతిప్రయత్నంబున నక్కన్యకారత్నంబు నిర్మించి దీనిం బెంచి వృద్ధిబొందించ నెవ్వాఁడు సమర్థుండో యని యొక్కింత సంతసించు నంతరంగంబునఁ దలంచి సురాసుర నరాదుల నెవ్వరిం గనక, వేదవేదాంగవేదియుఁ దపోధనసంపన్నుండును, బ్రాజ్ఞుండునగు గౌతమమునిచంద్రుండొక్కరుండు దగియుండె నని కన్యాసహితుండై తదంతికంబునకుం జనిలాలితాంగజాలయగు నబ్బాలికాజనచూళికారత్నంబును బ్రాప్తయౌవనాభరణయగుదనుకం భరియించి తదనంతరంబు నాచెంతకుఁ గొంతెమ్మని చెప్పి యప్పుడుచనప్పురమునీంద్రున కొప్పఁ జెప్పి నిజనివాసంబునకేతెంచితి నంత ॥ ౧౧౩ ॥ ఉ ॥ ఇచ్చినకన్నియం గొని యతీంద్రవతంసుఁడ హర్నిశంబుల న్మెచ్చినపేర్మిఁ బెంపననితేతరపక్షసుధాంశురేఖనా । నచ్చెలినాఁడునాఁటికివి యచ్చెరువెంచగవృద్ధిపొందె । పెం । పచ్చుపనంగ యౌవన శుభాభరణాంచిత దేహముంగొనన్ ॥ ౧౧౪ ॥ కం ॥ నవయౌవనంబుచేతను । సువిభక్తంబగు మృగాక్షి సుందర దేహం । బువిధాకరకరవికసిత । మృదువనరుహమట్టుదనరె నతికోమలమై ॥ ౧౧౫ ॥ వ ॥ ఆసమయంబున ॥ ౧౧౬ ॥ సీ ॥ పార్వికశార్వరీశ్వరు గర్వమణగించుజీ మూతవేణినెమ్మోముసౌరు । బింబఫలంబులడంబెడలించె దనుగ్మలిరుచిరాధరోష్ఠగరిమ । పంకేరుహంబులబింకంబులుడిపెడు సారెకుఁజందాద్రిస్య కోరకములు । భద్రకుంభంబులప్రభలు డేలఁగఁ జేయు మెఱుఁగుబోఁడి మైదీవరుగుచనులు ॥ గీ ॥ మించుటద్దంబు మించు నయ్యంచయాన । నెక్కులచలంబులను సృక్కఁజేయుఁ బాలతి । పిరుదు పల్లవములఁ గేరు పెంఁదిపదము । లభ్రమునకానుసన్నమైయతివ కౌను ॥ ౧౧౭ ॥ ఉ ॥ శ్రీనిరసించుదంటలిరుకేవ్రలఁ బాయక చేరియున్నవారేనటకేఁగ హాని యగు నేమొయటన్న భయంబు చేతస్వార్ధానుఁ దుశీతభానునితరంగటఁ బోవక చెన్కఁ జేరెనో । నానలువొందెఁ గణవదనంబులు గీల్జెడబుఱ్ఱఁ బోడికిన్ ॥ ౧౧౮ ॥ గీ ॥ పరులచే గ్రహింపఁ బడుచు సర్వామోద । ములిడు గంధఫలిదవులని మధుక । రముల నిజగుణములు దమిమార్చుకిరుగడఁ । జెలియనాశ్రయించి నిలుపుకొనియె ॥ ౧౧౯ ॥ చ ॥ పలుకమృతంబు, నాభిసుడి, భంగవళుల్ స్మితఫేన, మబ్జశై । వలములు వక్త్రకేశములు, పద్మభుజస్థిర ఖాధరాలకాతుషులునవపల్లవవ్రతతి కూలమణీశకలప్రవాళవుప్పులిడమలాండజా" ల్గళమూసంకు, చనుంగవజక్కవ, ల్దగ । న్నెలఁతకహాని మేనుగననేరెడు వాకకుఁ జోశయైతగెన్ ॥ ౧౨౦ ॥ చ ॥ కొమరెపదంబు వెంటఁగనుఁగొంచున నంటులుబాటపోననం । తమ నొకవాపిదాఁపునఁగనంజనుబంగరుమెట్లదారిపై । నమరెడు రెండుకొండలటనభ్రము క్రిందను ధాంశుడండగా । నమృతము సజ్జనాళికటయుంసుల

ఘంబగు టేమి చిత్రమో ౧౧౮ ॥ చం॥ తనరెడుకొప్పమబ్బు మెయి తళ్కు చెలించ నిమించుదీగలుజ్ । గనుబొమలింద్రకార్ముకయుగంబును, సద్రసవృష్టి, గుబ్బలు, న్న నక్షత్రకంబులుంగలిగి కల్కి మెయిందరుణింపువవర్షదా । గనుబడమోహసస్యము ప్రకాశము నొందకయున్నె? యెట్టిపడక్ ॥౧౧౯॥ వ॥ ఇట్లుమువ్వమగుజవ్వనంబున నివ్వటిల్లి యవ్వనితారత్నంబుమదన దేవతా మోహన మంత్రశక్తియనఁ జూపరుమ నంబులంజోరలాడుచు నతిసౌందర్యంబున నలువొందు నవసరంబున ॥౧౨౦॥ గీ॥ నర్విహారచిత్తుఁడుగౌతమోర్విరామ । శేంద్రుఁడచ్చెలియౌవనసాంద్రఁదెలిసి । చ క్కనగానలంకృతి సేసియొక్క నాడు । నాదుచెంతకుఁదోడ్తెచ్చి నాకిఁజూపె ॥౧౨౧॥ వ॥ ఆసమయంబున నన్నుంగని పోనాగతులై ప్రోగుపడియున్నయింద్రాదిబృందా రబృందంబులాసుందరియందంబుగనిదర్పితకందర్పబాధాసహమానులైయిట్లనివర్ణిం చిరి ॥౧౨౨॥ సీ॥ పాలితచమరీసువాలంబువాలంబు, రాజితశ్రీనిజప్రతులుశ్రుతులు । స త్కుముదశశిబింబసదనంబు వదనంబు, చారుసుధారససారినిమోవి । వరశరచ్చంద్రికా భాసంబుహాసంబు, గాంగేయసూనవికాసనాస । సన్నుతశతపత్రజైత్రముల్నేత్రము ల్విభ్రమచంచునితో నెదురునుదురు॥ తే॥ జలరుహమనోహరాకరములు కరములు । స్వర్ణసరిదగ్రవీచికావళులువళులు । పూతమందారమకరంద ముక్కువాక్కు । పర మశంపాలతాభానువతిమాతి ॥౧౨౩॥ మ॥ సునువవ్వుంబలుకుల్నడల్సొగసుమే మంసేర్పులొయ్యారను । ల్గనుఁగోమద్దులుమాటఁగట్టునిది, "యిక్కన్యావతం సంబుతో । నెననావచ్చునెలచ్చిగిచ్చిమొనగా నీఁటేఁడులోకంబులం । బానరుంగొ మ్మలు" బమ్మనేర్పరిగదా? పోలింపనీనాఁటికిన్ ॥౧౨౪॥ మ॥ ఇదియెవ్వానికిఁగాఁగ నున్నయదియో? యెంచంగలోకానవా । నిదిగాజన్మమువానిదేసొగసువానింజేరు భాగ్యంబుసం । పదతామేలద్దిరబాపురేభళివహావ్వాయంచునుప్పొంగువా । రెదన మ్మక్కకటాయటంచుఁబడువారేకుందువారైరటన్ ॥౧౨౫॥ సీ॥ వనితనూగారు గనుఁగనివలచిరి శేషశాయియుఁజంద్రశేఖరుండు । సుదతినడల్గొప్పసూచి కోరిరిమరిచి నెక్కునేనునుమబ్బులెక్కరాతు । పొలతిగోరులుపాదములుగాంచిత మంగొనిరుడురాజు పద్మప్రియుండునెడఁదఁ । గన్నెకన్నులుదొడల్గని వేఁడిరిశ్రీ ధకేతనుడురంభానుయాయి॥ తే॥ తరుణిపలుకులువినిసుధాంధస్సులెల్ల । పడతిచ న్నులకసిచక్రపాలకాళి । యతివపాటదుంబురునారదాదిమౌను । లలరిరామవిలా సమునఁగవచ్చు ॥౧౨౬॥ వ॥ ఇట్లమరగణంబులెల్లనయ్యహల్యాదర్శనంబునంగా మపరవశులై నన్నుఁగన్నియ నాసంగుమొసఁగు మని వేరువేరం ప్రార్థించిన నేను మఁ బాత్రుండై గౌతమమునియుండ నొండొకరికచ్చెలిని నిచ్చునిచ్చలేమివినియు

విసనట్టుండి మెండగు నింద్రునితమకం బుడుగఁజాలకింతల నంతలం దీరదని యొడ నొక యింద్రజాలమరసి యెల్లరకుందెల్లంబుగానిట్లంటి॥ ౧౨౭॥ కం॥ ఎవ్వరుమున్ను గమీలో । నివ్వసుధాతలముసర్వమింతటిలోనం । రివ్వనవలఁగొనివత్తురో । య ప్వానికిఁ జేడెగూర్తు నంటినిపుత్రీ॥ ౧౨౮॥ చ॥ అనియెడునాదుపల్కుచెవులానిన యంతట నేసురాసుర లున్నులనుఁ గన్యఁగైకొనెదుబుద్ధినిఁదక్షిణమేమహీప్రద । క్షిణమొనరింపగానొకరికిన్నటియొక్కఁడుగాన రాకగొ । బ్బునఁజనిరంతగౌత ములు ముద్దియఁజేకొననెంచునెమ్మదిన్ ॥౧౨౯॥ వ॥ ఇంచుకప్రయత్నించునంతలో నాదృచ్ఛికంబునఁజనుదెంచి॥౧౩౦॥ మ॥ ఒకచోవేలుపుగడ్డియానుటకు నుద్యోగిం చినంగాంచిభూ । మికిఁజాలున్నవలఁగొన్నదీనికనినెమ్మిన్ శాస్త్రదృష్టిందలం । చు కతండంతఁబ్రదక్షిణంబొనరిచెంజూ? పార్శ్వమందున్నత్ర్యం । బకలింగంబునుఁజూ ట్టుయమ్మునిమహత్త్వంబింతనావచ్చునే॥౧౩౧॥ గీ॥ అంతనమ్మౌనినాచెంతకేఁగు దెంచి । తాత! యిలనిరుమారు ప్రదక్షిణంబు । జేసివచ్చితిఁదెలియ మీచిత్తమందు । ననుడునేధ్యానదృష్టిచేనంతయుఁగని ॥౧౩౨॥ ఉ॥ ఆతనిఁగూర్చిపల్కితినహా! ముని వర్య! భవన్మహత్త్వము । న్నాతరమే? గణింపఁగమనంబునసంతసమయ్యెడుం జుమీ । భూతలమెల్లఁ గద్దెరచిమూసెదు నంతటలోఁబ్రదక్షిణం । చేతిరిసేరుగో యఁగలరిట్టి యుపాయమునీక చెల్లెఁబో ॥ ౧౩౩ ॥ వ॥ సర్వశుభలక్షణలక్షితయ గునిత్తరళాక్షి నీకోసంగెదఁ గైకొనుమని సుముహూర్తంబున మంగళ తూర్యర వంబులెసంగ విధిదృష్టవిధానంబు నవివాహంబు గావించితి నంతలోఁగ్రమక్రమంబున నొక్కఁడొక్కఁడు గాసకల సురలునుం గృతభూప్రదక్షిణులై దిమ్మదిరిగి తొమ్మగిరి శలఁబడనూచుచువచ్చి పెండ్లిదిన్నియనున్నయహల్యాగౌతములఁగనివిస్మితాత్ములై నిరాశులగుచు తమతమ పొందు పట్లకుంజనిరిందు్రిండునతిమాత్సర్యంబునచ్చెలికై గన్నిడి త్రిదివంబున కుంబోయెఁ బదంపడి॥ ౧౩౪ ॥ చ ॥ కౌతుకమెలప నేనును మకోమలితో నరణంబుగానువ । స్తుతతులు చాలనిచ్చినిలఁజోటుగ బ్రహ్మగిరీంద్రి మందునీ । ప్సితములనిచ్చు నాశ్రమము సృష్టియొనర్చి మునీంద్రునంపఁగా । నతఁ డు నహల్యతోడఁ జనియాడసుఖంబుననుండె నిచ్చలున్ ॥ ౧౩౫॥ చ॥ శతముఖుఁ డట్టి జాడవిని శాంబరి భూసురవేషధారియై । యతిథివలెన్మునీశ్వరవరాశ్రమసీమ కుఁబోయికొన్నినా । ళ్లతవకు సైవసించి కనునప్డుఁ దమింబయిగేమికాఁగనీయక తిసతి జెన్క మానసని యుళ్కుడివోఁడతి పేచియుండెఁగా ॥౧౩౬ ॥ గీ ॥ అంత నొకనాఁడు మౌనిపూర్వాహ్ణకాగ్ర । కమలొనరించి నిజశిష్యగణముగొలు వ । సకలమౌనీశ్వరాశ్రమస్థలులు జూడఁ । వెడలె పతినుక్కపట్టునభిలిచి యప్పు

డు. ॥ ౧౩౭ ॥ కం ॥ ఏకతమయన్నము నిషతిఁ । బైకొననిది సమయమనుచుఁ బా కారివెసం । గైకొని గౌతమమునివ । రాకారములోని కేఁగనతికుతుకమునన్ ॥ ౧౩౮ ॥ వ ॥ ఏగునంతలోనచ్చట ॥ చ ॥ ఎదురుగవచ్చి వందనముతో నన్నాదియొన ర్చితివా మహాత్మ ! యింతలోఁ । బదుగురఁజూచివచ్చితిరె? పల్కుడటన్ననహల్య గాఁచితియో । సుదతి? భవద్విలాసములఁ జొక్కి చలించి మహోంద్రుచోటికే । గదలఁగ లేకకొంతదనుకంజని యవ్వలఁబోకవచ్చితిన్ ॥ ౧౩౯ ॥ వ ॥ అనిపలుకుచు నాక్రమించుక యుంగొంచక య్యహల్యాహస్తగ్రహణం బొనరించిలోపలికింబోయిశ య్యాస్థలంబునకుఁ దార్చివంత, తతాలింగనచుంబ నాద్యుపరతంబులను నిభమా జారధేనుకాదులగు చౌశీతి బంధంబులను యథాసుఖంబునఁ, జతుష్షష్టికళలరతు లందేలిరమించుచుండె నప్పుడు ॥ ౧౪౦ ॥ అంతే వాసులతో మునీంద్రుఁడుగృ హాభ్యంతాగతుఁడై శుభో । దంతంబాడుచు మున్నెదుర్కొను సతిందకింపకా శోభయ । స్వాంతుల్ భృత్యులు వచ్చిలోనఁ బయలన్వారింపఁజూపట్టిరా । నంతిం తంచనరాయమీమహిమనానాశ్చర్యచేతస్కుఁడై ॥ ౧౪౧ ॥ వ ॥ ఆత్మగతంబున ॥ మ ॥ చెలినేనింటనొకింత లేనియెడఁజర్చింపంగ నెవ్వాని నోఁకలసెంగాఁగ నెవచ్చునా కే ధురుగాఁగాకుండెనంచుం గృధన్ । దలుపుంభళ్లనఁ దట్టిహుంకృతులతో దంతం బులం గీటుచుం । గులటా ! తీ ! తలుపంచు దిక్కులవియం ఘోరార్భటిన్పల్కి నన్ ॥ ౧౪౨ ॥ వ ॥ అప్పలుకులకు శికియహల్యయాభీలశార్దూల గర్జితంబువి నిన హరిణికి శోరంబుచాడ్పున గడగడలాడుచు నక్కపటజటింగని కులటాపుత్రా నీవెవ్వడవురా? నన్నిట్లు కైతవంబున మునిసతి యనకచెరిచితివిపుడ నిన్నభస్మసా త్కృతుంజేతుఁ జూతురా? యనుచు నదలించుడు భయంపడి వడిచిబి డౌజుండుపా న్పుదిగి పృషదంశకంబై యొకమూలనడవాడంగి యుండెనంతలో మునియుందతి శీఘ్రకృతయగు తనమగువంగ నికనలుచు ॥ ౧౪౩ ॥ గీ ॥ ఏమిపనిచేసితివె? భ్రంశ్చ తీ ! వితకిట్టు । లనుచునంగారకణములు కనులనురుల । నౌదుఁగఱచుచు హుమ్మ నియుక్టై చూచి । తలనుదోఁచుచుఁగహ కహధ్వని ఘటించె ॥ ౧౪౪ ॥ వ ॥ అపు డహల్యయులజ్జావనతాస్యయై సాధ్వసమున నెద్దియుంబలుకఁ జాలక పాదాంగు ష్ఠాగ్రంబున విశ్వంభరా లేఖనంబు సేయుచున శ్రూదకంబులు విడుచుచున్నంతం గౌతముఁడెల్ల కడలనరసి యొక్క చోబిడాలరూపంబున నొరిగివడకుచున్నబిడౌ జుంగాంచి యోరితివిఁ కనేడఁబోదురా? దురాత్మా । యనుచు నిట్లనియె ॥ ౧౪౫ ॥

చ ॥ ఎవడవు నీవు నేవనికి నేగిన జాడయెఱింగివచ్చినా । కువలయనేత్రి తోఁగలసి కుత్సితవృత్తిని నాదురాకనీ । చెవులకు నోకభీతిప డిచెచ్చెరఁబల్లివతె

న్నటించితివి । గవితెముగట్టి పెట్టనినుఁ గాల్చకపోదు నెనేఁడునావుడున్ ॥ ౧౪౬ సీ ॥ గడగడలాడుచుఁ దడఁబడువాకులఁ బాకారియి ట్లనుఁబావనాత్మ । యేనిం ద్రుఁడను పాపమిట్లాచరింతు వాయజ్ఞానమును సైచియతివరేణ్య । కాపాడుమక్క టికముతోడ నావిని కటకటఁబడి చూచి గౌతమముని । భగభ క్తినమముఁబ డితి గాన సహస్రభగములు నీమేన నగునటంచు ॥ నిజతలోదరిఁగన్గొని నీవు గ్రావ మగుమని శపింపవిని యహల్యయుఁ జలించి । స్వామి మీరూపమున వచ్చి శక్రుఁడుగ ను । భ్రామియిటు చేసెనెఱుఁగ నేనేమిసేతు ॥ ౧౪౭ ॥ చ ॥ అనవుడు గౌతముం డుమదినారసి యామెసదా పతివ్రతా । మణియని యెంచి కూర్మినను మానినికా నకశాపము తుని౧ । కనుమఱలి ప నాతపమూగా దదిగావునఁ బొత్తగౌతమీ । వ నములనాఁడె పొమ్ముపిదపన్ రఘురాములు నిన్నుఁ దేర్చెడున్. ౧౪౮ ॥ కం ॥ అన నావిధనాథుని పం । పున గౌతమినాడిగహనమున శిలయైగా । మునిచేఁదశాప్ర నఫలం । బునవెండియు నిజశరీరమునఁ బతిఁగలసెన్ । ౧౪౯ ॥ సీ ॥ శపియించి నప్పుడు శచిపతియతిపతిపాదంబులకు వ్రాలి పాహియనుచుఁ । గరుణించి శతమఖ గౌతమీస్నానంబుగావింపు భగములు గన్నులగును । పొమ్మనిమునివల్కఁ బురు హూతుఁడేతిగి గంగకుబోయి యందాడికలుషరాశి । నడచిమహసాక్షిసుఁడై సు రలగ్గింపనమరావతికి జనెనతి ముదమున. గీ ॥ తత్ప్రభృతినల్లతీర్థంబునదరుసైం ద్ర । మునియహల్యానుషంగమమనియు మౌని । తిలక? వింటివికదవె దానిఁదలఁచె నేని । బ్రహ్మహత్యాద్యఘంబు లువాయునెపుడు. ౧౫౦ ॥

—❋ జనస్థానతీర్థము. ❋—

వ॥ పురోభాగంబునఁ జతుర్యోజనవిస్తీర్ణంబగు జనస్థాన తీర్థమగునద యొ ట్టిదనిన ! వైవస్వతాన్వయభవుండై సకల సుగుణ గణజనకుండగు జనకుండను రాజాగ్రణి దతఁడప్పతివ్రతాసతిగాఁ త్రివర్గంబుఁదనర రాజ్యంబు చేయుచు నొక్క నాఁడు తన కులద్విజుండగు యాజ్ఞవల్క్యముని చోడు రాఁదదను మతంబున శ్వా శురపరి సరంబున కతెగి సంసార సుఖంబనుభవించుచు ముక్తి నొందు మార్గం బుగలదాయనియడిగినతం డిట్లనియె ౧౫౧ ॥ సీ ॥ రాజేంద్ర ముక్తిమార్గము రెండు గతులుగర్మలనుఁ దత్త్యాగంబువలనఁ జెలగు । నమలకర్మలఁ బురుషార్థచతుష్టయము నిబద్ధమగునని పనమెశ్రుతులఁ । గావున వైదిక కర్మాచరణ మొప్పు భువిదాన భుక్తి యు ముక్తిగలదు । మునులు గర్మత్యాగమున కంటెఁగర్మలఫలమధికంబని పలుకు చుండు । గాశ్రమచతుష్కమందు గార్హస్థ్యమధిక । మదగనుకనశ్వమేధాదివివిధక ర్మ లాచరింపుముగార్హస్థ్యమందునిలిచి । దానని మాపరసాధన మౌనుజనక ॥ ౧౫౨

వ॥ అనినజనకుండిట్లనిరయె ॥మ॥ వరమాశాభరణా, వచింపుముధరంజర్చింపస త్కర్మతే। వరతీర్థంబులనెట్టి చోటనానరింపం గల్గుమోక్షంబునీ। వరయంగాన నిజేమితెల్పఁదగు నాకన్నం దయాపూర్ణుఁడై। వరుణుండిట్లను రాజుఁగన్గొని మహావర్షాభ్ర తుంగార్భటిన్ ॥ ౧౫౩ ॥ కం॥ ఇలభారతవర్షంబం। దులదండకవనము పుణ్యదోహదమందున్। సలలితమగు గౌతమితట। ములఁగ్రతువులు సేయభుక్తి ముక్తులు గలుగున్. ౧౫౪॥ చ॥ అనఘనిపాశవీణకొనియాసమయంబున యాజ్ఞవల్క్యలో। జనకుఁడు దండకాటవిఁబొసంగెడు గౌతమితీరభూమికిన్। జనియటనశ్వమేధములు సల్పి యనేకము లగ్రజన్ములం। దనిపి విశేషదక్షిణలఁ దాఁగొనె బ్రహ్మపదంబుపుత్రకా. ౧౫౫ ॥ వ॥ తత్కారణంబున నాడజనస్థానంబని తీర్థంబుప్పతిల్లె నందలి స్నానదానతర్పణంబులు పడయంగల్గుముక్తియుం గరతలామలకంబౌనంచుక దూరంబుననరుణావరుణాసంగమతీర్థంబు వొల్చుదాని యుత్పత్తి ప్రకారము వినుము. ౧౫౬॥

— ✻ అరుణావరుణాసంగమతీర్థము. ✻ —

చ॥ అలరెడు కశ్యపాఖ్యముని కగ్రసుతుండగు నుమ్మరశ్మిదా। సలలితగాత్రఁ ద్వాష్ట్రి నినుఁ బ్రజలఁ జేకొనఁ బెండ్లియాడియ। ప్పొలతుక యందుఁగాంచెను యమున్యమునం బ్రియమొప్పనా మెయున్। బలసినభర్తతాపమును నాటికినాటికి నోర్వజాలమిన్. ౧౫౭ ॥ ఉ॥ ఏమియొనర్చు దాననని యెంతయుఁ జింతిలి యంతలోనన। కోమలి, మేనినీడనిజకోమలరూపముగానొనర్చిలోఁ। బ్రేమ జెలంగనామెకను "వేగమనావలెఁబోయియుత్తరి।" న్నేమతిఁ బచ్చు దాఁకరమణీ! మదపత్యముఁ బ్రోచు చుండుమా". ౧౫౮॥మ॥ ఎపుడే వారికెనిట్టిజాడనిసుమంతైనింబ్రకాశింపక। త్రసనుంగూడి సుఖంబులంగుడుపుమీ తన్వంగినా ఛాయసి। కృపనేనట్లుగు దన్ననంపియుపభర్తన్ స్ఫీతతాపాధికం। బిపుడెబ్భంగినిఁబాపుడంచుమదిలో నెంతేవిచారించుచున్. ౧౫౯॥ చ॥ గురుసవిధప్రదేశమునకుం జనిభావముదెల్పఁ ద్వష్ట్రియుం। గురుకుచఁ గాంచి యిట్లనుఁ గూతుర! నాథునిఁ బాసిస్వేచ్ఛగాఁ। దిరుగుటలొప్పునే సతికిదేగదలో! మనవంటివారికిం। బరగెడు సంప్రదాయము। ఛబాసిఁక నైనఁ గమింపుమింటికిన్ ॥ ౧౬౦ ॥ వ॥ అని జనకుఁడు పలికినవిని విగత మనోరథయై సిగ్గుపడి దిగ్గున నగ్గజయాన యుత్తరికుత్తరకురు దేశంబుల కటిగిబడబయై బహుతపంబు నిజాధినాథునంతరంగంబునం దధికరించుకొని యొనరించుచుండె నంత నచ్చట। ౧౬౧ ॥ గీ॥ ఛాయయువహోతెఁబోయి భాస్కరునిఁ గూడి। శనిమొదలగు బిడ్డలఁగని సవ

తిరోధుతు। తైనతమ్మునిరాకృతి నరయనరసి। యముఁడు సైపక కినుకమైనామఁధన్ను. ౧౬౨ ॥ వ॥ ఇట్లొక్కసమయమ్మునఁ దన్నుఁదన్నిన సున్నజక్కెనుక్క రాతుంగని మనంబున సంక్షోభపడి యత్యంతామషంబున. ౧౬౩ ॥ కం॥ తన్నిన నీకాళులువి। చ్ఛిన్నములగునని శపింపశీర్ణచరణుఁడై। దున్నవజీరుడు వొక్కుచు॥ వెన్నునివలకన్నుఁ జేరివినుతించియనున్ ॥ ౧౬౪ ॥ శా॥ తండ్రీ, నాదురవస్థ కంటికదమాతల్లిట్లు కుప్యన్మతిం। గండ్రల్గాశపియించె నాత్మజులవీకంజంపనుంకించువా। రుండ్రేయిగ్గతి। దల్లితెందయినలోనూహింపఁగాఁ జెల్లునీ। గుండ్రాదెందము చానమజ్జననియో! కుస్తంత్రియింతో కృతో. ౧౬౫ ॥ గీ॥ అనెడు పుత్రునిపల్కులు వినిదినమణి। విస్మయాన్వితుఁడై మనోవీక్షణమున। సర్వమునుఁ గాంచి సమవతిఁ జాసమ్మతిల్లఁ। దెల్లముగఁ బల్కియప్పుడెదివ్యులలర॥ సీ. ౧౬౬॥ సప్తకులగ్రావసహితాబ్ధి మేఖలగ్రక్కడలించు రింఖలుదలిర్చ। బ్రహ్మాండభాండంబుబద్దలుగావింపఁ గాఁజాలుహేషలుగ్రండుకొనఁగ। దళసరిపండు వెన్నెలలు గాయఁగసారె సారెకుఁగదుపు పుచ్ఛంబుపెలుగ। దంతకోరకదీప్తిదళుకు జూపెడుసరిస్ఫురణలఁ గనఁద గుప్రోథదనర॥ బరగునాస్కందితప్లుత వల్గితములు। ధోరితకరేచితములు నాధారలైను। మిక్కుటంబుగఁ బరవళ్ళుద్రొక్కికొనుచు। నశ్వసత్తమమయ్యెస ప్రాశ్వుఁడపుడు. ౧౬౭ ॥ వ॥ ఇట్లతిమనోహరతురగంబై మనోజవంబుననిజవనిత వసించుకడకరిగినప్రతపరాయణ యగునామయుఁ గామాతురంబు నవికృతంబుగ సకిలింపుచునశ్వరూపంబున వచ్చునప్రాశ్వదవ్యులంగనిభయభ్రాంతచిత్తయై యత్తరిఁదత్తరంపడి హత్తవచ్చునిచ్చెడుగుసేపు మాపనే పురుషుండు నిటనోపి యుండండని తలంచితలంకితక్షణంబ దక్షిణాభిముఖియైవింధ్యాది వివిధకుధరంబులును, నానాదేశంబుల ననేకబుప్రాశ్రమంబులును భాగీరథీ నర్మదాద్యఖిల నదీనదంబులును దాటి దాటిపరువెత్తుచు గౌతమీతీరమందలి జనస్థానంబుఁ జేరఁబోరు నమ్మెట్టిపెట్టనట్టియార్తాలాపంబులాలించి యందలి మునిపురందరసంవరులవంత గతిసతియగుబడబయెన్నుదన్నిక త్తలానియై పరచునత్తపనునాగ, వేగంబుననిచటు వంధ్యానోకహంబులగుదురనితదుగనికినుక నమ్మునికళత్రంబుల శపింపవారునంతరంగంబున నదియంతయుననింగినినుతించుచునపుడట వటంబులైరందున నత్తటంబు సేటికిలిపంచవటంబనఁబ్రకటంబగున నంతరంబరుణురెడతిరయంబున ఘోటియగుతన బోటిఁజేరఁబారి మోరమోరం గదియించిచుంబించె; నయ్యెడనయ్యువయు గంధగ్రహణంబున నతనినిజాధినాథుగాఁ దెలిసిబలు సంతసంబున సొలసితదను మతంబెట్లుప్రవర్తిం

వెనంతనయ్యిరువురకుఁ దమకంబు వెల్లునఁజల్లునవీర్యస్రావంబయ్యెదానఁగంగాభ
వానినశ్వినులు పుట్టిరట్టియెడ నఖిల సురాసురనర ప్రభృతులును, యమవరుణశ
నినుప్రముఖులును, తాపీయము నారుణావరుణానదులును, సప్తాశ్వరథగమనకుండ
గ్రనగురుండును, త్వష్ట్రప్రజాపతిముఖ్యులు నాయారూపంబుల నచ్చోటికిన
చ్చిరవ్వుడు నసతీకంబుగా నిజాకారంబు దాల్చి దినమణిపూర్వదిక్కు మొగంబై
యుట్లనివిన్నవించె ॥ ౧౬౮ ॥ శా ॥ మామా! నీయనుజాత కెట్లయిన భీమంబైన
మాశ్రాపముఙా । సామాన్యంబుగ నోర్వఁగాఁదగు నెయ్యాచందంబునం జేయుమీ।
శాపమేలించతఁడట్లు గానతనిసానఁబట్టు నాడయ్యుసా । శ్యావన్మోవరసాధ్విఁ దే
శ్చజగమున్నంతోపమంబొందెగా ॥ ౧౬౯ ॥ సీ ॥ భానుఁడశ్వస్వరూపంబున
నుమ శేడఁగలసినా సత్యులఁగఁ యెనచట । నాపంచవటమున నశ్వతీర్థంబనిపర
గుచుండు ! దాపియు వరుణయుఁదండ్రిఁ జూడఁగరాగఁదన్నామ తీర్థముల్దనరె
కిట్లనియె॥ మ॥ అహహా? పుత్రకుఁడట్టిడే? తలపనట్లయియున్న మేలోమ
హా । మహులారా! మిము వేఁడువాఁడఁ గరుణన్మన్నించి నన్నుం దమో । పహా
శీలున్సగుణాలవాలు సుతునిం బ్రాపింపఁగాఁ జేసిత । ద్రహితావాప్తమహౌఘ
మేగునుపముందారాడి రక్షింపరే॥ వ॥ అనుడుం బుణ్యావర్ధనులగు నయ్యతిప
రార్ధులు పుత్త్రార్థియగు నప్పార్థివుం జూచి॥ శా॥ అంతర్దృష్టినొకింత సేపర
సియిట్లంచాడిరో ఱేడమే । మాంతర్యంబగునంత దెల్పెదముని గ్వ్యాజాను
కంపామతి। న్సంతవ్యంబున నమ్మగౌతమికిఁ బూర్ణంబొప్పఁ బొమ్మం దునన్।
సంతోషంబున నాడు భక్తివరుణున్మంత్రంబులన్వేడుమీ॥ చ॥ అతఁడు కృ
పాతరంగితమనోంబుజుఁడున్సకలుండు మానికీ । ర్తితసుచరిత్రుఁడాధ్యుఁ
డు త్వదీయహృదీప్సితమెల్లఁ దీర్చు నీ । సుతులకు నిచ్చు మెచ్చు సుగుణున్సుకుమా
రుఁగుణుకరు నిచ్చు నా । నతికుతుకంబునన్ బుషులకర్ఘ్యము బాద్యము నిచ్చి
పుచ్చెఁగా॥ వ॥ పదంపడిముదంపడి యానృపపురందరుండు పరిమితపరి
వారుండై గోదావరీతీరంబుఁ జేరి స్నానసంధ్యాద్యనుష్ఠాన పూర్వకంబుగా
వరుణునావాహనంబు సేసి ప్రార్థించిన నతండును బరితుష్టుండై పొడసూ
పి యిష్టంబు వేఁడుమనుటయుం బ్రసాదంబని కుమారునిం గోరిన వరుణుండును॥
చ॥ ఇనకులవార్ధిచంద్ర! భవదీప్సితమొప్పఁగ బుత్త్రు నిత్తు నా । తని మఖమం
దు నాకొగి యథావిధి వేల్తువయేని నావుడ । జ్జనపతి పైనఁ గానయిన సంగతి
బూతము లేనికంటెమే । లనితలఁ పోసి నెమ్మి నిడుమట్ల యజించెద నప్పతీ! య
నెన్॥ గీ॥ అనుడ పాంపతి మెచ్చి యోమనుకులీన । తనయుఁ బడసెదు మత్ప్ర
సాదమున నేగు । మనుచు నిచ్చన దృశ్యుఁడై చనియె నంత । నొడయఁడరసం
తసంబున నూరుఁ జేరి॥ వ॥ అయ్యుదంతం బంతయు నింతికెఱింగించి సుఖం
బున్నంతం గొంత కాలంబునకు వరుణప్రసాదాసాదిత చెరుభక్షణాతి విశే
షంబున॥ శా॥ చూలాలై తగనీరు మోసి కడు రోజుల్పుణ్యాలగ్నంబున । న్వే
లారుల్విను తింపఁ బుత్త్రుఁ గనినిర్నిద్ర ప్రభాగాత్రున । వ్వాలుం గంటి ప్రమో
దరాగమున నొప్పారెం ద్వితీయాతమిం ! బ్రాలేయాంశుని రేఖ జెన్నలరు నా
ప్రత్యూషరిత్ప్రక్రియన్॥ వ॥ అయ్యవసరంబున భేరీమృదంగపణవానకగో
ముఖడిండిమానేక శంఖకాహళ వేణువీణాది తూర్య నిక్వణంబుల ననుకరించి
జయజయశబ్దపూర్వకంబుగ దుందుభిధ్వానంబు జేయుచు జేజేలంతరిక్షంబు

నను౦డియక్షయ౦బుగానక్షతపుష్పవర్ష౦బుగురియి౦ప హాహా హూహూ
ప్రముఖగ౦ధర్వనికరప్రకల్పితమృదుమధుర సరససంగీతనినాద౦బులుమో
ద౦బులుస౦పాది౦ప సకలాన౦తా౦తరిక్ష౦బుల వివిధశుభసూచక౦బులు
గాఁల, వటిజటిపరివ్రాజకాతిథిక్షపణకావధూతకాపాలిక ప్రభృతుల౦
గూడిన సర్వసర్వ౦సహాగీర్వాణులుతోడరావేడుక నిఖిలధరణీ౦దుఁలును౦
దనమ౦దిర౦బున౦జె౦దియు౦డ నాహరిశ్చ౦ద్రనరే౦దుఁ౦డ మ౦దాన౦దక౦
దళితహృదయారవి౦దు౦డై, పుత్రోత్సవ౦బున స్వస్తిపుణ్యాహవాచనపూ
ర్వక౦బుగా దేవఋషి పితౄరాధన౦బుగావి౦చిమి౦చిన వేడుక భూసురా
దులకుఁదా౦బూలజా౦బూనదా౦బరాభరణాది బహుమాన౦బులొస౦గి,
పోస౦గుపడిన౦ బదునొక౦డవదివస౦బున నామకరణోత్సవ౦బు మె౦డుగ
నెగడ౦ద౦డుల౦బుల లోహితాస్యు౦డనివ్రాసి మాతృపితృాదిబ౦ధువర్గ౦
బెల్లఁగ్రమక్రమ౦బున దీర్ఘాయుష్మాన్ భవ యనుచు౦గనక౦బునఁబాలఁగు
డుపుచుఁబరమాన౦దభరితా౦తర౦గులై యు౦డిరట్టియెడ॥ చ॥ ప్రలివలెఁ
బాళియీను మొగము౦గొనివచ్చిప్రతీచిను౦డిరా। ట్రైలకముఁజేరియోరి! చ
నుదె౦చితిఁబుత్రుని వేల్చుమాయన౦। బళిపళిమీదఖిన్నివిఁతిగిపడ్డటులు౦డి
యునయ్యోయిట్టిపి। ల్లలపిడుగేడవచ్చెనలలాయని కొట్టుకయేడ్చిరెల్లరున్॥
గీ॥ అపుడత౦డ్రుఁడైధరణీ౦దుఁడాదరమున। ఘూల్లుమనునట్టిచుట్టలగొ
ల్లమాన్చి। ధైర్యస౦పదలనువడఁదలచియువమ। వరుణుఁబూజి౦చియి
ట్లనిపలికెఁదనయ॥ క॥ నెలపురుడైన౦గడువమిఁ। దలఁపఁగనీశిశువుస ప్త
త౦తుపశువుగా। సలుపఁగఁదనునే? దోష। జ్ఞులువలుకరే? కూడదనుచు
సుకృతనిధానా। సీ॥ అనమ౦చిదనిపోయియతఁడర్వదొకనాడుమరలవిచ్చే
సిభూవరునిడాసి। మితిపేరెసుతుఁవేల్వుమీనాగనరపతి నిర్దంతపశువగునే
నృమేధ। మునకనన తఁడపెూయనిచనిస ప్తమమాసమ౦ దఱుదె౦చి
మ౦చిదనియె। నావుడుఁజన్నాలుదాఁవుచోఁదగదనివుడెమిరేడడ్డుకోలిడి
యెనిడిన॥ నలకనప్పతివీడ్కొనియతిగిమఱల! నదనుగానటకేతె౦చియువ
నినేత। నడిగెఁగొడుకుయజి౦పునాకనుచునంత। స౦తస౦బుడివోవభూ
కా౦తుడనియె॥ వ॥ మహాత్మా! యనుపనీతు౦డగునికుమారు౦డధ్వరప
శ్వర్థ౦బు స౦జ్ఞపన౦బుసేయ౦దగునే? సర్వజ్ఞులరగు మిముబోఁటి ధర్మా
త్ములెఱు౦గనిధర్మ౦బెద్దియు౦డు; కి౦చిజ్ఞుఁడనగు నేనునీకుబోధి౦పనె౦తవాడ
ననసవినయ౦బునవివరి౦చినవిని విగతమనోరథు౦డై వెల్లనవల్లెయని యవ్వ

ల్లెతాఁడు దాలుపల్లనతెనయిల్లుఁజేర౦బోయి యాదేయిదెయనివదియేడు
లుగడపికడపటియేటరాసుతుని కృతోపనాయనునిఁగానెఱిఁగి యఱుగుదె౦
చియాజి౦చుమనుచు నొడయునకు౦ బొడసూపినవినము౦డగుచునత౦డును॥
ఉ॥ భూదయితాత్మజు౦డు మఖముఖ్యపశుత్వమునొ౦దుచోధను। ర్వేదవి
దు౦డుపీవరశరీరియుఁబూజ్యుడుయావరాజ్యస౦। పాదియుఁగానితకుఁ
డగువాఁడుసిషిద్ధు౦డట౦చునాయజు। ర్వేదముసెప్పగావినమెవేదవిదు౦డవు
నీవెఱు౦గవే॥ వ॥ అదిగావునధనుర్వేదవేదియు, యావరాజ్యాభిషిక్తు౦డు
ను౦గామి౦జేసి యికుమారు౦డికాల౦బున సవనపశువిశసన౦బునక
ర్హు౦డుగాడు-ప్రా ప్తయావను౦డుగా విజయ౦చేయు౦డుయాజి౦తుననిన
నాకిఁ౦తస౦తసి౦చి స్వస్త్యస్తనియప్పాశహస్తు౦డు నిజాపరదిగ్గతామ
లావతీపుర౦బునకునిర్గమి౦చెఁబద౦పడిహరిశ్చ౦ద్రు౦డును॥ సీ॥ ఆత్మపురో
హితునాహ్వానమొనరి౦చిసుకృతోపనీతుడుసుతునకతని। సరసనష్టాదశ
స౦ఖ్యాకవిద్యలఁగ్రమమునఁగఱపి౦చిప్రాజ్ఞుఁజేసి। పరగధనుర్వేదపారగు
గాఁదానయొనరి౦చిమి౦చియావనమురాగ। నారనియావరాజ్యధుర౦ధర
త్వ౦బునకునభిషేక౦బునలువుపరచి॥ సరవితోషోడశాబ్దముల్ జరిగెనపుడు।
వారిపుఁడుగోర్కులిగురొత్తవచ్చియర్చ। ల౦దిమితిదీరెనుతువేల్వుమనియె
ననిన। విభుడునోమ్మనియపుడుబుత్విజులఁబిలిచి॥ వ॥ యజ్ఞస౦భార౦బు
లెల్లసమకట్టికట్టెదుర సి౦హాసనాసీను౦డై రాజకీయ౦బులునిర్వర్తి౦చుచు
హితపురోహితసహితు౦డగు నాలోహితకుమారు౦జూచి యాత్మగత౦
బున॥ చ॥ అరుదుగలేకలేకజనిన౦దినన౦దనుముకుపచ్చలే। నగయఁగ
నారనట్టితరుణా౦గునినీతనిఁజేతులారనేఁ। బరపరఁగోసిపాశికెటువాచవి
చేసెదునక్కటకటా। కరకరి! దైవమా! యనుచుఁగన్నులఁగ్రన్ననసీరు
ని౦చుచున్॥ వ॥ అ౦తర౦గ౦బునస౦తక౦తకు ని౦తి౦తనరానిచి౦తాసాగ
ర౦బుబెల్లుగవెల్లివిరియనాపరాకవరుణ ప్రభృతులువినుచు౦డబహిర్గత౦బు
గాఁగొడుకునుద్దేశి౦చికి౦టికిమ౦టికినేకధారగానిట్లనివిలపి౦చె॥ ఉ॥ హార
వివ౦శహారమణి! హాసుకుమార! కుమార! హావరా। కారవిభాసిహాప
రమకారుణికాగ్రణిలోహితాస్యనిక్। ధారుణిఁబాసినీదుతలిద౦డ్రులయో
భవదేకపుత్రులే। తీరునవీరువృద్ధులయిదిక్కరిచికెదరకటకటా॥
మ॥ నెలనాముద్దులుమూటగట్టఁదగునీనెమ్మోము వీక్షి౦పకుఁన్నలసత్పుష్ప
మర౦దముంజిలుకుచున్నవైన్వనీవాకుపీ। నులబొ౦ది౦పకయున్ననద్దముల

కనఁ జోకైన నీ చిన్నిచె। క్కులు చుంబింపక యున్న నో తనయ! మాకుం జీవ
ముల్ దక్కునే॥ సీ॥ అనిశంబు నీమీఁద ప్రాణంబు లుంచిన తల్లిదండ్రులఁ గోడు ద
ఱగవైతి। సారెకు నీ రాక కోరి కోరిక నుండు నత్తమామల మేలు నందవైతి। ప
రగ ధాహిత్రలాభముగ లైనని హొంగుపూ తామపూలఁ గోరెరమనుపవైతి। త
గ నెప్పుడల్లిబిల్లిగఁ జెల్లు నిల్లాలి దర్పకతాపంబు దీర్పవైతి॥ విఱ తలోన నమృత్యు
హావంతకరుణ। లేక యిభ్భంగి వరుణుని కాకలుడుప। జన్నమూన వేయఁద
ల పెట్టియున్నదకట। యేమి సేయుదు సెటఁ జొత్తు నేది దిక్కు॥ వ॥ అనిపలు
దెఱంగుల బలువరించి యెట్టకేఁ గొడుకు దిక్కు మొగంబై॥ ఉ॥ నాయను
గుంగుమార! సుగుణప్రథితా! ననుఁగన్నతండ్రి! రా। వోయి మహాను
భావ! నిను నోము నుపాయము లేమి నియ్యపాం। నాయక మూర్తి కైనవ
మానక స్వధితిన్ విశసించి యే యథా। న్యాయము గాయజింతు ననలార్చులలె
మ్మిటు రమ్ము పుత్రకా॥ వ॥ అనిన లోహితాస్యుండు వెఱంగుపడి లోకైకవం
ద్యునకు నిక్కిట్టి దైన్యాలాపంబులకుం బని యేమని తండ్రివలన నాద్యంతంబుఁ గ త
యు నెఱింగి నాఁ గనికినుక నయ్యా! మున్ను నేనియ్యపాంపతి వపకేశవున
కాహుతి జేతునని తలం పెట్టి ప్రతినపట్టియుంటి నిపుడదనయ్యెననుజ్ఞ యిమ్మట్లు
సేసిన మీఁదఁ జూచుకొందమనెడు చాఁణిదు గాలాపంబులకు మారుపలుకని
భూపాలుని జలోదరునిఁ గా శపించి నిప్పుఁ ద్రొక్కిన కోతివలె మండిపడుచున
వ్వాల్లైత్రాడు దాల్పు యథాగతకృతగమనుండయ్యె నయ్యెడ లోహితాస్యుం
డు తండ్రి జలోదరామయంబెటులేఁ బాపం దలంచి గురుజనానుమతుండై ధను
ర్బాణతూణీరపాణి యగుచు నొక్కదివ్యరథాధిరోహణంబు సేసి గౌతమీతీ
రంబునకరిగి మున్ను తన్నుఁ బడయ తనగురుండు వరుణు నారాధించిన చోటు
నసకృతాశ్రముండై యనేకవర్షంబులు నియతవ్రతుండై విశ్రమించి నిచ్చలున
చ్చటచ్చటం బరిభ్రమించుచు నొక్కనాడంతర్గతంబున॥ శా॥ నేనే మోతను
నుద్ధరింతునని యెంతే నాపచిత్తంబులో। నూనం గాఁబడరాని పాట్లఁబడి యె
ట్లో నన్నుం గన్నంఘకిం। త్రైవన్మజ్జనకుండు నావలన సౌఖ్యంబందలేదౌసరే!
పోసె లేనిది లేనె లేదనవె తల్పోం దేను మూలంబుగన్॥ గీ॥ అనివిచారించుచా
కఱచొనధ్యమధ్య। గుడువఁగట్టలేమిని బెద్దబడుగువోలె। జికిరసుతసతీ
సహితుఁడై క్షీణవృత్తిఁ। జనునజీగర్తుఁడను నొక్కమునినిఁ గనియె॥ చ॥ కని
మునివర్య! యేమియిటు కష్టివసించెదు లేమి చేతనా! యనుడుఁ గుటుంబవం
తుఁడరవంతయు పాథియు లేదయేమి చే। తును? క్షుధ వేగి చత్తునని తో చెడు

ందుకుపాయమెద్ది యే। మనమున నీకుఁ దోఁచిన కుమార! యెఱుంగఁగఁజె
ప్పి పోవవే॥ వ॥ అనిన లోహితాస్యుండు ముని! లోనెవ్వని నేనొక్కనినమ్మ
సొమ్మునందకువారు యథాసుఖంబున జీవించవచ్చుననుడు నజీగర్తుండు
ను॥ క॥ ఇదె పుత్రత్రయమిదె మ। త్సదతీతిలక మిదె నేనుఁ జూతె కుమారా!
పొదలెడు నిందఱిలోనీ। మది కెక్కిన వానిఁ గొను సమర్థుఁడ వేనిన్॥ వ॥ అను
డు లోహితాస్యుండమ్మునీశ్వరునకిట్లనియె॥ క॥ ఒగ మూడు కాళ్ళ ముదుక।
ళ్ళగుమి మ్మ్ంగొన్న నేమి యగు ఫలమీనీ। ముగురుసుతులలో నొక్కనిఁ। ద
గనమ్మినఁ గొనఁగలాఁడఁ దాపసవర్యా!॥ వ॥ అనుటయుం బెద్దవానిం దండ్రి
యునుఁ చిన్నవానిం దల్లియునుం బాయఁజాలమనిన నిరువురకుం గాని మధ్యమ
కుమారుండు రాకుమారుం జూచి కుమారా! తల్లిదండ్రులకుం గొరమాలి
న నేనిటనుండియు నేమి ప్రయోజనంబు; వీరికిం గోరిన మూల్యంబిచ్చి నన్నుఁ గొ
నిపొమ్ము నేను నీ చెప్పిన చొప్పున నడువంగలవాఁడననిన లోహితాస్యుండజీగ
ర్తుదిక్కు మొగంబై యిట్లనియె॥ చ॥ మునికులవార్ధిచంద్ర! యొకపూరుష
నృపతి కేము వేల్వఁగా। మనఁదల పెట్టినార మది పుణ్యసవంబు తదర్థమై భ
వ। త్తనయుని నమ్మినం గొనెదఁ దక్కియ మూల్యమదేమొ తెల్పవే। యా
నుడు నొకింత యేని హృదయంబునఁ గొంకక మౌని నిర్దయన్॥ గీ॥ రాజపుత్ర!
గోవృషసహస్రద్వయంబు। నిష్కశతము మూల్యమొసంగి నిష్కలంకు। న
స్మదాత్మజ మధ్యమునధికుని తనని। దీసుకొని పోయి యిచ్చమైఁ జేసికొమ్ము॥
గీ॥ అనవుడఁ తఁడఁ తండడిగిన యన్నియు నిడి। వడుగుఁ గొనిపోయి తనపోయి వ
చ్చినట్టి। సంగతుల నెల్లఁ దండ్రి కెఱుంగఁ దెలిపి। మనుజమేధ మొనర్పుమా
మయు ముదొలగ॥ వ॥ అనిన సంతసింపక హరిశ్చంద్రుండును॥ శా॥ బ్రహ్మ
క్షత్రియ వైశ్య శూద్రజనముల్ రా రాజు లెల్లప్పుని। జిహ్మత్వంబునఁ దోకమ
ట్లుగ నిరక్షింపంగనౌనా గనీ। బ్రహ్మాండాత్మజు నెట్లు చీల్చి వరుణుం భక్షిం
పఁగాఁ జేసెనే। బ్రహ్మణ్యుండనటంచు నిల్వఁగల నేరాష్ట్రంబునం బుత్రకా॥
చ॥ బలువగు రోగమేగునని బ్రాహ్మణపుత్రుని వీనిఁ గోసి ని। ప్పులఁబడ వేసి లో
కములఁ బుట్టిన రట్టును మూటఁ గట్టిని। ర్మలమగు కీర్తికాంత ముఖమధ్యమున
న్మసిఁ బ్రామి పాపుకోఁ। దలపను గాన నీతని యథాగతమాగతినంపి పుచ్చు
మా॥ గీ॥ ఎడద నీవును సందియమేచి మెలఁగు। కర్మమెటులుండునట్లు కాఁగల
దు నాకు। ననుచుఁ బలవించునంతలో నభ్రవాణి। పరగ నిట్లనె సభ్యులెల్లరు
ను వినఁగ॥ గీ॥ పురుషవర! గౌతమీనదీ పరిసరమున నీశున శ్శేపుఁ బశువుగాఁ

జేసిమనుజ । మేధయాగమొనర్పు మమేయదీక్షఁ । బశువుఁబట్టకమున్న దిఫలదమగును॥ వ॥ అనినహరిశ్చంద్రనరేంద్రుండమందానందమకరందనిష్యందమానహృదయారవిందుండై యజ్ఞసంభారంబులెల్లసమకట్టివశిష్ఠవిశ్వామిత్రాదిమునినికురుంబంబులతోఁ గతిపయప్రయాణంబుల గౌతమీకింజనితత్తీరంబునఁ జంద్రమతీపురంధ్రీరత్నంబుధర్మపత్నిగాన ధ్వరదీక్షితుండై శాస్త్రోపదిష్టప్రమాణలక్షణనిపుణశిల్పాచార్యవర్యవినిర్మితంబును, వేదీమంటపకుండయూపరజ్వాదియజ్ఞోపకరణానేకసంభారసంభృతంబును, స్వస్వనియుక్తక్రియారంభసంభ్రమపరిభ్రమద్హోత్రధ్వర్యూద్గాత్రాది ఋక్విగ్బ్రాహ్మణనివహాలంకృతంబును, ఋత్విక్ప్రయుక్తప్రశ్నప్రతివచనోద్దిష్టఋగ్యజుస్సామాధర్వణాదిదివ్యమంత్రారావసంకీర్ణంబును, దర్శనాగతబ్రహ్మక్షత్రియవైశ్యశూద్రాది భూప్రజాకలకలకలితంబును, ప్రభూతధనధాన్యజలతృణకాష్ఠసంపూర్ణంబును, అయినయజ్ఞాయతనంబుననుపద్రష్టయైవశిష్ఠుండువిధిదృష్టవిధానంబునంగ్రియాకలాకలాపంబులు నిర్వర్తించుచుండం బశుతంత్రారంభంబగుటయు భయంబందిబునశ్శేఫుండుమేనమామయగువిశ్వామిత్రునకుందనవృత్తాంతంబంతయువిన్నవించి, యాపత్సముద్రమగ్నునినన్నుంగాచి రక్షించుమని కాళ్ళంబడిన నతండల్లునింగరుణారసంబువెల్లివిరియభయంబులేదులెమ్మనుచులేవనెత్తిప్రాణసంరక్షకంబులగురెండుమంత్రంబులుపదేశించి గౌతమీసలిలనిమగ్నాంగుండవై యామంత్రరాజంబులుసహస్రవారంబులుగఁబఠియించిరమ్మనినమునికుమారుండట్లు జేసివచ్చిదేరయజనాసీనుండయియుండెనట్టియెడనధ్వర్యుండు యూపపశుసంస్కారంబులొనరించిపశురశనసప్పాపనియూపంబునంగట్టిసమంత్రప్రోక్షణాదికంబుగావించుచుండునపుడువైశ్వామిత్రమంత్రప్రభావంబున నింద్రాగ్నివరుణాదిదేవనికరంబులాడకు వేడుకమైవిజయంచేసి హరిశ్చంద్రుంజూచిరాజేంద్ర! యింతతోడనభవద్విమలాధ్వరంబు పరిపూర్ణంబయ్యె; మేమెల్లరమునుపరితుష్టాంతరంగులమైతిమి శునశ్శేఫపశువిశసనంబునంబ్రయోజనంబు లేదుడిగి యవభృథంబొనరింపుమని పలుకుటయు నటసభాసదులెల్లరునుల్లంబులుపల్లవింపనవ్వేలుపులవేదమంత్రంబులం బ్రస్తుతించియాగశేషంబొనరించి రట్టియవసరంబున వరుణుండును సవనంబుపూర్ణంబయ్యెనినిర్గతామయుండవైనిజపురంబునకు నిర్గమించి సుఖంబుండుమని పురందరాదిబృందారకబృందంబులతోఁబొందుపట్టునకుంజనిదా. వసుంధరాపురంద

రుండునమందానందకందళితాంతరంగుండై సపరివారంబుగాఁబురప్రవేశంబుసేసి వశిష్ఠవిశ్వామిత్రశునశ్శేఫాదుల యథార్హంబుపూజించి వీడుకొలిపి వేడుకమెయింబ్రవర్తించె; హరిశ్చంద్రుండే తీరంబునరమేధంబున సహాంపతిఃప్రీతిపుచ్చెనా గౌతమీదక్షిణతీరంబున హరిశ్చంద్రంబనుతీర్థంబురయాధికకెకెనచట వైశ్వామిత్రజిగర్తశౌనశ్శేఫ రౌహితవారుణబ్రాహ్మ్యాగ్నేయైంద్రవాయవ్యైశ్వరమైత్రవైష్ణవయామ్యాశ్వినౌషసాదిదివ్యాభిధానంబుల నష్టసహస్రతీర్థంబులంతర్భూతంబులయ్యె. అందులస్నానైకమాత్రంబుననంబురుషుండుపురుషమేధయాగఫలంబువడయువేతత్తీర్థకథాశ్రవణపఠనాదులన పుత్రత్వదోషంబుదొలఁగి మనోభీష్టంబులంబొందుఁబిమ్మటసోమతీర్థంబదియెట్టిదనిన॥

సో మ తీ ర్థ ము.

గీ॥ అమృతమయుఁడునుసర్వయజ్ఞాత్మకుండు । నైవెలుఁగుసోమరాజుమున్నాద్యులైన । యట్టిగంధర్వకులమునఁబుట్టివారి । ధనమమైప్రవర్తింపుచుఁజనుమునీంద్ర॥ వ॥ అట్టియెడనింద్రాదులా సోమరాజుతమకులేమింజేసిడెందంబులంగుందుజెంది నాకడకరుదెంచి తమదీనత్వంబువిన్నవించుచుండంగరుణించి సరస్వతివారికిట్లనియె॥ గీ॥ అన్నలార! మీరలాసోమరాజునుఁ । బడయఁదలచియున్నవారలేని । జెలులవలలఁజిక్కఁగలరుగంధర్వులు । వారికోసఁగినిన్నువానిఁగొనుడు॥ ఉ॥ అనవుడుదేవతావిసరమల్లసరస్వతితోడఁబల్కెనో । జననిరోనిన్నుమేమొసఁగఁజాలుదుమేనినుఁబాసిమేముజీ । వనములుదాల్చినిల్వఁగలవారముకామలసోమరాజులే। కనిలువఁగష్టమయ్యె మముఁగావఁగనీదెభరంబుభారతీ॥ సీ॥ అనినవాగ్దేవియిట్లనుసురలార! యేమరమిముసందుగాసురిగిమరలఁ । జనుదెంతుననుఁజూపిఘనుసోమరాజుఁగైకొనుఁడధ్వరమిషంబుఁదనరసలిపి । యనవల్లెయనివేల్పులప్పుడుగౌతమీదక్షిణతీరంబుదండకటిగి । యటదేవర్షిపార్శ్వమందువేదులువైచిసవనమారంభించిసలుపుచుండి॥ రపుడనాహూతులైవచ్చినట్టివారి । నరసిగంధర్వులకుఁబూజలాచరించి । హరిపురోభాగమునవాణినలరనిలిపి । వారికిట్లనిపలికెగంభీరసరణి॥ వ॥ ఇప్పలుకుపడతినాపణంబుగాఁగొనిమీసోమరాజును మాకొసంగుడనినవనితాకాములుగానసమ్మతినిగంధర్వులాసుత్రామునకునోమనాసఁగిశారదఁ దమవశంబుఁజేసికొనిరిపడి॥ క॥ వైశారద్యంబునఁదగ । నాశారదయొక్కదివసమందునమో

హా। వేశముగొను గంధర్వుల । నేశక్తినా మోసపుచ్చియేతెంచెవడిన్॥
వ॥ వచ్చి దేవగిరికడ సవనంబుసలుపు వేలుపులకు సోమక్రయణంబు పాంశు
వుగానొనరింపుడని యుపదేశించె: నాటంగోలె సోమక్రయణంబునను పాం
శుప్రవర్తనంబు సిద్ధంబయ్యె; దత్ప్రభృతి సోమసరస్వతులమరులవశంబ
య్యె; దానం జేసి తత్తీరంబున సోమారాజాభిధానంబునం దీర్థంబయ్యె; పూ
ర్ణాహుతి సలిపినచోఁ బూర్ణాసంగమతీర్థంబును. సోమక్రయణం బొనరించి
నచో సోమతీర్థంబును, గాంధర్వతీర్థంబును, దేవతీర్థంబునుం గలిగె; మ
ఱియుం దత్ప్రదేశంబుల శ్రీపర్ణాసంగమేలా సంగమాదులు పంచవింశతితీ
ర్థంబులుత్పన్నంబులై నదీరూపంబున గౌతమీ సంగమంబునొందె; సురగిరిప
రిసరమున నున్న యాతీర్థంబులు స్నానదానాదుల భుక్తిముక్తిప్రదంబులవ్వ
లం బ్రవరాసంగమతీర్థంబది వినుము; క్షీరసాగరమథనజనితసుధాస్వాదనం
బునకుం గలహించిన సురాసురులనడుమ శ్రీహరి జగన్మోహినియై పొడమియి
రుదెగలవారిం బ్రత్యేకంబు కూరుచుండం బెట్టి సురలకు మాత్రమమృతజబోసం
గుచుండ రాహువను రక్కసి యొక్కెడ కీలకం బెఱింగి కపటంబున సురలన
డుమనిఱికి సుధగ్రోలుచోఁ బుష్పవంతులకను సన్నం జక్రి చక్రాయుధంబున
వాని శిరంబు దెగనరికె నమృతసిక్తమగుటం జావక దిసురలతోఁ బోరి గ్రహమ
య్యె తత్కళేబరంబు చక్రభేదనరభసంబునం గందుకంబువలె నెగసి గౌతమీ
దక్షిణతటంబునం బడియె; అమృతంబు కరగతంబగునపుడు శిరంబున నుకంబ
డెం గానలోనికిం జొరకనరుకు వెంబడిన వెలికిఁ బ్రబలమై ప్రవహించి ప్రవర
యనునదియై రుద్రశక్తిసమన్వితంబై గోదావరిం గలసె; దానం జేసి యట
ప్రవరాసంగమంబను తీర్థంబు పుట్టి యాప్లవనమాత్రమర్త్యుల కమర్త్యత్వం
బొసంగు నందుఁ బంచసహస్రతీర్థంబులం తర్భూతంబులై యుండె నత్తీరం
బున సిద్ధేశ్వరుండను శివలింగంబు సర్వలోకోపకారకంబై యుండు నవంత
రం బిళాసంగమ తీర్థంబు సర్వసిద్ధికరంబై డంబు మీఱు తదుత్పత్తి ప్రకారం
బెట్టిదనిన॥

ఇళా తీర్థ వృత్తాంతము.

క॥ ఇలవైవస్వతవంశజుఁ । డీలుడను రాజేంద్రుఁడొకరుఁడే పారు
చుభూ । తలపతియై జనులకుఁ బెం। పలవడఁ బరిపాలన క్రియాకలనం దగున్॥
వ॥ అమ్మహారథుం డొక్కనాడధికమృగయాగతమనోరథుండై రథహస్తి
పత్తితురగమహావాహినీపరివృతుండగుచు పల్లవితకుసుమితఫలితలలితమా

తులుంగలవంగచూతకేతకీవటకుటజాదినిఖిలవిటపి విసరవిచరద్బకజలారకే
కికోకప్రముఖనానాశకుంత సంతానజనితకలకలరవాలంకృతంబును, గజ
గవయగండభేరుండఖడ్గకంఠీరవ శరభశార్దూలచమరసారంగ వరాహా
దిబహువిధమృగాకులంబును, అమృతప్రతిమానశీతలామృతపూరితసరసస
రసీతటాక సరస్వతీసుందరేందీవరపుండరీకషండమరంద నందితేందిందిరబృం
దశ్రవణమధురాయమాన గాననినాదానందకరంబు నైకరంబుడంబుమీరునా
క మహారణ్యంబు దరియంబోయి యయ్యెడవివిధమృగవిహంగమవధంబాచ
రించివిశ్రమించి మంత్రిపుంగవులం జూచి యిట్లనియె॥ చ॥ చెలఁగుచునీడ
నేనుమహీషీపరికల్పిత భోగభాజినై । మెలఁగగనిచ్చవచ్చెడిని మీరలశేష
వసూధినీసహా । యులరయి వీటికేగి సుగుణోత్తరుమత్సుతుఁ బట్టభద్రు
గా ! సలిపిప్రజాళి రాజ్యములసన్మతిఁ బాలనసేయుచుండుఁడీ॥ క॥ అనియా
న వెట్టి సుహాసా । దనిమంత్రులుదళముఁగూడి తడయక పురికిం । జనినైజ
నోక్తముగా । నొనరించిన తాసుఖించుచుండిరి యిలుఁడున్॥ వ॥ కతిపయ
ప్రయాణంబులనిర్గమించుచుంబోయిపోయిముందర॥ సీ॥ సప్తాశ్వరథగు
ప్తసప్తసప్తిప్లుతగతిరోధసాధుశిఖరిచయంబు । బహ్వాశుగాహతోపహ్వ
రహరిరవఘనపమద్గహ్వరగహ్వరంబు । సర్వజ్ఞకిన్నరేశ్వర ముఖ్యగీర్వాణ
గణవాసయోగ్యపత్తనవరంబు । సర్వతఃప్రత్యంతపర్వతగళరవనిర్గతగం
గాదినిర్ఝరంబు॥ గీ॥ అధికఫలభారనమదమరావనీజ । వాతధూతయిల
తాఘూతధాతురాగ । కర్ధమాలిప్తవనచరాగారరత్న । చత్వరనుచూడ
దగహిమాచలవరంబు॥ వ॥ ఇట్లధికమనోహరవైభవంబున నొప్పునాని
హారాహార్యంబుననయ్యార్యమకులుఁడు సభార్యంబుగాఁగృతాశ్రముండై ప్ర
తివసించి తత్ప్రదేశంబుల భిల్లసంఘంబులంగూడి లీలాపరిభ్రమణంబుగా
వింపుచునొక్కనాడు॥ శా॥ నానారత్నవిచిత్రితంబగుదరిన్ యక్షేశ్వరుం
డొక్కెడ । త్యానందంబున వాసముండు శమియర్ బాణేశ్వరింగూడి వా।
రానాడెచ్చమృగంబులై మెలఁగుచున్ హైమాద్రికూటంబుకై । పోనాలోని
లుఁ జేగి దానిఁగని మెన్మోదంబు సంధిల్లఁగన్॥ వ॥ కనిమయసిర్మితసువర్ణమ
యంబగుసగ్గృహాగేహంబున భిల్లసేనాసహితంబుగాఁ బ్రవేశించి నివశించి
యుండునంతలోన॥ మ॥ మృగరూపుండగుయక్షుఁడుం దరుణితో సేతెంచి దీపిం
చునై । జగ్గృహంబన్యహృతంబుగా నెఱిఁగి యీర్ష్యన్ద్రోగునుల్లంబునం । దో
గివీనిం గెలలేను వేడిననిడండోయింక నేనేమి చే । తుగదే! దైవమయంచుఁ గిం

చగొనితోడ్తోఁ జేరెనాత్మీయులన్॥ ఉ॥ చేరిబహూకృతుల్పడసిస్వీయకథా
క్రమ మెల్ల మెల్లనన్ । వారలతోఁ దెల్పి యెటువాడుగుహన్విడనాడిపోవు
నో । మీరటు చేయుఁడీ పరమమిత్రులుభృత్యులునాకునాఘుడున్ । వారలు
యుద్ధకాంక్షులయివానినిఁగూడఁ గమించి రాడకున్॥ వ॥ పోయిధనుర్బాణ
తూణీరధారులై ఖడ్గంబులఝుళిపించుచునట్టహాసంబున నిలుంగనియిట్లనిరి॥
మ॥ ఇదిమారాజగృహంబుదీననిలనీవెవ్వాడ వెవ్వానియో । ప్పదలన్నిల్చితిచె
ప్పుమిప్పుడయినంబోః పోకయున్నన్నినుం । గదలంగ త్రికటారులన్మడిపివే
గంబేగఁగాఁజేతుమో । మదచిత్తా! చెడిపోకురాయునినభీమక్రోధతా
మ్రాక్షుండై॥ వ॥ ఇలుండునుఁదక్షణంబ॥ చ॥ దిటమగువిల్లునంబులునుఁదీ
సుకచివ్వకుఁగాలుద్రవ్వుచుం । దటుకునలేచిరండుననుఁదాకగలారని చేరి
పోరుచుం । బటపటపండ్లుగీటుచునమర్షతనెల్లరనొక్క వ్రేల్మిడిం । బటువి
శిఖాగ్నికాహుతిఁగ్రమంబునుజేయుడుయక్షుఁడార్తుఁడై॥ చ॥ అనుజులు
చుట్టలున్సుతులునాప్తులుగూలిరటంచుభోరునం । గనుఁగవనశ్రుబాష్పము
లుకాల్వలచెల్వునఁబారనేడ్చుచున్ । వనములవెంటవెంటఁగొనిపత్నిం(బ
యత్నమృగస్వరూపుఁడై । చనిమృగియైనయక్షిణినిజప్రియఁగన్గొనివంతని
ట్లనున్॥ సీ॥ నవలా! యివేలాధినాథునుమావవమునకునాకర్షణమునుఘ
టింపు । మల్లదుర్మతిమృగయాసక్తచిత్తుండుమృగియైననీవెంటనేగుదెంచు।
నప్పునీవచేయఁగరాదెయననందుఁబురుషుఁడనగునాకుఁబోవరాదు । అట
కునీవేగదూష్యమునున్నతతార్కార్యనిర్వాహకివిగమ్ము నెలత! యుప్ప॥ డను
దుయక్షిణియిట్లనునధిపనీకు । నేలపోరాదునాకేలనేగదగియె । నయ్యు
మావనికీవేగనఘమదేమి? యెఱుఁగఁజెప్పవెయనయక్షుడిట్టులనియె॥వ॥చం
చలాక్షీ! ఇమ్మంచుకొండనుమాసహితుండై మహేశ్వరుండొక్కనాడు
మదనక్రీడల వేడుకమైవిహరింపుచుండనపుడటకుబర్హిర్ముఖ బర్హిర్ముఖవారం
బులుకారణాంతరంబుననేతెంచినంగని సిగ్గునంబడినభవానిభవునింజూచిమ
హాత్మా! స్త్రీలకుఁబురుషరాహిత్యంబగువివిక్తప్రదేశంబవశ్యకర్తవ్యంబు
గాననియ్యంతవనంబునకుమన్నామంబువెట్టి నీకునునందికేశ్వరగణేశ్వర
కుమారకునిందక్క నిచటికెఱుగుదెంచినతక్కపురుషులకు స్త్రీత్వంబుపొ
సంగులాగునవరంబొసంగవే! యనినశంకరుండట్లకాయనివరంబొసంగెఁద
త్కారణంబుననాడకుమగవారరిగిననాడువారగుదురు గాననాకుంబోరా
మిసిద్ధంబయ్యె నీవెట్టకేనియునయ్యిలునందులకుంజేర్తువయేని నతండాడు

రూపంబునొంది దానంజేసిమనమునిర్భయులమైనిజనికేతనంబున నిలిచిసు
ఖంబుండవచ్చునని బోధించుటయు॥ ఉ॥ యక్షిణితత్క్షణంబమృగియై యిళ
భూపసమీపభూమికిన్ । యక్షునివీడుకొంచుఁజనెనయ్యెడనయ్యెడయుం
డుదానిఁదా । శిక్షణసేసిమెచ్చి మృగయేచ్ఛగమింపఁ దలంచియా
జ్ఞయీ । దక్షమహాహయంబు నొకదానిని సాదియొకండు దెచ్చెగా॥
వ॥ తెచ్చియెదురనిల్పినంజూచివాజిపక్కరపల్లంబులోని యలంకారంబుల
నలంకరించుటకుమెచ్చి గంధవాహబాంధవంబగు నమ్మహాసైంధవంబున ధి
ష్ఠించి యక్కుహానాకురంగివెంటంబడుటయు॥ చ॥ అదియునుమావనా
యనమునల్లఁగఁబట్టియు మెల్లమెల్లనం। గదలుచుఁ జేనికన్గవకుఁగన్బడుచుంగ
నుచచ్చటచ్చటం। మెదలకనిల్చియుందృణముమేయుచు నిక్కచెవుల్నిగుడ్చు
చున్। బెదరుచుఁబారుచున్దొరనువింతగఁజేర్చెనుమావనంబొగిన్॥ చ॥ తె
లిసివనప్రవేశమునుదిగ్గునగ్గజగామికామరూ । పలలితదివ్యవామయయిప
జ్జఁదనర్చునశోకశాఖనిం। పలరగనూతగాఁగొనిహయస్థితుఁడైమృగిఁజూచు
భూమిరా। ట్తిలకముఁజూచినవ్వుచుమదింగరువంబెసలారనిట్లనన్॥ సీ॥ ఓ
సి!యిళా!యేమెయుగ్మలివయ్యుఁబురుషవేషమునహయారూఢవగుచు। నో
టయింతయులేకనొంటిఁజరించెద వెటకేగెదవునీవదేమొచూచు! చంటి తె
ల్పవెనాగనోసి! యిళాయేమెయనునాడుపిల్చునకతఁడుగనలి। హుమ్మనిగ
ర్జనమొనరించుచునుధనువెక్కిడికుటిలంపుదృష్టిఁజూచె॥ నదియుజడియకన
రపతినరసియోసి!యేమెఃయాగ్రహపడియెదవిట్లునాడు । వలననేరమియే
మయ్యెఁజెలివిగావె! నిన్నునీవెఱుంగకగునెనన్నుదూర॥వ॥ ఇంతులమిన్నా!
యింతకన్నులండెఱచిభవదంగపరిశీలనంబుఁజేసి మఱినన్నునుఁ నంతదనుకం
గొంతశాంతింపుమని పలికినవినియులికిపడి, యతండాపాదమస్తకంబుగాఁ
దనయంగంబులనవలోకించి లోలలోచనయగుటకుంజాలినొంది "యేలః
నాకీకర్మంబుప్రాప్తమయ్యె ననియంతరంగంబుననిట్లనిచింతించె॥సీ॥ నాకీర్తి
యిప్పుడునవ్వులపాలయ్యెనాప్రతాపంబోష్టవటునఘుండె । నాఖడ్గవిభవ
మంతయుఁజడగట్టెనాసత్త్వమ్రుభుతమహాస్యసరణిఁజేరె । నాకువలయశోభన
యనంబులనుఁపడెనాగభీరతయెల్లనాభిదూరె । నాధనుఃప్రాజ్ఞతనలిగిక
న్బ్రమలంబెనాగొప్పతోమ్మెక్కియోగులాడె॥ నాసువర్ణసమృద్ధియంత
యుతనుత్వ। మండెఁబోమత్పురార్జితమైనయట్టి । పౌరుషముచెడిస్త్రీత్వం
బువచ్చెనాకుఁ। గటకటా?స్వామి!యిదియేమికర్మమొకో॥ వ॥ అనిమతి

యును॥ సీ॥ మృగయావిహారార్థమగు సేనలనుఁగూడి పనులకు నే నేల? వచ్చి
నాఁడ। వచ్చి వెంటనబోక వారలఁ బొమ్మని యొంటిమై యే నేలనుండినాఁడ। నుం
డియుండందులనుండు వింతలఁ జూడక మ్మంచుమల కేలనఱిగినాఁడ। నఱిగియూ
రకయుండక య్యాశ్రమిలుఁజేరి విడక భృత్యుల నేల మడిపినాఁడ॥ మడిపి విశ్రాం
తినొందకె మాయలేడి। యొకదుకన్గవఁబడు నంతి వెంటఁ డసి పట్ట। వలచి వెంబడి
యిట కేల వచ్చినాఁడ। గౌరీప్రియుండిసఁ గొడవలు కూడరావె। గీ॥ ఇంతకు
ను బ్రహ్మాయి కాకరణాంతరము న। నింతిమగుమని నాకు లిఖించెనుదుట। వ
చ్చునది రాకమాన దెవ్వారికైన। దైవవశమునకొకయసాధ్యంబుగలదె॥ వ॥
అనివిచారించుచు నొక్కసిముషంబిషన్మాత్ర వైరాగ్యంబు వహించి యాత్మఁ గం
బయక్షిణి యక్షిణీవిద్యాతిదక్షయై పరోక్షంబున బ్రత్యక్షంబైన యక్షపత్నిం
జూచి యిట్లనియె॥ క॥ ఎవ్వతెవు నీవు జవ్వని। యివ్వని నొంటిఁ జరియించెదిటు
లోటయులే। కెవ్విధి నాకీ స్త్రీత్వం। బవ్వా! లభియించెఁ దెల్పుమాదయతోడన్॥
వ॥ అనిన నయ్యక్షిణి యిట్లనియె- నో రాజపురందరా! ఏతన్మహారాహార్య
గుహాగేహంబున శ్రీమంతుండు యక్షాధినాథుండు సుమన్యుండను వాఁడు నిత్యం
బు నివాసంబుండు నేనతనికి కిల్లాలనై మెలంగుదు మన్నామధేయంబు శమియని
చెప్ప నొప్పు మేమిద్దరముల్లాసంబు వెళ్ళి విడిఁ యనిచ్ఛా మృగరూపధారులమై
యిమ్మంచుకొండ విలాసక్రీడల విహరించుచున్న యెడల నిశ్చలాకంబగు మద్గు
హా గృహంబు భవదపహృతంబగు టెఱిఁగి బెగడి నా మగఁడు దుగనికనుకనిను
వెడలింప భటుల నంపి చంపఁ గొని చేయునది యెద్ది యుందోచక దిట్ట చెడి యట్టె
డ చెట్టు పుట్టలం బట్టియయ్యెడ విదుఃఖ సంతప్తుఁడై నన్నుం బురస్కరించుకొని
పోవుచుఁ గార్యంబెఱుంగించిన నేను నాఖేటఖేలనాసక్తచిత్తుఁడవగు నిన్నువం
చించందలంచి మృగినై మచ్ఛాంబరీవిద్యాపాటవంబున నియ్యుమావనంబున
కునిన్నుఁ దోడి తెచ్చితి నిచ్చట మహేశ్వరవరశాసనంబున వచ్చు పురుషులకు
స్త్రీత్వంబు వచ్చు దానం జేసి నీవు మగతనంబు వాసిమగువవైతి విదిపురాకృతం
బు దీనికి విగవం బనిలేదు మగుమని వెండియు॥ చ॥ మతిచెడ వేట గావయితిమా
నినినం జెడఁగించనొందుటల్। గతజలసేతుబంధనము గాయనినిమ్ము శమూని
యొకర్నిం। బతిగ వరింపుమీ? యనుచుఁ బల్కనిలుందును దైన్యమాస్యమం। ద
తులిత మాటఁ జూపి మగువా! ననుఁ బ్రోవభరంబు నీదచూ॥ వ॥ అనుటయు॥
క॥ నృపవర స్త్రీత్వము నొందితి। విపుడిఁక ఁబుం స్త్వంబు నొందవిది గావున నేఁ।
గృప గదురనీకుఁ జెలులకు। నుపయోగపువిద్య లెల్ల నుపదేశింతున్॥ వ॥ అని

యొడంబరచి సంగీతసాహిత్యాదులగు స్త్రీవిద్యలఁ బ్రావీణ్యంబు గలిగించినఁ
జెలంగుచు నిలుండె ట్లనియె॥ మ॥ పురుషత్వంబు లభింపదంటివిస రెపోనీ విచా
రించిన। స్మరలంగార్యము గూడ వచ్చునె యికం బై చేయు కృత్యంబు నీవరయం
గా నగు నేమి చేతు? సేవనింబ్రాణేశ్వరుం గావరిం తురహింబలికి సతీ! కృపా
త్మవగుచున్ దుఃఖార్తు నన్బ్రోవవే॥ చ॥ అనినఁ గృపాంతరంగితమనోంబుజయై
శమియిట్లు పల్కని। వ్వనమునకింత దూరమునఁ బ్రాగ్దిశ నాశ్రమమొండుగ
ల్గునం। దునహిమధామసూనుఁడు బుధుండు నివాసము చేయుచుండు నా। త
డు గురుఁ జూడ నీడఁజను దారిన డాఱుచునుండు నిత్యమున్॥ శా॥ ఆలోనాతని
దర్శనంబొనరఁ జేయం జాలి ప్రార్థించినన్। లోలాక్షీ! భవదర్థసిద్ధియగు నీ
లోమత్తతం బాసిత। తాకాలంబుం గను పట్టియుండు మనియంతర్థానమైయ
క్షుని। ల్లాలాత్మేరుఁ గూడి నైజదరిసౌఖ్యంబుం దెసిర్భతిమై॥ వ॥ అచట నిళసై
న్యంబెల్ల దైన్యంబునం గొంత దనుక గాచియుండి రాకయున్న భూపాగమ
నంబు పై నిరాకం బెట్టుకొని రాజపత్నులతో నిజపురంబునకుం బోయిరంతని
చట నిలుండు నిలయును నెలంతయై యవ్వనంబునం గ్రుమ్మరుచు, గమ్మతావు
లకు సొక్కుచుఁ గొమ్మలపూలుగోయుచు ముమ్మరమ్మగు పికస్వరమ్ములకు
సొమ్మసిలుచుఁ, గమ్మవిల్తుని యమ్ముల వలెనున్న నలకొదుకయగు దారి నిల్చి రాళ్ళ
గఱపి యేళ్ళుగాఁ బంచమస్వరంబునం బాడుచుండ బుధుండు నలుగు దెంచి
కాంచి మోహించి తదుదంతంబంతయుం గ్రహించి కార్యం బెఱుగించి భా
ర్యగా గ్రహించి మించిన వేడ్కనిజోటజంబున కమ్మించు బోడిం గొంచు నిర్గ
మించి క్రీడించుచు సుఖించె- నద్దేవియును హావభావవిశేషంబుల నతని రతులం
దేల్చుచుఁ బెక్కేడులొక్కనాడు గా వెళ్ళఁబుచ్చె నంతనొక్కనాఁడు రాహి
ణేయుండు సంతోషితస్వాంతుండై యక్కాంతం గని యిట్లనియె॥ మ॥ అతి
వా! రేపును మాపు నీదు పరిచర్యం జాల సౌఖ్యంబు జెం। దితి నిచ్చం గడు మెచ్చు
వచ్చెఁ బ్రియమర్థిం దెల్పుమేఁ దీర్తునా। నతిమోదంబున నామె పుత్రు నిడుసా
మ్యా! యంచుఁ బ్రార్థించెఁ బ్రార్థితుఁడై యట్లగుఁగాత మంచతఁడతిప్రేమా
స్పదుండయ్యెఁ గా॥ వ॥ అంతం గొంత కాలంబునకు॥ క॥ కలువలరాకొమ
రునితో। నలరులవిలుకాని పోరులందునఁ గడునిం। పుల మెలఁగెడు నయ్యేళకున్।
సలలితముగఁ జూలునిలిచె సజ్జనులెన్నన్। క॥ చెలికత్తెలలరఁ జెలియగ। నెల
మసవెన్నెనసొగసుని గనిగ వాడమెం। బలుకులకలకల ముడి గెఁబ్రబలముగ వే
విళ్ళు నరుచి బడలిక లొదవన్॥ గీ॥ కలిమిగలిగిన నెచ్చెలికట్టికుచములు। మధ్య

నుండియు లేనట్టి మధ్యముఁ డపుడు। ప్రబలెధనికులనిర్వారఁబట్టికరుణ। వడసిచను
వీదజగమునఁ బ్రబలుఁటలు దే॥ చ॥ ననుగని నెమ్మొగంబునఘనం బెదురించు లే
కాక నాకుమాఁ! రోఁగనియెడఁజక్రవాకములఁబోలి చెడు।గోడలటంచు నెమ్మొ
చే। యువోగురుఁడంచు సౌమ్యుఁడుకుచోన్నతిఁబాపియుఁబమ్మ చేతఁగా। వని
తెలుపంగముద్రయుడినట్లగుఁ బూదుకనైల్యము త్తరిక॥ గీ॥ భూమిభుజుఁడగు
శిశువులోఁబొసఁగునతని। యాకలికిఁబోలెమను మెక్కఁగాక పంచ। భక్ష్యప
రమాన్నములునింటఁబరగునపుడు । మన్నుమెసవంగనేటికయ్యాన్నుమిన్న॥
సీ॥ నలుపాఱెఁజను మొనల్చె లికిఁబు త్తడిమలతలల పై మొగులెక్కి నిలిచెననగ।
వెలవెలబాఱె మోములివేణికల నెలఁబఱుచనిశరదబ్దములికెననఁగ। నారుబొడ్డె
ర్పడె నారికినల్లచీమలచాలు బారియక్కై వెలసెననఁగ । జడనొందె స్వరగతుల్
సతికిమందరమునన డుపింపఁబలుకుజంత్రంబనంగ॥ నతివకున్నతస్థలగమ్యం
బులయ్యె। బడతితరగలనగు తరులకుఁడుపుఁ జేరె । నలరు వేణికిమను మెక్క
నాసహెచ్చె । నెలతుకకు నాఁడు నాటికి నెలలు నిండె॥ అంతట॥ క॥ మునివ
రులెల్లరు సంతస।మునమునుఁగఁగ సూర్యచంద్రముఖ్యగ్రహముల్ । దనరిన నె
లవులనిలిచిన। ఘనశుభలగ్నంబునందుఁగ నెనిళి సుతునిక్॥ వ॥ అయ్యవసరం
బున భేరీమృదంగాదివాద్య ఘోషంబులు నెలంగ నింపునందనుండమందానం
దుండై జాతకర్మాదిసత్క్రియలొనరించుచుండ హరిహర పురందరాదిబృం
దారకబృందంబులఱుగుదెంచి పుట్టతోనంబురూరవంబు గావించెగాన నాశి
శువునకుఁ బురూరవుండని నామకరణంబు వాయించి చంద్రవంశవర్ధనుండై
యికుర్కుమారుండు రాజలోకంబునంగండు మిగిలి నిఖిలవేలావలయి తవసు
మతీచక్రంబేకచక్రంబుగాన వక్రవిక్రమంబునఁ ననేకపశేయనంబులు హాయి
గధరంబాలించునని దీవించిచనిరంత నబ్బాలుండును బ్రతిదినప్రవర్ధమా
నుండై వేదశాస్త్రాదివివిధవిద్యావిశారదుండగుచుఁ దల్లిదండ్రులకు గడుగౌర
వంబుగానుండ శోడశాబ్దంబులుగడిచెనప్పుడొక నాఁడు॥ క॥ ఒకమూలనై
లముసుగిడి। వికృతంబుగఁ గూరుచుండి విడుచుచు నశ్రూ । దకమెక్కి మెక్కి
యేడ్చుచు। గకవికనైయున్న జననిఁ గని తనయుఁడనుక్॥ శా॥ తల్లీ! మొల్లవి
ధంబులన్నమత చేతంబ్రోచిరక్షించుచు । బాల్యభ్యంబులభింపఁబుత్రుఁడధిక
ప్రావీణ్యముం దాల్చినీ । కెల్లప్డున్వశోఁడైచనంగొఁ ఱతయుందేలేకయుండంగ
నీ। యుల్లంబింత తపింపనేల? గతమేమో నాకు వాలియవే॥ చ॥ అనవినితల్లి
యిట్లనియె నాత్మజ! సత్యమ నాథుఁడట్టిడే। నినుమఱిజెప్ప నేటికిగణింపభావ

త్కృతచింతయింతయుం। గననెపుడెందునన్వెలితిగల్గదుగానిపురాకృతాధి
కిక్। వనరఁగవచ్చెడింగొడుక! నావెత లేమని నీకుఁ దెల్పుదుక్॥ కం॥ అను
డతఁడిట్లను నమ్మా! వినఁదగియెదువాఁడనేనివినుపింపఁగదే। వినినాకుఁజేయఁ
దగియుం। డనఁజేయుంబూచువాఁడనిజమిదిజననీ॥ చ॥ అనియెడునందనుంగని
యిళాంగనగోప్యరహస్యవృత్తమై । ననువినుపింపఁగావలసెనా వినినీపద
మాసతల్లి! యె । వ్వనికెఱుగింపనీకొడుకువారలనీరలబోలివెట్టివా । డన
కరహస్యమాపఁగలఁడా? యనకల్లది తెల్పఁదల్పవే॥ వ॥ అనిననిళయింతసం
తసించినిజోదంతంబాద్యంతంబెఱుఁగించికుమారా! పురాకృతకర్మంబున
నాకిట్టియాఁడురూపంబుప్రాప్తంబయ్యెననిమిక్కిలియుంబొక్కుచున్నకన్న
తల్లింగని తనయుండిట్లనియె॥ సీ॥ జనయిత్రి! నేనేమిరొమునరింతునేమిటఁ
దృప్తిగల్గునోనీకుఁ దెలుపుమిప్పుడు । అనవుడు నిళనందనునిదిక్కు మొగమైవ
చించుఁబుంస్త్వముఁబొందిచెలులఁగలసి । పునుపటిక్షలకునునీకు రాజ్యాభి
షేకంబుసలిపివిశేషముహిమ । నశ్వమేధాదికయజ్ఞక్రియాకాండములుదీర్చిబ
హుదానములనొనర్చి॥ తపముగావించిముక్తికాంతనుగ్రహించి । తనరు
చుంటకునిచ్చవచ్చెనుకుమార । సలుపఁదల తేనినీచేతసఫలమగున । నంబు
రూరవుఁడిట్లనియంబకనియె॥ మ॥ జననీ! నాకునుపాయముం దెలుపుపుం
స్త్వంబెట్లుసింజెంమనే । నొనరింపందగునట్టిదెద్ది? తపమో? యోగం
బొ? భూదేవతా । ర్చనమో? యేమొ? వచించునట్టులరచించంబూచె
దన్నాఁశ్రదుక్ । వినికౌతూహలమంచినందనునకబ్బింబోష్టి యిట్లంచనుక్॥
క॥ అబ్బి! మొక్కఁజనుమీ । యబ్బయగుబుధుండు సర్వమాత్మనెఱుం
గుం। గొబ్బునహితోపదేశం । బబ్బరముగఁజేయుననిననైళుండంతక్॥
క॥ గురువరపరిసరధరణికిఁ । గగమెఱుదుగనఱిగిమెఱిగిక్రమవచనముల్।
పరిపరివిధముఁలఁగ్రాలఁగఁ। జెరలనిజజననీభరంబుదెలుపుడునతఁడుక్॥గీ॥వత్స!
స్త్రీత్వమునుమామహేశ్వరులవలనఁ । గలిగెఁగావునవమ్మహాత్ములను వేడఁ।
జనుముమీజననికిఁదత్ప్రసాదమునను । పుంస్త్వముబ్బెడుమరినొంటఁబొస
గఁబడదు॥ వ॥ అనినఁబురూరవుండు వెండియు॥ చ॥ పటుతరయోగనిష్ఠల
నుపాసననో? వరతీర్థసేవనో? । యెటువలెఁబార్వతీశ్వరులనీక్షణఁ జేసె
దనేను తెల్పవే। తెటుకునవాపుడుంబుధుఁడు దారతఁబలుకుఁగుమార! గౌ
తమీ । తటమునగౌరిఁగూడుకసదాశివుఁడుం డెడుఁబోయివేడుమా॥ వ॥ అని
పలికినజనకుని పలుకులకుంగలుకుచు నప్పురూరవుండు మాతృపుంస్త్వంబ

భిలషించి జపించువాఁడై మాతాపితృలతోఁ ద్రైలోక్యపావనియగు గోదావరికిహిమగిరిపాదమార్గంబున నిర్గమించిన యనంతరంబమ్మువ్వురు నఘమర్షణావగాహనస్నానాదికంబొనరించి పరిశుద్ధులై జగదీశ్వరులగు నయ్యుమామహేశ్వరుల నిట్లని ప్రార్థించి రందు ముందు సౌమ్యహృదయుండగు సౌమ్యుండు॥ చ॥ నిరుపమ మేఘవాహనమణీస్ఫటికాశితశుభ్రకాంతిసుం । దరతరవిగ్రహైక్యులు ఘనాఘనశోభిత కేశపాశుల । క్షురతరుణాబ్జభూషులు జగత్ప్రతిపాలనదక్షులక్షయు । ల్పరమదయాసమగ్రులగువారల నేశరణంబు వేఁడెదన్॥ వ॥ అంతటసిళ యిట్లనియె॥ చ॥ తనరిన కూర్మి పేర్మిఁ దలిదండ్రులకై వడి ముజ్జగంబుల । న్మనుపుచు నీరొడళ్ళొకడ నన్విడకొప్పు పురాణదంపతుల్ । ఘనులు శివాహ్వయుల్ నెనరు గల్గి ననున్ వనితాత్వశోకసం । జనితమహాధిపీడితన సాధువుఁ బ్రోవఁ బ్రసన్నులయ్యెడున్॥ వ॥ పిమ్మటఁ బితృవాక్యానుసారంబుగాఁ బురూరవుండిట్లని ప్రార్థించె॥ చ॥ వరకమలోరుచారుకరభాసితులుత్తరగోమృగేంద్రబం । ధురతురగాంచితుల్ రతిమనోహరభూతవిరాజమూర్తుల । క్షురులుసుకుండలీస్ఫురితకర్ణులు పూర్ణులు నైన పార్వతీ । శ్వరులు ముదంబుఁ గావఁ గృపామతి నాకుఁ బ్రసన్నులయ్యెడున్॥ వ॥ అని ప్రార్థించుచుండు నంతలోనం బొడసూపి భవానిభవుననుమతంబున వారికిట్లనియె॥ క॥ కృతకృత్యులై తిరిరిట । మతిమెచ్చితి వరములిత్తు మసలక చెపుడా । కృతులార! యనఁ బురూరవు । డతిభక్తిని వేడెనిట్లు ప్రాంజలియగుచున్॥ శా॥ అమ్మా నీ! జగతీశ్వరుండగు నిళుండజ్ఞానముం జేసినా । డమ్మాయామృగిమాయఁ జిక్కిభవదాక్షాయణ్యముం జేరుడు । న్వమ్మెప్పుం స్త్వము స్త్రీత్వముల్ముకొనెదానంగుందునమ్మానికీ । వమ్మా యెప్పటిపుంస్త్వమాత్మనతభక్తైకార్థసంధాయనీ!॥ వ॥ అనినంగరుణాంతరంగితాంతరంగయై సర్వమంగళగంగాధరున పాంగంబులం గనియనుమతివడసి మస్తకవిన్యస్తహస్తుండై యెదురనిలువంబడిన పురూరవునకిట్లనియె॥ మత్తకోకిల॥ ఓపురూరవ! పావునా నృపనోపికల్గ దురంగనీ । పాపనాశనియైన గౌతమివారిధారలమీరలీ । ప్రాపునందభిషేకమున్నలుసంగనిప్పటిస్త్రీత్వముం । బాపి యెప్పటిపుంస్త్వమీఁగలవారుగాఁగలరెన్నఁగన్॥ క॥ అనియానతియిడి కాత్యా । యనితనపతితో యథేచ్ఛనంతర్ధానం । బునఁ బొందెనంత సంతస । మున మువ్వురుఁ జేలుమదులఁ బొనరిరిముగురున్॥ గీ॥ బుధపురూరవులప్పుడప్పొలఁతిసచట । నొక్కభద్రపీఠంబుపైనునిచి గాంగ । జీవనములఁ బుంస్త్వ

మునకై పావమాన । ములుపఠించుచు నభిషేకమును ఘటించి॥ వ॥ అత్యంతభక్తి తాత్పర్యంబున నం బరమేశుం బ్రార్థించుచున్న యవసరంబున నిళాంగంబు వలనం బ్రవహించు నయ్యభిషిక్తోదకధారలతోడం గూడ యక్షిణ్యపార్జితస్త్రీ తగీతలావణ్యంబులు మూడునుం దిగజారి ప్రవడమింబడి మూడేరులై గౌతమీసంగమంబునొందె. ఇళయునుం బరమేశ్వరానుగ్రహంబున వేషధారియుం బలేఁగుచక చాదిస్త్రీచిహ్నంబులం దొలంగి పురుషచిహ్నంబులం బడసియిళుండను నామధేయంబుతోఁ బ్రకాశించుచుండెనని వెండియు నుమెండుకొను పరమాశ్చర్యంబున నందనుం గని శతానందుం డిట్లనియె॥ చ॥ తనసతియంచు సౌమ్యుఁడునుఁ దల్లియటంచుఁ బురూరవుండు నె । మ్మనమున లవావివక్తలమానుగమున్నచరింతురప్పుడే । మనుకొనుచుందురో? వరుసలన్నియు నెట్లగునో? యిళుండు నే । మనమునను డెనో? కదకుమార! యెఱుంగుదె యిట్టి చోద్యముల్॥ గీ॥ అలపురూరవుఁడు బుధుండు నిలుసతిఁగని । తల్లి పెండ్లాము నేమనఁ జెల్లుననుచుఁ । బత్నిపత్నినాకేమికావచ్చుననుచుఁ । గలఁగుచుందురులోనా మెకలతగొనదె॥ వ॥ అదియటుండనిమ్మవలివృత్తాంతంబు వినుమని యనంతరంబ॥ చ॥ ఇళుఁడు బుధాత్మజుల్గొలువ నిచ్చట నచ్చట దండకాటవి । న్మెలఁగుచుఁ దాను వీటికొకసిందగు వేగులవానిఁ బుచ్చిమం । త్రులఁ జతురంగసేనలఁ దనూజులఁ బత్నుల నెయ్యురస్వశి । ష్టులధనపాలురం బుధులఁ జుట్టములం బిలుపించె నాడకున్॥ మ॥ పిలువం బంచి విశేషదక్షిణల సంప్రీతింధరిత్రీసభ । స్థ్సలముల్ మ్రోయఁగనశ్వమేధమఖమాతండాడనం హాశ్చయ। సకలనార్థం బొనరించిపూతుడగుచున్ స్వసాఖ్యనకొ్కనరుం। గలుగంజేసియనంతవైభవమునం గాటంబు దీపించెఁగా॥ వ॥ అనంతరంబమ్మహీపురందరుండు వివిధవాహినీ పరివృతుండై నిజనగరంబునకు నిర్గమించి యీత్యుపద్రవరాహిత్యంబుగాఁ బూజ్య సామ్రాజ్యం బేలుచు సతీసుతహితసహితంబుగా సుఖంబనుభవించుచుండెనంతఁ గొంతకాలంబు జరిగినయప్పుడు॥ గీ॥ ఇళుఁడు పూర్వజులై యునకులగులైన । సుతులకుత్తరజాతుఁడైన సోమవంశ । వర్ధనుండగునై ళునకర్థమర్థ । మవని రాజ్యంబొసంగి తా యతులఁగలసె॥ క॥ ఇలదత్తంబగు రాజ్యము । సలలిత ముగ బుధునిఁ గూడి సాకుచునైళుం । డిలనెలకొల్ల మెదుగించి ప్ర । బలుఁడై బుధులెన్నఁ జక్రవర్తి యునయ్యెన్॥ సీ॥ ఎచటనిలాదులు మేశులఁ గొలిచిరో యెటవారు పొల్చి యభీష్టమిడిరొ । యెటదుల్లిలావణ్యనృత్తగీతాదులు నదులయ్యెఁ గౌతమీనదిఁ గలి

సేనా । యీరెండుతటములనై శివశిష్టశివరన్నత్తగితసౌభాగ్యసౌమ్యా।
ముఖ్యములన్పదివేలుపుణ్యతీర్థములయ్యెనన్నిటందఁగాఁబూర్ణుఁడగుచుశివుఁడు॥ గీ॥
అచటసలిపినస్నానదానాదికంబు । సర్వమఖఫలదంబగుసంయమీంద్ర! యి
క్కథనువిన్నవారికభీష్టసిద్ధి । పుత్రపౌత్రాభివృద్ధియుఁబుణ్యమగును॥ క॥ ఇది
యయిళాతీర్థకథా । విధమనియెఱుగింపఁబ్రీతివినితనరెడునా । రదమునికి
జక్రతీర్థము । తదనంతరసీమఁబరగుఁదత్కథవినుమా॥ వ॥ అనిపరమేష్ఠిగు
రుతరదురితలతాలవిత్రంబగు చక్రతీర్థవృత్తాంతంబిట్లనిచెప్పందొడంగె॥

చక్రతీర్థవృత్తాంతము.

చ॥ తొలుతమురాసురాత్మజుఁడుదోర్బలశాలిసురాంతకుండునాఁ।
జెలఁగెడురక్కసుండొకఁడుచిన్నతనంబుననందండ్రిఁజంపెనీ । తులువయిటం
చునీర్ష్యహరితోఁగలహించి జయించుశక్తిమైఁ । గలుగమిఁబూర్వవైరము
నికంగడతేర్చునుపాయమెద్దియో॥ వ॥ అనివిచారించుచు॥ ఉ॥ ఎయ్యదిచె
య్యరానిపనులెయ్యదిపొందఁగరానికోరుకౌలె । య్యెయ్యదిదాటరానిగిరులె
య్యదియీదఁగరానియేఱులె । య్యెయ్యదిమెల్లఁగన్నఁజనుచంతటిలోసరవే
ర్పవచ్చుసాం ॥ బయ్యకృపారసంబొదవునట్టితపంబొనరించువారికిన్॥ సీ॥ త
నకొత్తుఁడనకనెత్తినిఁగేలిడఁగబూఁజెయుగువరంబిడఁడెభస్మాసురునకు । ను
డిగంబుసేయుచువిడక మోసలఁగాతుననివరమిడఁడే బాణాసురునకు । లీల
మైజగమేర్చుపశిలాహలముఁగ్రోలియభయంబిడండెసురాసురులకుఁ । గని
కరమెట్టిదోకానికాదనకతాసామేనొసంగఁడేహైమవతికి॥ మరియునెందరి
కెన్నియేవరములిడఁడె । యమ్మహాత్ముఁడుపరమదయాసమగ్రుఁ । డఖిల
నతభక్తలోకసురావనీజ । మతనివేడిపొందగరానియదియుఁగలదె॥ క॥ అని
కృతనిశ్చయుఁడైయ। ద్దనుజుఁడునిజరాజ్యభరముతనయుభుజాగ్రంబునఁబె
ట్టిహరుఁడుదనియఁగ। ఘనతపమొనరింపఁజనియెగౌతమికడకున్॥ వ॥ చని
యందఘమర్షణావగాహనస్నానం బొనరించిసంధ్యాద్యనుష్ఠానంబులునిర్వ
ర్తించి తత్తీరంబునభూమాఘాతశుద్ధిపూర్వకంబుగా నొక్కభూతేశ్వరలింగ
ప్రతిష్ఠఁగావించి, తత్పరిసరప్రదేశంబునఁ జతురాశాగతాగ్నికుండచతు
ష్టంబులమహాజ్వాలలునిగుడఁ దన్మధ్యంబునఁగాలిపెనువ్రేలినేలనిలువంబడి
యూర్ధ్వబాహుండై ప్రభాకరబింబంబుపైనంబకంబిడి ప్రళయకాలహు
తవహునియాకారంబననేరికిం జేరిచూడరాకనిఖిలనిర్జరాపాయంబునుండై లో
కసంతాపకరంబునగునట్టిదారుణతపంబొనరించుచుండె నంతలోన॥ ఉ॥

కుమ్మరిసారెనాఁదిరిగెఁగుంభినిసప్తకులాద్రులయ్యెసము। ద్రమ్ములుగట్టదుమ్మిడి
కరంబులఁద్రిప్పెడుకుండనీరునాఁ। గొమ్మలపుల్పుపూలనఁగగొబ్బునరికోలు
తాలెహేళియుం। దమ్ములదాయయ్యుఁగతులచప్పిరిపిత్తముగొన్నవారునాన్॥
చ॥ కడిమిచరాచరాత్మకజగత్రికమల్లతపోసలంబునం । బడిబడిమం
డఃబారుడుసుపర్వప ముఖ్యసురాళితోడనే । నడరివికుంఠమందుననం
తునిపైశయనించిలచ్చితోఁ। జెడిముడినాడుచక్రధరుఁ చెంగటికింజనిమ్రొ
క్కిచకరటిక్॥ శా॥ తండ్రీ! తల్లినుఱుంగుపిల్లలవలెందత్పోషణంజేసిమే।
మాంద్రుంబిడ్డలఁగూడనేటిదను కంపాయింబ్రవర్తింతుమే । వాంద్రుడా
యులులేమినిప్పటికి నీవారెల్లప్రగ్గంగఁజా। ర్వేంద్రంబైనమహార్తివచ్చెఁగ
రుణన్వీక్షించిరక్షింపవే॥ ఉ॥ నావుడుఁజక్రిసంభ్రమము నక్కఫణిఖట్వాము
బాసిమమ్మసం। భావనసేసియేమిది ! సుపర్వతంసులుమీరు ధైర్యముం।
బోవిడనాడిదైన్యములఁ బొందివడంకెదరింతవంతమీ । కేవిధిఁబ్రాప్తమ
య్యెనెఱిగింపుడునాకు నవిస్తరంబుగన్॥ చ॥ అనవుడువేల్పులెల్లరుఁగృ
తాంజలులై "మురదైత్యసూతితండ్రినిఁ వెగటార్చివెన్నుఁడతనింగడతేర్చి
ఋణంబుఁదీర్తునే నగుచుమహాతపంబతి భయానకవృత్తినొసర్చఁ బూనె
నం । దునభువనత్రయంబునకుఁ దోడ్పడెఁగీడుమురాసురాంతకా! ॥
వ॥ అనినవినిజనార్దనుం డత్యాశ్చర్యంబభినయించుచునిట్లనియె॥ శా॥ ఏమే
మీ! సురలార ! సోకుజనకుణ్ హింసించివానంబొగి । న్నామీదంజలపట్టి
నన్నెమమపన్యక్షించియుగ్రంబుగా।నీమైఁదానుతపించునే! యనుచునేంతేఁ
గిన్కలోనూనిరం । డేమైనన్నరెపోయివానితపమే నీక్షింతుఁజకాగ్రిహాతిక్॥
వ॥ అనిపలికి సరభసంబునంబాంచజన్యసుదర్శన నందకశార్ఙ్గకౌమోదకీ
ప్రముఖదివ్యసాధనంబులు ధరియించిసమర సన్నాహసన్నద్ధుండైసురగ
రుడోరగ యక్షరాక్షసాది సకలసేనాపరివృతుండగుచు గరుడునెక్కివి
యద్గమనంబున మురాసురకుమార పరిసరధరణీతలంబునకుఁ జలంబునం
జనితలుగనికినుకఁ గ్రిందుమీదునుంగానక శంకరగతమానసుండై మానసి
కంబునందపియించు నమ్మనుష్యాసనునుపలక్షించి సమంత్రకంబుగాఁజక్రం
బవక్రవిక్రమంబునం బ్రయోగించుటయు॥ చ॥ అదియునుభూనభోంతర
మునంతయునిండెసురారిగుండియ । ల్చెదరగమండుచున్సరగఁ జెంగటి
కింజనుఁజేరభీరుఁడై । బెదరియతండుబెండువడి బెగ్గిలిహా! పరమేశ్వరా!
మదా! పదఁదొలగింపరా! యనుచుఁ బైఁబడిలింగముఁ గౌఁగలించుచున్॥

క॥ కనిభక్తవత్సలుఁడు గా। పునశ్శంకరుఁ డంతఁ బొలిచి పొనరినకరుణం। గనుఁ
గొని వెరవకు వత్సా! యనివచ్చెదు విష్ణుచక్ర మల్లన ప్రమింగెన్॥ గీ॥ క్రుంగి
తెఁ ద్రిమ్మరినిఁ బ్రోచిమించుహరుఁ। డెదురసిలఁ జాలకెల్లరు బెదరిహరిని।
నెమరనిడుకొని శివునకు నెడదసేసిరు। బొడమిని ట్లనివినుతింపఁ దొడఁగిర
పుడు। సీ॥ జయగిరీశసురేశ జయజితకినాశ జయను తత్త్రిదిలేశ జయగి
రీశ। జయజగద్భరణాశ జయకృత్తభవపాశ జయజితభవనాశ జయమ
హేశ। జయసర్వనిర్వేశ జయగౌరవరవేశ జయగుప్తలోకేశ జయహృదీ
శ। జయకలితరమేశ జయకృతబలనాశ జయగతవికాశ జయనదీశ॥ జయస
కలభూగతనిదేశ జయ। సతీశ। జయమనోజ్ఞగగనకేశ జయబుభీశ। జ
యజగద్గతహృత్కోశ జయమహేశ। జయరతీశవినాశ జయమహేశ॥ తోట
కవృత్తము॥ అపరాధసహస్రసహస్రకరా। నవిభక్తజనాన్భవదంఘ్రి
నతి। ప్రపరాన్శరణాగతవత్సలకః। కృపయోపరిపాలయ కృష్ణనుతా॥
వ॥ అనిగీర్వాణులు గీర్వాణవాణుల మెండుగఁ గొండాడుచుండ నంతలోఁ
బుండరీకాక్షుండును॥ శా॥ స్వర్ణాబ్జైకసహస్రసంఖ్య శివపూజాతంత్ర
మున్భక్తిసం। పూర్ణుండై నిగమాంత మంత్రసమితిం బొల్పొందియోంకార
సం। కీర్ణంబై పరతత్త్వమానమకముం గీర్తింపుచున్ దుస్తమో। భ్యర్ణస్త్రాధిక
బాహ్యకర్మవిముఖుండై దీక్షగావింపుచున్॥ ఉ॥ వేల్పులవేలు పత్తరినిపిష్ఠ
నిభక్తియెఱుంగఁ బూర్వసం। కల్పితమాసహస్రమునఁ గానఁగ సీయక యొ
క్కఁ తమ్మిదా। నల్పము చేసెఁ బూజలివు నప్పుడులెక్కకుఁ దక్కువైనత్రి।
తల్పుఁడెఱింగి నించుటకుఁ దామరలబ్బమి భక్తిపెంపునన్॥ కం॥ ఖరకరన
ఖరములన్వడిఁ। బరగెడుతనకన్నువెరికివా। రకపూజా। కళపాత్రమునందిడి
శం। కరునెమ్మదివేడెనపుడు కరమలరారన్, సీ॥ కన్నిడిపూజించితన్ను
వేడెడు వెన్నునకుఁ బ్రసన్నుండై పినాకపాణి। యర్చసేకోనసహస్రపత్త్ర
సహస్రమెదినించె నావైష్ణవేక్షణంబ। చక్రార్థియైనట్టు చక్రకిఁ జక్రంబు
గారవించి యొసంగికన్నుదియుఁగ। దనరారునట్టుల దయఁజూచెనపుడు వే
ల్పులపిండు దేవరఁ బొగడిపొగడె॥ నిజనివాసంబునకుఁ బోయె నేనుహరియు।
శివునిశివగంగఁ బ్రస్తుతుల్సేయుచుండ। నల్లపరమేశ్వరుఁడు కృపాయత్తుఁడ
గుచు। నభయహస్తంబొసంగి మమ్మాదరించె॥ వ॥ అనంతరంబయ్యంత
కాంతకుండు భయకంపితాంతరంగుండయ్యెను మురాంతకాంతకంబున
కై చింతించు నరాంతకు ననంత దయాంతరంగుండై చెంతకుఁ జేరంజీరికరం

బున శిరంబు వ్రణుచు నిట్లనియె; కుమారా! నిస్సారంబగు నీసంసారంబు
జంఝావాతోద్ధూతదీపికాప్రకారంబయి క్షణక్షణభంగురాయమానంబ
గు; పుత్త్రమిత్త్రకళత్త్రాదులుగలలవంటివి; జంగమస్థావరాత్మక ప్రపంచ
జాలంబింద్రజాలంబనుచుఁ దలంచి, కామక్రోధలోభమోహమద మాత్స
ర్యాదులఁ వృద్ధిపొందించు నధమధనంబు వట్టి దంభనంబని పరిత్యజించి, పల
లమలస్వేద మేదోస్థిమస్తిష్కకఫరుధిరమూత్త్రపురీష దోషజలస్రవర్ధమా
నకుంచకచ నేత్రగాత్రయోన్యాననాధరకరచరణాది దుష్టావయవ
భూయిష్ఠులై నికృష్ఠులై మేకవన్నెపులులనందగిన మగువలవలలం జిక్కికొని
పురాకృతపుణ్యబహిష్కృతులును, గురుతరదురితభరితులును, అనంత
దుఃఖకరనరకవేదనాకరులును, పునఃపునరతినీచతరక్షేత్రజనన పాత్రు
లును, గాక, ఈషణత్రయాదితుచ్ఛసుఖంబులు మీసములమీది తేనియలని విడ
నాడి, యపారసంసారపారావార పారీణులు నాత్మజ్ఞానానంద సాంద్రు
లునై మమత్వాద్యవిద్యకు సద్యోవినాశనంబు గలిగించి, యంతరంగంబున
నద్వితీయంబును పరిచ్ఛిన్నంబును నాద్యంతంబు, సచ్చిదానందంబు, జ్యోతి
ర్మయంబును నగు బ్రహ్మతేజంబు దర్శించుచు నైకమత్యంబున నుత్కృష్ట నిష్ఠా
సమావిష్టులై పరమతపంబొనరించు మహానుభావులు జీవన్ముక్తులు మోక్ష
సామ్రాజ్యపట్టాభిషిక్తులు. పునర్భవరాహిత్యయుక్తులు వారినిస్మరియిం
చినను బాపులపాపంబులు గూపరు గావున నీవింక నజ్ఞానసాగరమగ్నుండ
వై హరిని హరియింతువను తలంపు మాని విజ్ఞానసంపన్నుండవై సర్వసముండ
వై తపంబొనరింతువ యేని నీకు జన్మరాహిత్యంబై యెన్నటికి నింబాయని
పూజ్యముక్తిసామ్రాజ్యంబు గలుగుదు నాననానందోపేతుండవు గాఁగలవు
అని యనేకవిధంబులఁ బోధించుచు నుపదేశించిన నానక్తంచరుండును బర
మజ్ఞానంబువడసి యమం దానందంబున నయ్యిందుధరునకు వందనం బాచ
రించి వినుతించుచు హరిని గలిచి గురునిబుణంబు దీర్చుకాననునజ్ఞానంబువి
డచి వైరాగ్యంబ యోగ్యంబనుచు నధీకరించి మూర్తిత్రయపూర్వకంబు
గా యథేచ్ఛం జనియెనని చెప్పి యప్పరమేష్ఠి వెండియును॥ మ॥ సమయోల్లా
సము పేర్మి నెత్తటమునం జక్రార్థియై చక్రివి। క్రమమొప్పంగనుఁ బెల్లగించి
కొలఁతల్గాకుండ గంగాధరో। త్తమపూజం బరిపూర్తిఁ జేయ శివుఁ డుద్యద్భల
ప్తితోఁ గూడఁ జ। క్రమునర్పించుటఁ జక్రనామమునఁ దీర్ఘంబాడ సార్థంబగున్
క॥ ధురీవముగఁ ద దత్తీర్థకథా। శ్రవణంబే సర్వకల్మషహారంబనుచో

దివిషన్మునివర! తత్సే! వవచింపఁగ నేల! సకలఫలదంబనుచున్॥ వ॥ మునీంద్రా! తత్తీరంబునఁ జక్రప్రదానకారణంబునఁ జక్రేశ్వర నామధేయంబున నొక్క శివలింగంబు మురాసురకుమార ప్రతిష్ఠితంబును హరిపురందరాది బృందారకసమర్చితంబునై భుక్తిముక్తిప్రదాయకంబగుచుఁ బ్రకాశిలున చటగంగాప్రవాహంబునఁ జక్రాంతికదివ్యతీర్థంబు లిప్పటికినిం గనుపట్టుఁ దత్సన్నికృష్టదక్షిణతటంబున పిప్పలతీర్థంబును దాననాశకేశ్వరునకుఁ బిప్పలేశ్వర నామంబు నుప్పతిల్లెఁ దత్కథావిధానం బెట్టిదనిన॥

పిప్పలతీర్థవృత్తాంతము.

చ॥ కలఁడు దధీచినాము నిజగత్త్రయవిశ్రుతదానకంకణో। జ్జ్వలజపమాలికాకలిత దక్షిణదోషుఁడు దోషతూలికా। వలిబహులజ్వలద్విభావసు వేషుఁడు వేషశూన్య పే। శలగుణజాలపోషిత యశఃప్రవిశేషుఁడశేషతోషుఁడై॥ వ॥ సకలజగజ్జేగీయమాన మహాతపో ధనసంపన్నుండగు నమ్మహానుభావుండు॥ ఉ॥ నామగభస్తినాం బడబనానలరాశెడు నేకపత్నిసు। శ్యామయగస్త్యనాలు చెలియల్ సహధర్మిణి గావరించి గో। దామహీనాహితాగ్ని యయి తాపసవృత్తిని గార్హస్థ్యధర్మగుం। డైమహీమాతిరేకమున నాఘటయోనియ నన్నెలంగెడున్॥ గీ॥ తత్ప్రభావగరిమ దండకాటవీస్థలులఁ జోరదుర్దైత్యదానవాళి। జాతివైరముడిగి జంతువుల్వర్తించు। గలదుసుతృణకాష్ఠజలసమృద్ధి॥ చ॥ మలయుచు నీరు మోసినవ మాసము లేగినమేత కేగినా। డిలు మతిఁ జేరలేక యొక యిట్టి నెలంతుక దండకాటవిం। బులిబొద్దరింట నీనుటయు మోదమునం బసిపిల్లఁ దల్లియై। పులిక డుపారఁ బాల్గుడుపు మూరొక్కనుచున్నె యినాకుచుంబలే॥ చ॥ ఘనమతిఁ బత్రపుష్పఫలకాండములన్ శివపూజనమ్మహా। మునియొనరించుదాక పికముల్జిగురాకుల మెల్లబోవకు। ల్మునుకుసుమంబులం దిడుగఁ బోవుశుకంబులు భీతినెట్టిపం। డ్లనుఁ గనఁబోవు హంసలు కొలంకుల నాడఁగఁబోవు తద్వనిన్॥ ఉ॥ అట్టిడనొక్కనాడు సకలాసురజిత్వరులై జగంబులం। దెట్టిడశత్రుశబ్దమును నేర్పడ రామిఁ బ్రహృష్టచిత్తులై। గట్టులగొట్టు దిట్టయొన గాగలవేలుపులెల్లరమ్మునిం। గట్టిగఁ జూచిపోఁ దలఁచి కాల్గదలించుకవచ్చిరాడకున్॥ చ॥ తన

దోషుడు=హస్తముగలవాడు॥ విభావసు=అగ్ని॥ ప్రవిశేషుడు=అతిశయముగలవాడు।
ఏకపత్ని=పతివ్రత॥ గోదా=గోదావరి॥

వనికేఁగుదెంచు సురతల్లజులం బగు దవ్వుదవ్వులం। గనిముని కుంజరుం డెదురుగాఁ జనితోడుక వచ్చి వేడుకం। దనరెడు భద్రపీఠికలఁ దార్చి సతీయుతుఁడై విధిక్రమంబున గృహకృత్యములెల్లఁ గఁ బూజలొనర్చెఁ బృథక్పృథక్తుగన్॥ క॥ పూజితులై భద్రాసన। రాజితులై యమరు నమరరాజులఁ గనియు। వ్యాజవినయమతిఁ గుశలం। బాజటి రాజడిగి యడుగ కానందమునన్॥ ఉ॥ ఎట్టితపంబు తొల్లి చను నేభవమందొనరించినానొకో మీ। యట్టి మహానుభావులమరాధ్యుల దర్శనమీయఁగల్గెనా। యట్టి వివేకహీనున కహా యిక మత్ఫలమేమి చెప్పనే। పుట్టుకొలంబుతో నిపుడు పూతుఁడనైతి భవత్పదార్చనన్॥ వ॥ అనివినయంబునం బలుకు మునిం గని మనంబుల ఘనంబు సంతసించుచుఁ గలసి మెలసి మెలంగుచు నిష్టకథానులాపంబులం బ్రొద్దుపుచ్చుచు నింద్రాదులిట్లనిరి॥ రమణకము॥ యతివర! జగములకతులితముగ గోదలతుకుచు భయకరులలయుకపు దుర్మతులగు నరులను మట్టిమఁ జెబోరిగొని మదిముదమొదవఁగ మసలుచుమా। క్షితికిఁ బుగుచునిను శితిగళులసడ పచితిర తుఁగనఁ దలచియ మిటువ। చ్చితిమొకముసు పటిచెవులనకిపుడరసినకనులనుఁదని సెడుమనముల్॥ చ॥ అనుడుఁ బ్రధికాలవేదియగు నమ్మునియిట్లను వేల్పులార! మీ। రనయము దాసునిన్ననుఁ గృతార్థుఁ జేయఁగఁ జూడవచ్చినా। రనఁదగుఁ గాని కార్యమిసుమంతయు లేక మహాత్ములూరక్కరా। రనునుడి కద్దు గాన భవదాగమనార్థమెఱుంగఁ జేయుఁడీ॥ కం॥ ఘనులారా! దాసునకీ। తనికలవడు నంతలోనఁ దబ్బిబ్బేగు। న్ననికింగో అవడు నసిమీ। రనుమానించక కడంక నానతియిడుడీ॥ గీ॥ అని దధీచి ప్రాంచించిన నలగిత్రిదశు। లసురులనుఁ దాకువారికిపుడలికగదిరె। నస్త్రశస్త్రాదిసకలాయుధాళి మోత। భరముగుట నొక్కచోఁ డాపవలసెఁ గాన॥ గీ॥ స్వర్గమర్త్యరసాతలస్థలములందు। నొకట నిప్పిమే మేమరియుండుచోట। నరుల నెవరేని నెఱిఁగిన నపహరింతు। రంత స్వల్లోకమునకుఁ గీడావహిల్లు॥ వ॥ అదిగాన సంభవదాశ్రమస్థలమునందస్మన్మహాస్త్రాళియు। న్మదనుజ్ఞం ... గతభయస్వస్థాభిలాషాధికా। స్పదచిత్తంబుల సౌఖ్యమందుదుమిటం ... మహత్వంబునం। బ్రదిదశౌరుల్ జొరరారు భద్రముగ మద్దివ్యాస్త్రముల్ ... డున్॥ చ॥ నిరుపమకీర్తిసాంద్ర! ధరణీవిబుధేంద్ర! మదస్త్రముల్నిరంతరమిటనీవు భద్రముగఁ డాచి సురారులలేక మేము రా। మరలనొసంగఁగాఁదగు సమర్థుఁడవంచుఁ దలంచి వచ్చినా। మరమరలాడకిందులకు నాజ్ఞయొసంగుము నీంద్రచంద్రమా॥ సీ॥ అనదధీచియునట్లయాగుగాత బుధులార! యింతటి

దానికై యింతనన్నుఁ । బోఁగడ నేమిటికని పోసఁగఁ బల్కుడు సంతలో నగభ
స్త్రీలోలోఁ బలికెఁ। హితబోధ సేయంగ నెంచి చెంగటి కేగి యిట్లని పల్కెఁ బ్రా
ణేశ! వినుమ । యమరాయుధములిట నమరినవని విన్న నసురులే తేకపోర పహ
రింపః వచ్చి యడుగుదు నీకున్న వారివలనఁ। బోరుపడ లేక యిచ్చిన వీరివలనఁ।
గుందుగొని వెన్క బోగొయ్యి ముందు నుయ్యి। యనెడు సామెత నిక్క మైపో
నివచ్చు॥ గీ॥ ఈరుదివియఁ బేనూడు నట్లింతయన్న। దాన సేపాః వచ్చెడు గా
ననంత్య। నిష్ఠుర ముకన్న మేలాదినిష్ఠురంబు । వినుమి మోమోటకును మోక్షు
మునకు దవ్వ॥ గీ॥ ఆకలంబులు మెక్కుచు నడవి నొక్క । గోడిగాఁ గాలవు
చ్చుకకీడు గదుర। నమ్ములిపుడీవు డాచుటకనుమతించి। కొ అవిఁదలఁ గోకికొనఁ
జూచుకొనకుసామి॥ వ॥ అనినన గ్గేస్తు గేస్తురాలికిట్లనియె॥ చ॥ వనజదళా
క్షి! నీవనిన వాక్యము నిక్కమ వేల్పులంతవా। రినునయ మొప్పనన్నడుగ నప్ప
నికప్పటికొప్పినాఁడనఁ। దునమదినిప్పుడోటు వడి దుష్కృతభీతిఁ దొలంగఁ ద్రో
చియా। ఘనులకుఁ డాపనావలను గాదని పల్కఁగనోరు వచ్చునే॥ ఉ॥ అర్థుల
కర్థముఖ్యవివిధార్థములొపిన భంగిఁ జేయకే। వ్యర్థముగాఁగఁ బోదలచి వర్ధిలు
చుండెడు మేనుఁ బెంచినన్ । సార్థక మేమి? దేహాపరమార్థముఁ జూడవలెంబ
రోపకా। రార్థమిదంశరీరమను నా శ్రుతికర్థము నీవెఱుంగవో॥ చ॥ తెలియ
గనెంతవారు నిల ద్రెళ్ళిరకాని యొకండుమిత్తికి । న్నిలమ సిబ్రాణి పొల్చుటక
నుంగొని నేమివిని యేనెఱుంగమో। చెలి! శిబిముఖ్యులన్విన మెచిత్రమెఱింగియు
నుట్టిగట్టుకు । న్యేలలొగి నూగుచుందు మని యెంచుట వెఱ్ఱితనంబు కాదకో॥
క॥ తననీడఁగడవనోదవిస। మమజునకున్మిత్తిఁ గడవ మహినోదవజుం। డనఘు
మువ్రాసిన వడువునఁ । జను సర్వము గానఁ గుందఁజను నే చెప్పుమా॥ వ॥ సతీ
తిలకమా! "జాతస్య మరణం ధ్రువం" బనుటం జేసి యుత్పన్నంబగు నీ స్థావర
జంగమాదిజీవజాలంబుల కెల్ల విపన్నంబు సిద్ధంబు గావున మనకు దివ్యాస్త్ర
రక్షణంబున హానియగునని వాపోకుమేకరణి నేని రానున్న వృద్ధిక్షయంబులు
డాగినను రాక మానవని యనేకవిధంబుల బోధించిన దెలిసి యప్పరమపతివ్ర
తాశిఖామణి యువల్లెయని వల్లభున ననుమతింబ వర్తిల్లె నయ్యవసరంబున॥ క॥
బడబాయుతుఁడై మునియెడఁ। బడియుండుడు వేల్పులస్త్రపటలముటజమం।
దిడిరొప్పఁ జెప్పవలసిన। పుడు వచ్చి గ్రహింతుమనుచుఁ బోయిరు నికికిన్॥ సీ॥
పదఁపడి తత్సతీపతులు దైవాస్త్రముఁల్ భయభక్తియుక్తులై భద్రపరచు। చుం.
డెడు నంతలో నోలి వేయేడులు సౌరమానంబునఁ జరిగె నపుడు। బడబఁగన్గొని

గుట్లుపలికె దధీచి ప్రాణేశ్వరి! సురలేగి యింతదాక । నస్త్రాళిఁగొంపోవన
యిగు దేరైరి కామైకాస్థచిత్తులై మరచిరేమొ॥ యిప్పుడికీలకము దైత్యులెఱి
గిమనకుఁ। గంటమసి బ్రామియమ్ములుగొంటకిటకు। రాగనున్నారయిటనుం
చరాదు వీని । నొండుచోఁ బూడ్తునే సతి! యుపము చెపుమ॥ వ॥ అనుటయు
నయ్యిల్లాలన పాయరక్షణార్థంబు దేవదత్తంబులగు నియ్యాయుధంబులు మన
కుఁ బ్రాణపదమ్ములుగానఁ గడుపున నైనం బెట్టుకొని బహుభద్రంబుగాఁగా
పాడవలయునని లోకోక్తిం జెప్పిన నదియ నిర్ధారణంబు సేసి మునీశ్వరుండుని
జతపః ప్రభావసామర్థ్యంబున సమంత్రప్రోక్షణంబు జేసి యస్త్రంబులు జలం
బుగావించి తేజోమయంబగు నజ్జలపానఁ బొనర్చె నంత కొంతకాలంబున
కు॥ ఉ॥ క్ర్యూరుడు వృత్రుడన్ దనుజకుంజరుఁడొక్కఁడు వుట్టి శూరతన్మారిమ
సింగినట్టులసమస్తజగచ్చయమేర్చుచుండిబ్రం। దారకకోటిపైఁ గవియఁదా
రుని రాయుధులౌట భీరులై। దారి దధీచి చెంతకు మదస్త్రములిమ్మని వేడనాతఁ
డున్। చ॥ అమరవరేణ్యులార! భవదస్త్రధనంబిటఁ డించిపోయి సౌఖ్యము
నమెలంగు చెన్నటికి నాగమనంబొనరించరైరి కా । లముకడుఁ జారెరక్కసిద
ళంబులు మిక్కిలిమీరెదానన । స్త్రములు రసంబులుగా నలిపి త్రావితినేరిక సా
ధ్యమౌ గతిన్॥ చ॥ కడుపున జీర్ణమయ్యెడు వికస్వరదాయుధజాలమెల్లనే।
వ్వడువున వచ్చు నావలన వచ్చిన నేరము సైచి దూరకే। గుడుసురలార! నావు
డుదిగుల్గొని చిత్తము తత్తరింపఁజే। ద్పడి మునినిట్లు దూరిరటవారలు నల్గురు నా
ల్గుమాటలన్॥ చ॥ మునిపతి వీవు భద్రమగుఁ బొమ్మని ప్రాణపదాస్త్రశస్త్ర
వి। త్తనికరమస్మదీయమిట దాచుక పోవుడు దోచుకేరికో । ధనమునకమ్మియ
ట్లనక ద్రావితి లాతులు పొందకుండఁగా। ననుచిటు కెకిరిసక్కెములనాడెదు
నీతపమింత యట్టిదే॥ ఉ॥ ఇంతకుఁ జాలియుండుట వనేమి విచారము వెయ్యన్నమా
త్రనే। యింతటి దానికింతనను నీగతి వేడఁగనేటికంచు మున్। స్వాంతన మాడి
దోచుకొని శస్త్రములిగ్గతినేటఁ గల్పుదే। వెంతటి కైనసాహసుడ వేమనవచ్చు
త్వదీయ వైఖరుల్॥ వ॥ అనియిట్లమ్మునితల్లజు నెల్లభంగుల జెల్లనాడియును
త్తరంబు రామి జేయునది యెద్దియుం దోచక విచారడోలాందోళితమనస్కు
లై యకుంఠితగతి వికుంఠంబునకుం బోయి వైకుంఠునకదియంతయు నెఱింగిం
చిన నతండును॥ సీ॥ అమరులారా! దధీచిమహానుభావుఁడాతని మహత్త్వం
బెన్నఁదరమె మనకు । నసురాపహృతమగునని భవదస్త్రాళిఁ గోరి లెసీరుగ సము
ద్రుండుగాన। నాగతమెఱుఁగుట నమ్ములఁ జీగెన నెమీచి త్తవృత్తుల మేరసరయ।

నమ్మానివరు నెమ్ములమ్ములై నెమ్మెన దేదీప్యమానమై తేజరిల్లు ॥ వానికోరె
మ్మపవియనఁబడుచునరుల। నణపఁదగునట్టి సాధనమై దలిర్చు। గాన శరణా
ర్తులై పోయిమానిశల్య। ములుగొనుడు దానవవృత్రుని మొత్తఁగలరు॥ వ॥ అని
బోధించిన నంబరమానందభరితులై తడయక వీడుకొని బడబాధినాథుసవిధం
బునకు మఱలనఱుదెంచి యుస్మదజ్ఞానకృతాపరాధంబు సనయించి రక్షించు
మనుచుం బ్రార్థించుచుం దనయాయావదు లెఱింగించి యిట్లని విన్నవించిరి॥ చ॥ వి
తరణలు ప్రకల్పపృథివీగుహానీ మెయిఁ బొల్చు శల్యశ। స్త్రతతులశత్రుపింజమ
తిసత్వరమాననివిందుమందుసక్। యతివర! పాపమంచు నిసుమంతయుఁ
గొంకక మేను వేడవ। చ్చితిమిటులుందుసేధువిని నీయసరోయక దానమీయ
వే॥ వ॥ అని వేడుటయు నమ్మునినెమ్మనంబున సమ్మతించియు నించుక మంద
హాసంబు గావించి గీర్వాణులారా! ప్రాణంబులు తీపని మెఱింగియు మీయ
ట్లనిస్సందేహంబు దేహంబు విడిచి శల్యంబులిమ్మని వేడువారెటనైన నుందు
రే? యని వినోదార్థ మొక్కింతవనుకం బలికి యుత్తరంబులో సంగి విన
మ్రులై దీనాలాపంబులిచ్చెడు వియచ్చరులం జూచి కరుణించి చివికిని స్తేజం
బులగు మీయాయుధంబులు శత్రుసంహారంబునకసమర్థంబులనియుఁ దేజోమ
యంబులు విశ్వకర్మనిర్మితంబులగు మదంగశల్యంబులం గాని కలుగంబోవు
వృత్రాదులం దునుముట దుర్లభంబనియుఁ దలంచి మీయస్త్రంబుల తేజంబు
ను నాశల్యంబులకతుకుదమని నీరు గావించి గ్రోలి మీమనంబు లెఱుంగనిట్లంటి
గాని దివ్యులరగు మీకై ప్రాణంబులు విడుచుటకన్న నొండెద్దియుండు నిపుడ
మస్మేదోమాంసమస్థిషట్రక్తాదులం గుడిచి కసేరుకలోనుగాఁగల శల్యంబు
లం గైకొనుండు- చానం జేసి మీరు శత్రులకజేయుటలై వృత్రాదులందును
మగలరని చెప్పి యప్పుడయోగంబున ప్రాణాది వాయునిరోధంబు గావించె
నప్పుడు ప్రాణంబు బ్రహ్మరంధ్రంబు వగిలించుకొని తన్మార్గంబున నూర్ధ్వం
బుగ నిర్గమించి పరబ్రహ్మసాయుజ్యంబు నొందె- ననంతరంబ సురలు నాద
ధీచిమృతకళేబరంబునం దలి రక్తమాంసాదులం బశువులై భక్షించి త్వష్ట్రీవ
లన నెమ్ములమ్ములు గావించుకొని వృత్రునిం గెలువఁ జనిరయ్యవసరంబున॥ చ॥
పరమపతివ్రతామణి గభస్త్యభిధాన శివార్చనారతిం। బరిసరభూమికేగి సు
మపత్రఫలాదులం గొంచుఁ దానిజే। శ్వరుఁ గనవేడ్కతోడ నుటజంబునకెప్పటి
వచ్చుచుండస। త్వరమున గాహజాపత్యగృహవాసియెదుర్కొ నెనా సెదో
ట్రిలక్॥ చ॥ వనితయు వేట మోము వడి వచ్చుచు చింగని విస్మయాత్మయై। మన

సెఱియంగ నేడ కిటుమానక పోయెదవో మహాత్మ! నా। వినియనలుందు వేలుపు
లు వేడిదధీచిశరీరశల్యము। ల్గొనిచనిరంచు వాడయి యలుగుల్చ్చైవిఁ గొల్పెసునట్లు
దెల్పఁగక్॥ వ॥ అయ్యింతియు నింతింతనరాని చింతాసాగరంబున మునిగి
హాహాకారానుగుణంబుగ నురస్తాడనంబు సేయుచు నోడలెఱుఁగక పుడమిం
బడి మూర్ఛంబటమెట్టకేలకొక్కింతవడికి సేదదేరి నాథునుద్దేశించి యిట్లని
విలపించె॥ సీ॥ హా నాథ! హా నాథ! హా జీవితేశ్వర! ననుఁ బాసిపోయితే నాక
మునకు। నేకపత్నీవ్రతమేదిన న్నాదసితగునయో మోతుకాంతను గ్రహింప।
నా బహిఃప్రాణమా! నన్విడనాడిపోనెట్లు కాళ్ళాడనోయెఱుఁగ జెప్పుము। ని
నుఁ బాసియేనొక్కనిముషమాత్రంబయిన నెమ్మెనఁ బ్రాణముల్నిలుపఁజాల॥
నీవులేనట్టి సర్వమిచ్చేల నాకు। నధిప! నీతోడిదయలోకమువును గాని। కడునకా
లమున నబలాత్కారమరణ। మావహిల్లినకతన నేనడలుచుంటి॥ కం॥ ఇలఁ
దానొకటి దలంచిన। దలచుం దైవం బొకండు దయలేదనుప। లక్కలుసిజమై
నేనెంతో। తలచిన సింతైవ్యైదైవతంత్రం బహహా॥ మ॥ అకటా పూజకుఁ
బూలు గేరశలవీయం గాఁదలం దాల్చి నే। సికటారణ్యము పోయి వచ్చుతరిలో
నేనీకుఁ బ్రాణేశ్వరా। నికృతుం దైవవిధి చావు గల్గునటులన్నిర్మించియుం డెంగ
దా। యికనేమందును వానిచైదము బునిందైకార్హముల్ చూడగక్॥ వ॥ అని
విచారించుచుఁ దనమగని మరణంబునకు సురలకారణంబని వారిదుష్కృత్యం
బులం దలంచి॥ సీ॥ చలిచీమనేనియుఁ జాంద్రోకటఁ దతిదాసకృతిబలినణఁగఁ
దొక్కించినారు। సమపరిశ్రమపడునమరాహితులకమృతము సంగకయ
పారఁ దరిమినారు। నీరేనిఁ గుడువకకారడవిఁ దపించు పరమర్షులెందరేఁ జెరిచి
నారు। ఉరకరావణముఖాసురులతోఁ గలహించి జగదుపప్లవము రాసలిపినా
రు॥ శస్త్రములుడాచఁ బ్రార్థించినను వుపడసి। తుదకలదధీచిప్రాణముల్ద్రో
డినారు। పరమదుర్మార్గులతిపాపపరులు వీరు। వీరలనుపేక్ష సేయుట మేరగా
దు॥ వ॥ అనియివ్విధంబున నవ్వేలుపులచేతకుఁ జేతో వీధిం దరంబుగా నిచిం
తాభరంబునం బొక్కుచు నక్కలికియలుకంగొని చలంబున జలంబులు దోయి
లించుకొని సురబలంబులనెల్ల నొక్కుమ్మడి భస్మసాత్కృతులం జేతునని శపిం
పదలంచియున్నయెడ నన్నిటి పాపందు శాపకారణంబు నిరర్థకంబుడుగుము
డుగుమెట్టి చోనైనం బుట్టినదిగిట్టకపోదు మహానుభావుండగు దధీచిమహాత్మా
ని దేవతార్థంబు మేను విడిచి యపారసంసారపారావారంబు త్తరించియుత్త
రిస్వర్గంబునకు నిర్గమించె నందులకై జాలిఁబడనేల? బాలా? యురక సురల

యసురుగొని యసురుసురనిపించకుమని యుపదేశించిన నుపశమించి మించు బోడియప్పుడు గర్భవతి గాన గర్భంబుననున్న యర్భకుని జఠరనఖరంబులం జించి వెడలించి కరంబులం దుంచుకొని గంగకును భూమికిని, నాశ్రమవనస్పత్యోషధులకును మ్రొక్కి మీరెల్లప్పుడు మాతృపితాదిబంధుహీనుని శిశువుం బోషించి రక్షింతురు గాత మని రావులకడం బెట్టి యవ్వృక్షరాజంబులకెల్లడ జేసి తాను సయజ్ఞపాత్రకంబుగా శ్రౌతపవిత్రాగ్నిప్రవేశంబై యసువులూడ్చి దివిషత్పదంబునకేగి నిజాధినాథుం గూడి వేడుకమెయిం బ్రవర్తించె నంతరమద్దంపతులు పరమపదమ్ము నొందుటకచటి చరాచరంబులెల్లం దల్లడిల్లి పెల్లుగ జింతిల్లుచుండె; శిశుభరణంబునకుపాయంబులేమి సవనస్పతీకముగ నోషధులువోయి సోమునడిగి యమృతంబు దెచ్చి పిప్పలంబులకిచ్చెన వియును నాసుధవోసి పెంచుచు రా నెలజాబిల్లిచందంబున నానందనుండు దినదినప్రవర్ధమానుండై. పిప్పలపోషణంబునం జేసి పిప్పలాదుండను నామంబు వడసి, పలుకులునుంగు బకులును నటకలును లోని నడవడికలభ్యసించి పంచాబ్దంబులరిగినప్పు డొకనాడప్పిప్పలంబులం జూచియిట్లనియె॥ మత్తకోకిల॥ ఓవనసతులార! సందియమొందు నాహృదయంబునం। దావహిల్లజగంబునందిటులబ్బురంబులు వింటిమే। స్థావరంబులకుద్భవించునె? జంగమంబులుగానమీ। కేవిధంబున నేను పుత్రుఁడనైంపుమై నెఱిగింపరే॥ వ॥ అనిన నశ్వత్థంబులతిశ్రద్ధాసమన్వితంబులై మనుజవాక్యంబులనక్కుమారు నాశ్వాసించుచు, జననీజనకజననమననాదికంబును, దేవప్రార్థనాస్త్రధారణాదికంబును, మునిమరణంబును, శల్యగ్రహణంబును, జననీగర్భవిచ్ఛేదనంబును, కుమారోదయంబును, తద్దాననిక్షేపణాదికంబును, బడబాగ్నిప్రవేశాదికంబును, శిశుపోషణాదికంబును యథాక్రమంబున నెఱుంగంజెప్పిన నప్పిప్పలాదుండు దుఃఖసంతప్తుండై మూర్ఛంగొని కొంతవడికి నబ్బోధిద్రుమబోధితుండై యిట్లనియె॥ కం॥ క్షోణీపతనప్రాప్తిస్త్వీ। ప్రాణాంతాత్ప్రియకరణపాత్రంబగునీ। స్థాణూపమజనజననము। ద్రోణాభ్రూణంబుసూవె ధ్రువముగఁ దలఁపన్॥ కం॥ పిత్రాదిఋణముదీర్చని। పుత్త్రుండొకపుత్త్రుఁడగునె భువిలోనేన। పాత్రులఁ జంపినశత్రుల। గోత్రంబులుగూల్ప కెట్లుకుదిరి వసింతున్॥ మాలిని॥ ఇకఁ గరణిస్మది మిక్కిలిం బొక్కుచు నెక్కరణిం బితృహంతల నే। నుక్కడఁగింతు నటంచు నెడందమహోగ్రరసంబు వహించెడు నా। చక్కని కృత్రిమపుత్త్రునిఁ దోడ్కొనిశాఖులు వోయి సుధాంశునితో। నక్కటికంబెసలార కుమారమహాయశమొ

ప్పఁగ జెప్పెనొగిన్॥ మాలిని॥ కువలయహితుఁడంతం గుందునత్మ్యానిరాట్సం। భవుననుదయవాక్పూర్వంబుగాఁ దేర్చెయాత్మో। త్సవసుభగతపోవిద్యాయశశ్శౌర్యవాగ్నీ। భవములొగిమదాజ్ఞం బ్రాప్తమానీకు వత్సా!॥ వ॥ అనియనుగ్రహించినను పితృమరణదుఃఖితాంతరంగుండగుటసంతసింపకమనోరథంబీడేరమి సుధాంశునింజూచి వసుధామరకుమారుండిట్లనియె॥ గీ॥ తపము చేగోర్కులేవొందఁ దలఁతునెట్టి। దేశకాలతీర్థంబులు దివ్యములెటఁ। దిటిగియేమంత్రములనెట్టి దేవుఁగొలుతు। నాదుసంకల్పశిద్ధి యెట్లౌ దయాళు॥ వ॥ అనవుడులోనచంద్రుడిసుమంతదలంచి బుధాత్మజా! శివుం డనయము భుక్తిముక్తులు దయామతినిచ్చెడు భక్తకోటికిం। పొసరిన గౌతమీనదికిం బొమ్మటఁ జక్రము పేరఁ దీర్థమా॥ కం॥ అటఁ జక్రేశ్వరుఁ డనుధూర్జటిలింగము దనరు నల్ల శార్ఙ్గిన్ నుతింపం। బటువుం గైవువనిడి ప్రస్ఫుటముగఁ గన్పిచ్చి సాకె మును దాధీచీ॥ క॥ అనియుపదేశించినముని। తనయుండు వనస్పతిసహితను గౌతమికిం। జనితీర్థమాడి శుచియై। వినుతించె సర్వలోకవిభునభవుభవున్॥ చ॥ చెలగుచుగట్టునట్టుతనచేగునపంబులఁ బెల్లగించి మి। న్నులజడి వెట్టన బైడఁబదాంగుళినివదుమన్భరంబున। న్నలయిలఁ గృంగఁ గ్రిందఁబడి వల్లిభుజంబులు రామిగల్గను। త్తలమునఁ "బాహిమా" మ్మనుదు దైత్యునిఁ గాచిన నిన్నుఁ గొల్చెదన్॥ చ॥ జనకవగోరు వెక్కి శరజన్మగతంబగు నంబికాంకమున్। జననితో డన్మెలంగుచుగజాననుఁడందిన శంకరాంకముం। గొనగనుకిం చు బిడ్డలకుఁ గోర్కులుదీరగ గౌరినంటినం। గని మొఱయంగఁ గంగఁదలఁ గాదిలిసేల్పిన వేల్పుఁ గొల్చెదన్॥ తెరలకపూర్వ దేవతలు దేవతలున్ లలిఁ బాలవెల్లిమం। దరమునఁ ద్రచ్చుచోటజననంబయి హాలహలంబు భూనభో। తరములునిండి లోకములఁ దద్దయు నేర్చుచునుండఁ గాంచితం। ద్గరళము గ్రుక్కగాఁ గొని జగంబులఁ బ్రోచిన వేల్పుఁ గొల్చెదన్॥ చ॥ పరువడి నిట్లు వేడెదు గభస్తినిపట్టైరుగంగటన్వరం। వరయ కుమార! హృద్యమని పలుకుచుం బొల్చిన చంద్రశేఖరుం। పరమమతింగనుంగొనినమస్కృతిఁ జేతియతండు నైజమా। తరపితలం వధించిరమృతాంధసులంచు వచించి వెండియున్॥ గీ॥ దీనజనదయాళు! సుదుఃఖమానసుఁడగు। మానిసికి మేనిపై నాసమలియుండు। ననుటదీనుఁడనగు నాకునరులఁ గెలుచు। నట్టి సామర్థ్యమొసఁగవే యభ్రకేశ॥ వ॥ అనుడు మృడుండే గునీకు వశంవదుడనైతి నింక మత్తాత్రీయనేత్రదర్శనంబునకుం దగిన తపంబొనరింతువ యేని సురాసురులఁ గెలువగలాడవగుదని తిరోహితుండయ్యె నయ్యెడఁ బిప్పలాదుం

డు నెప్పటియట్ల నేకహాయనంబులత్యుగ్రతపంబు సేసి తన్మహత్త్వంబున ననుగ్ర
నిటలతటస్ఫుటదనలేక్షణనిరీక్ష్యమాణుండై వినయంబున నయ్యంబకంబునకిట్ల
నియె॥ చ॥ నినుఁ గనుఁగొన్న నాహృదయనిశ్చితముల్నెరవేరునంచు నా। త్రి
ణయనుఁడాన తీఁగొలిచితిన్నిను శైవలలాటనేత్రమా! ననుదయఁజూచి మద్రి
పుతినాకుల నెల్లరదుంపఁ ద్రెంపి నె। వ్వనమున నిండియున్న గౌదమాన్వఁగ దేశ
యిదె నీకు మ్రొక్కెదన్॥ వ॥ అని వేడుచున్న తరిఁ గృత్తివాసానుమతంబునఁ
దదీయ తార్తీయేక్షణంబువలన దీక్షణంబుగ బడబాకారంబునఁ గృత్యయను
నొక్కశక్తియుఁ దదుదరంబువలన నొక్కమహాగ్నియు నుంబొడమియాహ్వా
నకారణం బేమి? యనినఁ బిప్పలాదుండు నొప్పరికించక సురలను దఱిగించుటకని
ననవియు నతిరౌద్రంబున హాహాకారంబు సేయుచున పుడ కదలి జగంబులెల్ల మ
ల్లెవట్టినట్టు సలుపుచు సురలోకంబునకఱిగిన సురలెల్లరు నెల్లఁబోయి చక్రతీ
ర్థంబు కడ కతిసంభ్రమంబునం బోయి పిప్పలేశ్వరు వినుతించి యిట్లనిరి॥ మ॥
గిరిజాధీశ! భవల్లలాటనయనాగ్నిజ్వాలసంభూతశ్రీ। కరకృత్యాగ్నిముఖో
గ్రశక్తులు జగత్కల్పాంతముం జేసి మ । మ్మఱియుం బంబరతెంచుదున్నైదరినీ
వే మాకుదిక్కంచు నిన్। శరణంబొందగవచ్చినాము కరుణన్మన్నించి రక్షింప
వే॥ సీ॥ అని వేడుఁ బ్రసన్నుఁడై భవుఁడమరులకనునిట్లు పిప్పలాదాగ్రసము
న। పిప్పలమనుపేర వెలయు నీతీర్థ యోజనమధ్యదేశవాస్తవ్యులకును। గృత్యా
దిబాధరాహిత్యమౌమీరిటనభయులై మెలఁగుడీ యనుచుఁ బలికె। ప్రతిఘుదక్షా
ధ్వరధ్వంసంబు చేసి వచ్చినవీరభద్రు నాక్షేత్రమందు॥ నభయదుని గాసియో
గింపనతఁడు బట్టి। సొంతమున నాల్గుక్రోసులయంతమట్టు। ననిశముఁ ద్రిశూ
లధరుఁడై ప్రహరిదిఱుగుచు । భద్రముఁగఁ గాచుచుండెనప్పట్టునందు॥ వ॥
ఒక్కనాఁడతని కేలం ద్రిశూలంబు నేలంబడి పాతాళంబుఁ జొరఁ బారిన న
ద్దారిరసాతలగంగానీరంబు బుప్పొంగ- నదిభద్రకుండయను పేర్వడసి స్పర్శన
మాత్రననపమృత్యుపరిహారంబై మహాపాతకోపపాతకంబులడగుచుండె;
నపుడు బృందారకబృందంబులింద్రదినేంద్రులం బురస్కరించుకొని యాగ
వ్యాతిద్వయప్రదేశంబున నంగుళ్యర్ధార్ధానవకాశంబిసుమిడినఊలనటులని
రకటముగానిమిడె నివసించి కర్మసాక్షిరక్షకంబుననిర్భయులై కడువత్సరం
బులుగడపి యొక్కతఱి గంగాధరునిం గని పిప్పలాదకోపాటోపోపశమనం
బు సేసి స్వర్గంబునకఱుగ మమ్మనుగ్రహింపుమనిన నతండొప్పని పిప్పలాదు
నికడకుంజని యిట్లనియె॥ గీ॥ వత్స! త్వత్ప్రతాపోగ్రాగ్నివలన బెదరి । వల

సలనుదీసి వేల్పులు పారిచనిరి। వీరు వారన నెలనో వీరవంద్య। మఱిగియీ రేడు
లోకముల్నిండఁ బారె॥ చ॥ సలలితకీర్తిసాంద్రుఁడగు సంయమిచంద్రుఁడు
దేవతార్థము। జ్వలమగు మేను సంగ్రత్రిదివంబున నిప్పుడు భోగభాజమై। నిలిచె
దదీయనామమవనింగలకాలము వాసికెక్కనీ । బలమున నైన కీర్తియుధుర్యవం
బని వేరెవచింప నేటికిన్॥ చ॥ తనయశమెంత దాక పశుధన్వదితంబగునంత
దాఁక వ్రజ్జనుఁడల నాకమందలరిసౌఖ్యములందులఁదూగుచుండు నీ। వనయము
గీర్తిభూతలమునందు నెసంగనొనర్చితింకలోఁ। గినుకఁ దొఱంగి లోకములకీడె
డలించి సురాళిఁ బ్రోవుమా॥ వ॥ అనినం బక్షమశాంతాంతరంగుండై పిప్పలా
దుండు నిటలతటఘటితకరపుటుండై- మహాత్మా! నన్నీతీర్థంబునఁ గృతార్థునిం
జేయుటకై ప్రత్యక్షంబై పితవలె హితబోధ సేయుచున్న నీకుం బ్రతికూలుండ
నగుదునే! మదపరాధశతంబులు క్షమించి రక్షించుమని ప్రార్థించినసంగరుణిం
చి నీభక్తి విశ్వాసాదులకు మెచ్చువచ్చెనిచ్చె దనభీష్టంబొండు వేడుమనిన న
తండును॥ చ॥ సరసిజసంభవాదులకసంభవమైనభవత్కటాక్షబం! ధుర
తరదర్శనంబొసఁగి తీరమునన్నుఁ గృతార్థుఁ జేసినా। వరయుగనింతకన్న
వరమక్కఱరగాదవయినం బరాత్పరా। నిరతము నీవు నా మదిని నిల్చి వివేకమొసం
గుచుండవే॥ గీ॥ తండ్రి! మఱి నాదు తల్లియుఁ దండ్రియెవుడు । దివ్యభోగ
ములందివర్తించులాగు । రావిమ్రాఁకులఖిలజనారాధ్యములయి । ప్రబలి
యుండెడులాగునవరములిడవె॥ వ॥ అనిన నప్పరమేశ్వరుం డట్లయగుం గా
తమని యిట్లనియె॥ చ॥ అజుఁడును పెంద్రుఁడేను మొదలంతర మగ్రముఁ
జేరి యెప్పుడ। కుజములవృద్ధిఁ జేతుమవి గోత్రఁ ద్రిమూర్తులనందనర్చు
చుం। ద్విజులకు దైవతంబులగు దివ్యసవంబులఁ బిప్పలారణీ। ప్రజనితపావ
కాహుతుల వహ్నిముఖౌఘము తృప్తినొందెడున్॥ వ॥ అని వరంబు లొసం
గిన సంతసించు నా సమయంబున శివసాన్నిధ్యంబు గల్పించుకొని దేవేంద్రా
దులప్పిప్పలాదునకిట్లనిరి॥ శా॥ దీంద్రం బైనభవత్తపోజనిత శక్తివ్యాఘ్రిముల్
తేచి పైఁ । గాంద్రం చుంబడ నిండ్లు వాకిళులు సౌఖ్యంబుల్ దిగం ద్రావియు।
గుండ్రాని నేలనఁగుందుచుందుమిఁక మాకు స్తంత్రముల్ సైచిమా । తండ్రీ!
మమ్మొక దారిఁ బెట్టిదయలో దైవారి రక్షింపవే॥ మ॥ అని దైన్యంబెదఁ దో
పఁ బల్కుసురసైన్యాలాపముల్వించున । మ్మునిపుత్రుండును మామహేశ్వ
రులకామోదంబునన్మ్రొక్కి యి । ట్లనుఁ దైర్యణ్యమునందుఁ బెద్దయయి
పెంపారుం బితౄణంబుత । ద్వినివృత్తిం గృతులెంతురిం ద్రపదవీవిఖ్యాత

సౌఖ్యోన్నతుల్॥ గీ॥ అవనిలోఁబుట్టినపశుపక్ష్యాదులకును । గనవారిని
గొల్చుటకలిగియుండు। నరుఁడనైనాఁడ త్వత్సేవదొరకకున్నఁ । గన్నులా
రంగఁజూపునఁ గలుగదయ్యె॥ వ॥ అనిమఱియును॥ సీ॥ హరిహరాదిసు
రాళినర్చించుకంటె నత్యధికమాహాత్మ్య పిత్రర్చనంబు । గంగాదితీర్థావ
గాహనంబునకంటె నధికమాహాత్మ్యపిత్రర్చనంబు। పౌండరీకాదిసవనకాం
డకృతికంటె నధికమాహాత్మ్యపిత్రర్చనంబు। సప్తసంతానప్రశస్తనిష్కృతి
కంటెనధికమాహాత్మ్య పిత్రర్చనంబు । వటుకజటుకపరివ్రాజకాపాలికా
ద్య। నాథకోటులకవిరళాన్నప్రదాన । మిడిభజించుటలోనిసత్కృతులకం
టె। నరయనధికమాహాత్మ్యపిత్రర్చనంబు॥ వ॥ అనితల్లిదండ్రులంజూపుడ
నిపలుకునతనికిసురలిట్లనిరి॥ ఉ॥ వేడుకనిన్నుఁజూడఁ గనవీనవిమానమునె
క్కిచక్కఁగా। నీడకువచ్చుచుండిరమరేశ్వరసన్నిభులైభవత్పితృ।ల్వేడిమిఁ
గ్రోధలోభములఁ బోవిడనాడివివేకచిత్తులై। చూడుముచూడుచూడుమ
నిచూపినఁజూచెఁ గుమారుఁడర్మిలిన్॥ సీ॥ కంకణఝుణఝుణ త్కారంబు
లెసఁగన చ్ఛరవిరుచక్కిచామరులువీవ । గింకిణీఘణఘణాంకృతులొప్పరం
భాద్యనిమిషకామినులు నాట్యములుసలుప। నమరగంధర్వవిద్యాధరకిన్న
రప్రముఖులుజయజయ ధ్వనులొసంగ। గమనీయతరఘంటి కాక్వణక్వణ
ములదశదిశల్దగఁ బ్రతిధ్వనులనీన॥ లలితమాల్యాది దివ్యభూషలుధరించి।
వివిధమణిగణఖచితనవీనరుక్మ। మయవిరాజితదివ్యవిమానమెక్కి । వచ్చు
తలిదండ్రులనుఁజూచిభక్తినతఁడు॥ సాష్టాంగదండప్రమాణం బాచరించి
హర్షబాష్పపరీత నయనుండై యిట్లనియె॥ చ॥ ధరసుతులుద్భవించి తలి
దండ్రులసౌఖ్యముపుచ్చుచుందురే । నరయఁగమీకుమారకుఁడ నైజనియుం
చితిమీకుమారకుం। డరహింఁదొరంగఁద్రోచుఖలు డంబశుసంజ్ఞుఁడదుఃఖ
మూలుడన్। దురితసమగ్రుఁడంజడుడ దుర్మతినైయిటు లుంటబంటనన్॥
వ॥ అనిదైన్యాలాపంబులాడుచు నంతరంగంబున శోకంబువెల్లి విఱియ
నూరకున్న కన్నకొమారునింగని వివిధోపలాలనంబుల శిరంబుమూర్కొ
నుచునద్దంపతులిట్లనిరి॥ సీ॥ కులరత్న! పితృమారకుఁడనైజనించి పాపు
డనైతినినిలోనఁబొక్కుమాను। మొక్కంటిఁదపమునఁ బొడగన్నధన్యుఁడ
వీవుసామాన్యుఁడవేతనూజ । నీకతమునమాకునాకాధివాసంబు నిత్యమై
నెగడెసంస్తుత్యకీర్తి! పరుడెవ్వడగునీకుఁ బుడమిదైవవరేణ్యాగణ్య! త్రైరు
ణ్యంబుగడపితీవు॥ సుతుఁడ! యింకిటఁబెండ్లాడిసుతులఁబడసి। విధివిధంబు

నజన్నముల్పెక్కుచేసి। మదినిశివునిల్పితపియించితుదకుదివికి। నఱుగుదెమ్మ
నిదీవించియఱిగిరపుడు॥ వ అనంతరంబింద్రాదులు కృత్యాగ్నులనుపసం
హరించి మమ్మనుగ్రహింపుమని నంబిప్పలాదుండును॥ తరళ॥ సురవతం
సములార! రౌద్రమఁజూపుశక్తులువీసినేఁ । జిరుతశాంత ముపుచ్చఁజాల
నుచిత్తభీతిఁదొలంగిమీ । గౌరిమెసన్నుతిసేసి వాసిగనుంపుడీ యనవారు
ను। స్థిరమతిందొలికృత్తకోపముదీరఁజేరినుతింపుచున్॥ సీ॥ కృత్యకా!నీయు
గ్రమిఁకనుపసంహరించి యదయమమ్మురక్షించుమనఁగ । నదియునుసర్వ
భక్షార్థమైమునిసూతి ననుసృజియించిపంచెనుజగతికి । నట్టినేనుచరాచ
రాత్మక లోకత్రయంబ శేషముగామ దాస్యమునకు। వాచవిసేయకవడి
మానిశాంతమెట్టులఁదాల్తుసురలార ! తెలుపుడనుచు॥ సురలుపుయిలోడి
మఱిపరిపరివిధముల। వేడితల్లి! నీవింకనీరాడువారు। మొదలనిడినప్పదాది
కమునిసుత్యుఘను। వాపుకొనుచుగంగవసించిబ్రతుకుమమ్మ॥ వ॥ అవ్వా!
యెవ్వరవగాహనంబు గావించుచోమున్ను ముచ్ఛిలాసికతాదుల నీకైగం
గనిడకస్నానంబొనరింతురోవారి స్నానఫలంబపహరించుచు దివ్యనదీతీ
రంబులాశ్రయించి యుండిమమ్మురక్షింపుమనిన నమ్మహాశక్తియు శాంతి
గొనిపిప్పలాదాను మతంబునగంగాదితీర్థంబులనీరాడు తేవులావరించియ
గోచరంబుగానుండెననివెండియు॥ చ॥ యతివర! నాటగోలెజగమందుననె
ల్లరుఁదీర్ఘమాడుచో।నతినియతిన్మృదశ్మసికతాదులనాదినిగంగవైచియా
శ్రితమతిఁబిప్పలాదముని శేఖరసంభకృత్య ! దీననీ । వృతమగునాకలింగా
డపివేడ్కవహింపుమటంచు వేడెదర్॥ వ॥ పదంపడిబాడబాగ్నినుద్దేశించి
దివిజులిట్లనిరి॥ మ॥ అనలా! భూతములందునుత్తమము నీరానీటికిసంద్ర
మే।ఘనమందాగిత దీయజీవనములన్నాటంబుగాఁగ్రోలుచుం । దనరంజెల్లి
నునీవునానతఁడు దన్వశ్రేష్ఠమేఁజేరఁజా ! లనునన్నీరటఁడింతురేనిజలము
ల్హారంబుగానిల్చెదన్॥ గీ॥ అనుడుసురలుగంగయమున నర్మదతమ। సను
సరస్వతినినిఘునిము వేడి। పసిడికుండఁబెట్టిబడబానలమ్మల్ల। నదులవలననబ్ధి
నడుమునిడిరి॥ గీ॥ అమ్మహాగ్నియునర్వరూపమ్ముతోడ। నడరిపెకేటులే
కమైయఱుగుదేర। వెల్లివిఱిసినమున్నీరునెల్లనోలి। గ్రోలుచిప్పటికందునఁ
గుదిరియుండె॥ ఉ॥ ఏళ్ళునుఁబోళ్ళునుంగలసి యేకముఖంబుననంబరావ
ను। త్వెల్లుగనిండఁబొంగికడలిన్వడిఁజేరెడు నిమ్నగాళిఫెం। పెల్లనణంగన
య్యనల మేకడతేర్పకయున్నచోజగం । బెల్లజలార్ణవంబగుచు నెట్లునశిం

పకయుండుఁజెప్పుమా॥ వ॥ అనంతరంబసురలు హరునిఁజేరి నమస్కరించియిట్లనిరి॥ మ॥ వరదా! మాకుమునీంద్రసంజ్ఞపన సంప్రాప్తాఘముం బాపిత। ద్వరశల్యాస్త్రములంబవిత్రములుగాభావంబునందెంచిమ। స్మరవిందాప్తుతోడఁడెంకికటుగంగానానతీవే! యనన్। హరుఁడిందాడిశుచిన్ గమింప్తసురలారా! హేళితోఁబ్రోలికిన్॥ చ॥ అనిమఱియున్ శివుండను మహామహిమన్విలసిల్లునీస్థలం। బునగుతీర్థమాదుజన ముఖ్యులపుణ్యాశరీరిముల్పసిం। డినినిరసించునెమ్ములిట నిల్పినబూజకుఁబాత్రమైనవై। తనరు నటన్నవేల్పులు ముదంపడిపిప్పలతీర్థమందున। స్మునిగియఘంబులందొలఁగి పోయిరహస్తరుఁ గూడివేడుకన్॥ గీ॥ అపుడుధ ధీచి గంగోత్తమాంగు గొలిచి। పిప్పలంబులకత్యంతవృద్ధిగదురు। గతిని క్షేత్రాధిపత్యంబుగలుగు నటుల। నతనిచేదగఁజేయించె నాస్థలమున। బెక్కురావులిప్పటికినిఁబెఱుంగుచుండె॥ చ॥ మునివర! పిప్పలాదుదునుముందనుఁబెంచుటఁ బిప్పలంబులం। ద్రిణయనుగౌతమింగడగి నిచ్చలుఁగొల్పుచుఁ దత్పదంబున।దనరిశివాజ్ఞగౌతమసు తన్సతిగాఁగొనిసత్కుమారులం। గనితగయజ్వయైతుదకునాకముఁజేరెసతీసమేతుఁడై॥ వ॥ పట్టిః నాటంబట్టి తత్కారణంబునన తీర్థంబుపిప్పలంబునాఁబడె; అయ్యోజనైకపరిమాణ మహాక్షేత్రంబున సురలుబ్రహ్మహత్యాఘ మర్షణస్నానంబుగావించినచో నఘమర్షణతీర్థంబును, దేవులుగోవులైనయెడగోతీర్థంబును, మునిశల్యగ్రహణప్రదేశంబునఁబితృతీర్థంబును, ఋషిభస్మాస్థిశకలనఖరోమప్రస్ఖలనతలంబున సంక్రమతీర్థంబును, దేవరక్షార్థంబరుణుప్రతిష్ఠించినతావునఁ బ్రతిష్ఠాతీర్థంబును దేవతానివాసంబున దేవతీర్థంబును, మఱియుఁదత్తత్సమాగమంబునగభస్తినీదధీచి బడబానలకృత్యాధి దివ్యాభిదానంబుల పంచశతోత్తరత్రికోటితీర్థంబులుత్పన్నంబులయ్యె నయ్యెయెడలసలిపిన స్నానదానజపహోమతర్పణాదికంబుకర్తలకు గోభూస్త్రీణబ్రహ్మహత్యాది పాతకహరణంబును అగ్నిష్టోమాప్తోర్యామవాజపేయ పౌండరీకాదిదివ్యాధ్వరఫలదంబును, పితృప్రీతికరంబును, సకలశ్రేయస్కరంబును, పరమపదనివాసదంబును, మఱియునేతదాద్యనేకా నిర్వాచ్యానంతఫలప్రదంబునై యొప్పుననియుపన్యసించివెండియును॥ పంచచామరము॥ మునీంద్రచంద్ర! పిప్పలాదపుణ్యవృత్తగర్భితం! బనంతపుణ్యదంబు,భవ్యమైన యిక్కథాక్రమం। బనన్యచిత్తవృత్తిఁబాడనాలకింపనిత్యమున్। జనుండనంతవైభవంబెసంగదీర్ఘజీ

వియా॥ వ॥ నారదా!ఇదిపిప్పలతీర్థవృత్తాంతంబనంతరంబునాగ తీర్థాది దివ్యతీర్థంబులు దేదీప్యమానంబులగుచుండుననిశతానందుండానందంబున నందనునకెఱుంగించెనని యెఱుంగించిన॥ కం॥ వినిసంతసించినైమిశ। వనవాసులుసూతుఁ జూచిపరమాదరులై। వనజోదరుఁడెట్లెఱింగిం। చెనాతత్తీర్థములమహిమ చెప్పుమాయనుడున్॥

ఆశ్వాసాంతము.

వాణీపద్మాంబారతీశశివదనాదరధ్వని తాళవిచిత్రమధురగతికంద గీతిగర్భచంపకమాలికావృత్తము.

చ॥ మునిజనపోషణాభుపురభూషణరక్షకమోక్షభూమిజా। ప్రణుతసుభాషణప్రవరపోషసుదక్షకపక్షగేష్టదా। ధునిఘనతోషణాద్రుధురదూషణశిక్షకద్యుతిపద్ధ్వజా। వినయనృభీషణావివిరపేషణ తీక్షకవీక్షణార్చిగా॥

గర్భవాణీవృత్తము.

వా॥ పోషణాభుపురభూషణరక్షక*మోక్షభూమిజా। భాష
ణప్రవరపోషసుదక్షక*పక్షగేష్టదా। తోషణాద్రుధుర
దూషణశిక్షక*ద్యుతిపధ్వజా। భీషణావివిరపేషణతీక్షక*
వీక్షణార్చిగా॥

గర్భపద్మావృత్తము.

ప॥ పురభూషణరక్షక*మోక్షభూమిజా। వరపోషసుదక్షక*
పక్షగేష్టదా। ధురదూషణశిక్షక*ద్యుతిపద్ధ్వజా। విర
పేషణతీక్షక*వీక్షణార్చిగా॥

గర్భాంబావృత్తము.

అం॥ భూషణరక్షక*మోక్షభూమిజా। పోషసుదక్షక*పక్ష
గేష్టదా। దూషణశిక్షకద్యుతిపద్ధ్వజా। పేషణతీక్షక*
వీక్షణార్చిగా॥

గర్భరతీవృత్తము.

ర॥ రక్షకమోక్షభూమిజా। దక్షకపక్షగేష్టదా। శిక్షకద్యు
తిపద్ధ్వజా। తీక్షకవీక్షణార్చిగా॥

గర్భశశివదనావృత్తము.

శ॥ మునిజనపోషా। ప్రణుతసుభాషా। ధునిఘనతోషా। విన
యనృభీషా॥

గర్భదరధ్వని తాళవృత్తము.

ద॥ పోషణాభుపుర । భాషణప్రవర । తోషణాద్రుధుర । భీష
ణావివిర॥

గర్భవిచిత్రవృత్తము.

వి॥ మోక్షభూమిజా । పక్షగేష్టదా । ద్యుక్షిపధ్వజా।
వీక్షణార్చిగా॥

గర్భమధురగతిరగడ.

ర॥ పోషణాభుపుర✻భూషణరక్షక । భాషణప్రవర, పోషసు
దక్షక । తోషణాద్రుధుగ✻దూషణశిక్షక। భీషణావివిర✻
పేషణతీక్షక॥

గర్భకందము.

క॥ జనపోషణాభుపురభూ । షణరక్షక మోక్షభూమిజాప్ర
ణుతసుభా । ఘనతోషణాద్రుధురదూ । షణశిక్షకద్యుక్షి
పధ్వజావినయన్నృభీ॥

గర్భగీతము.

గీ॥ భుపురభూషణరక్షక మోక్ష। భూమిప్రవర పోషసుదక్షక ప
క్షగేష్ట । దుధ్రురదూషణశిక్షకద్యుక్షిపధ్వ। వివిరపేషణతీ
క్షకవీక్షణార్చి॥

మాలినీవృత్తము॥

సకలసుజనతోషా - సన్నుతానంతవేషా - ప్రకటితసువిశేషా
భర్త్సితాత్మీయదోషా-వికృతపురవిశోషా - వీరసంస్తుత్యపోషా-సుకలితవర
శేషా - శోభితవ్యాలభూషా-

గద్య—ఇదిశ్రీపరమేశ్వరానుగ్రహస్థమా సాదితకవితావిచిత్రి,
ఆపస్తంబసూత్రపవిత్ర, కౌశికమునిచక్రవర్తిగోత్ర, శ్రీపాదకులకలశార్ణవం
పూర్ణరాకాకైరవమిత్ర, సుబ్రహ్మణ్యార్యపౌత్ర, వేంకటయజ్వాగ్రపుత్ర
సుచరితాంధ్రగీర్వాణోభయకవిమిత్ర, సకలసజ్జనవిధేయ కృష్ణమూర్తినా
మధేయప్రణీతంబైన గౌతమీమాహాత్మ్యంబనుమహాపురాణంబు నంబూ
ర్వభాగంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ప ర మే శ్వ రా ర్ప ణ మ స్తు శ్రీ.

శ్రీ ర స్తు.

గౌ త మీ మా హా త్మ్య ము.

పూర్వభాగము—చతుర్థాశ్వాసము.

క॥ శ్రీమంత్రమాతృకాదిమ । హామంత్రోపాసకామలాంతర్వ
ర్తీ! వామావృతార్ధమూర్తీ! వ । రామోదస్ఫూర్తికీర్తితార్జునకీర్తీ॥వ॥దే
వా! దివ్యచిత్తంబునవధరింపు మక్కథకుండుశౌనకాదిమహామునులకిట్ల
నునట్లుత్తరోత్తరానంతఫలప్రదానసమర్ధోత్తరతీర్థవృత్తాంతవర్ణ నాకర్ణన
వశంవదాశయుండగు త్రిదశవశీశునకుంగుశేశయాసనుం డిట్లనిచెప్పందొ
డంగె॥

నాగతీర్థవర్ణనము.

గీ॥ ఎచటనాగేశ్వరాఖ్యగౌరీశ్వరుండు। సర్వకామప్రదుండయియు
ర్వించలరు। నట్టినాగతీర్థకథాక్రమార్థమెల్ల। నెఱుఁగఁజెప్పెదవినుముమునీం
ద్రచంద్ర॥ ఉ॥ శ్రీనగజాధినాథగృహసీమకృతాగురుధూపధూమసం। ధా
నవివర్ధితాభ్రసముదాయవినిస్సృతవారిపూరసే। కానిశకోమలోపవనకాం
తపురంబువరంబునై ప్రతి । ష్ఠానపురంబుభాసిలురసాతలమందుమనోహ
రంబుగన్॥ సీ॥ లీలాలసన్మాలనీలాదినవరత్నకీలితలీలావిశాలసాల । మాల
సజ్జలజాతజాలచలత్కలహంససుఖదపరిభాతిహేల । మేలాలతాపృతో
త్తాలాలవాలకల్లోలకృద్వాలరసాలసాల । మాలోలనీలాలకాలలితాననబా
లామణీజాలలోలశాల॥ యఖిలజనమనోహరరుజ్మహత్తరంబు । కాపురం
బునకువరంబుఘనతరంబు । పగమవిభవాకరంబుసంపత్కరంబు । ధరణిఁ
దనరుఁబ్రతిష్ఠానపురవరంబు॥ గీ॥ వెలయుఁబురి, సూత్రపట్టినవీధులందుఁబ
త్తిరథహస్తితురగముల్పరగనెప్డు।నిలిచిశ్రీపురుషోత్తముల్నిజబలమున।లీ
లనాడెడుచతురంగపాళియనఁగ॥ మ॥ తరణేంద్వాబ్జసుపర్ణముఖ్యామణిసం

పురంబు=ఇండ్లుగలది॥ రసాతలము=భూతలము॥ లీల=శృంగారక్రియ॥హేల
విలాసము॥ కల్లోల=సంతోషము॥ లోల=సుందరము॥ ఏత=నానావర్ణ

తానప్రభాకీర్ణమా। వరణంబొప్పుననంతమధ్యగతసర్వత్రాతిపూర్ణంబౌత
రుక్ష్మరణాదిత్యవరాను గాసనవిలాసస్ఫూర్తిఁగాంగొతుకో। ద్ధరణాశేషవిశే
షశేషితసురస్థానీయమానప్పురిక౯॥ మ॥ పరిఘాంతర్విలసత్సువర్ణనగరీప్రా
కారదీప్త్యగ్రిగం। తరసొల్లంగపిలంబుసేసిదివికై దారస్సురల్గాంచిసా। గర
నీరంబువగిల్చిపైకిబడబాకారానలజ్వాలలం। తరమింతేనియులేకవచ్చునని
భీతిస్వాంతులై యుండురా॥ చ॥ నిగనిగమంచునద్దమననిర్మలమౌపరిఘామృ
తంబునం। దెగలగునుప్పుసంద్రమునఁదేజుదొలంగినయట్టిద్వారకా। నగ
రికిబొమ్మ। గట్టితగనాణెముసేయఁగనై వెలుంగునా। నిగమముగాంచి
స్వఃపురమునీడనుకొందురుచూపరందరుక౯॥ గీ॥ గోపురగమునాపునాపుర
గోపురములఁ। జెలఁగుసౌవర్ణసాలభంజికలుపొరిలు। మేలుసింగారము
నుఁజూచిమేనుమఱచి॥ హ్రీనువడియున్నయచ్చరచానలనఁగ॥ చ॥ మగ
డగుసయ్యపాంపతిక్రమంబునగ్లౌయుదయించువెప్పుడుం। గగనతరంగిణీ
మణిప్రకాశితతత్పురసౌధకుట్టిమ। స్థగితవిధూపలస్రవదదభ్రిపయ స్తత
మైపతివ్రతా। త్వగరిమనెల్లవారలనువర్ణనసేయగనొందెనాఁదగక౯॥
ఉ॥ గ్రన్ననవేగుహంసరథరథ్యమునిచ్చలునప్పరాగ్రని॥ మొన్నతసౌధ
మార్గమునసుండెజనంగడుడస్సిమందమై। విన్ననునున్నచోసురటివీవులబుట్టు
పుసాదినాగనం। దున్నసిడంపుకోలననసూరుడువిశ్రమమందఁదోలెడుక౯।
చ॥ అధికసుధావలిప్తగగనావృతమస్తకరత్నదీపికా। ప్రథితసమగ్రవజ్ర
మయరాజగృహవ్రజముప్పురంబుసం। బృథులరమొంత్యపత్తురజ్జనీసమయం
బులనెల్లచోటుల। న్విధుదహాత్మామయంబుడిపివెన్నెలపిట్టలఁబోరిచునెప్పె
డక౯॥ మ॥ పౌనరక౯రాజనముల్ప్రయాఘములనెప్పుఃబెంచుతత్ప్రాస్తరం। గి
ఱులంగ్రీడలుసల్పుస్త్రీలచనులంగిలుక౯సుగంధంబువీ। గినదీతోయములం
దుఁగల్వలకునాగంగానసౌగంధికా। ఖ్యానుఁబెంపొందెనుకల్వలట్టులగుస
త్సాంగత్యమెవ్వారికిక౯॥ సీ॥ అచటివిప్రులువిప్రులై విద్యలనుదాతఁదలపరు
ముదిమదిదప్పెననుచు। నచటిరాజులురాజులైశౌర్యమునరామునెంచరతివ
ద్వందుచేటిదనుచు। నచటివైశ్యులువైశ్యులైసంపదలఁగుబేరుడువరనుగు
బిచ్చముడుపడనుచు। నచటిశూద్రులుశూద్రులైహలాంకవిభూతిబలుమె
చ్చుహలాన్వెల్లగిలదటంచు॥ నచటిభటనటికోరథహస్తితురగ। ధేనువృష
భాపగావనుల్దేజరిల్లు, నశనిరంభాసుమేరునీలాద్రివాయు! నందినీనంద్యమృ
తనందనములఁదెగడి॥ క॥ అనగరిపుఁడత్యున్నతి! నానగరిపుడట్లఁదనరు

గాయోధనమం। దానగరిపుఁడత్యధికభ। యానఁగరిపుడాఁగసెఁగఁబుట్టు
ఁజెలఁగుక౯॥ గీ॥ శూరసేనుండుశూరుండుశూరసేన। సారనామ
కధీరుడుదారగుణుఁ। సాగరుడుమనురాట్కులసాగరోడు। రాజు
ప్రాజితతేజోవిరాజియతఁడు॥ సీ॥ విబుధకోటులనేలువిరుదరాజేంద్రుం.
డమరజాతవేదఁడైవరలుశుచియు। తగవులసమవర్తియగుధర్మముఖ్యుం
డు ముఖ్యకర్బురమబ్బుపుణ్యజనుఁడు। అపరాశపూరింపనగుభువనే
శుండుసజ్జగత్ప్రాణుఁడౌసత్వమూర్తి। యొనరసర్వజ్ఞప్రియుండైనధ
నదుండుద్విజరాజుశిరమునైఁదేల్చునీశుఁ॥ డనగనష్టదిగేంద్రశుభాంశ
లలర। జననమందిశ్రీరామరాజ్యంబుకరణి। వసుధఁబాలించుచునుమ
హావైభవమున। బరగుచుండుఁబ్రతిష్ఠానపురవిభుండు॥ గీ॥ శ్రీల
తాజాలపరిపాలనాలవాల। బాలసురసాలఫలసారవాగ్విశాల। మే
లుసుగుణాలసతిజనలోలబాల। యలరెనారాజమౌళికిల్లాలుగాఁగ॥ క॥
పతిమాటకడుగుదాటక। సతతముగనుసన్నమెలఁగిచనునాసతియుక౯। సతి
మాటకడుగుదాటక సతతముగనుసన్నమెలఁగిచనునాపతియుక౯॥ వ॥ ఇట్ల
ద్దంపతులధికవైభవభూయిష్ఠులైయన్యోన్యైకమత్యంబున శచీపురందరుల
నోజందేజరిల్లుచు నడికికాలంబైనపత్యంబువడయంజాలమిఁజాలఁజాలింబ
డి అపుత్రస్యగతిర్నాస్తి యనుస్మృతివచనంబుపంబట్టిమైహికాముష్మికం
బులకువెలియయిన యట్టిమనకిట్టిరాజ్యవైభవంబులంబ్రయోజనంబేమియ
నితలంచిపుత్రకాములైయనేకపుణ్యవ్రతంబులొలిస్థాసమావిష్టులైసలుపు
చున్నంతంగొంతకాలంబునకుఁ బుకృతకర్మవిపాకంబునంజేసి॥ ఉ॥ భో
గవిహీనవక్రతరభోగముయోగపరాగముగ్రసం। యోగముపూతత్ప్రాతాని
లమహోన్నతవేగమునిర్గతానురాగాగముగూడచారసమ్షి రాగముపుణ్యనే
రాగముగ్నిము। గోప్రగముదుర్విషోగ్రగరదపూగమునాగముప్పైవారికిక౯
గీ॥ పుట్టుతోఁబిట్టుబుస్సలఁగొట్టికొట్టి। నాలుకలల్లార్చుచునుపెద్దనాలిభూ
త। మనఁగమిడిగ్రుడ్లు మెఱుపుచునలరుపాము। కొడుకుఁగనికన్నవారిట్ల
కుతిలపడిరి॥ వ॥ అకటా! సంతతిలేమిఁబాములకులోనై పెద్దకాలంబ
పా। యకశోకాగ్నినిపేఁగుచుండుమనమివ్వార్ధాశలోఁబెట్టుకి। ట్లింకనైననశ
ఖియింపవచ్చుననుకో నెచ్చోటనుంగానిబూ। మెకుగీమైపెనుబాముపు

భోగ—ఇదిరాజభోగమునకు। పామపడగకు। పాముశరీరమునకును॥ పర
పాపము। ఆగస్—అపరాధము॥ అగము—పర్వతము॥

నయయో మేల్కాంచు వారాడుకోక॥ గీ॥ అంధతమసంబునంబడి పాంథు
డధ్వ । వెమకందియుగుచో వెలుగునాభ్రమగదురగ । మెఱుగుతోలిచూపును
నుంబాపుకరణింబరగె । మనకుననపత్యులకుగర్భ మొనగుటెట్లు॥ శా॥ బిడ్డ
ల్పుట్టనియప్డుపీడయొకండేపీడాన్యమానిప్పుడే । గొడ్డుస్త్రీ యగంబడ్డ బిడ్డంగని
లోకులాడుకులమ్మకఱయే । దొడ్డమ్మేనిటు చిట్టిబుస్సుమనితో డ్డోంబర్వు బెం
బుర్వగం । చద్దాల్వట్టగవింబు మేయిది! ప్రభుత్వాంకంబటంచాడరే॥ వ॥ అని
విచారించుచు నిర్ఘృణుండని దైవంబు దూరందలపెట్టి యంతలోననవిజ్ఞానం
బుదెచ్చుకొని దూరమానివానినుద్దేశించి॥ శా॥ మున్నేజన్మదుఃవెట్టినెట్టి
కొఱనోములో నోచినా మోకదా । కన్నాకుంగొమరుండుపుట్టకిటులంగన్నీ
సులాడాంకిలా । గన్నోవంకల చాకివాడాదవెనింతేనాకలో కేశ! సి
న్మనన్నింపందలకోమ దేమితగవో మాభాగ్యమిట్లుండగన్॥ వ॥ అనిమరియును
కూరిరసర్పాపత్యంబుకన్నననపత్యత్వంబయిుంచుక మేలని యనేకవిధంబులద
లపోసి పురాకృతంబునకునడలంబని లేదనియు డిగిసంతాపంబెట్టిదైనంగన్న
తల్లిదండ్రులకుంబోషణంబవశ్యకర్తవ్యంబుగాన నప్పవనాశనుగుట్టైజింగిన
గట్టగునని యెరికిందెలియనట్టుగా నొక్కపెట్టెయుంబెట్టి యశనాదికంబువె
ట్టిపెంచుచు దానప్పట్టియుం దినదినప్రవర్ధమానుండై॥ చ॥ ప్రణుతతపోని
ధానము! పురాకృతమెట్టిదో కానిచిల్వమై । మనుజవిచేష్టితంబులనుమాట
లుతేటగనేర్చి నెయ్యురక్ । జనకులంజుట్టలందెలిసినాటికినాడువివేకచిత్తుం
డై । తనరెరహఃప్రదేశమున దైవగురూత్తమభక్తిసంధిలన్॥ వ॥ ఇట్లుకొ
న్నేడులటినప్పుడు॥ మ॥ ఒకనాడయ్యాయనమ్మయొకఱకడంగూర్చుం
డంగనాగేంద్రుడంటా! డకువేవేగమువేగుడెంచికడువేడుకందండ్రియుత్సం
పీ! తికవిశ్రాంతియొనర్చినాకిపుడుతండ్రీ! జాతకర్మాదినై । దికమెల్లన్ ఘ
టియింపువేమినదియేదీ? వివర్ధమిమ్మికిన్॥ వ॥ జాతకర్మాదిసత్క్రియా
లాపంబులుకాలక్రమంబుననడిచినంగాని యుపనయనాధికారంబుసిద్ధింప
దు; ఉపనయనానంతరంబునంగాని వేదాధ్యయనంబునకర్హుండుగాడు; అ
వేదాధ్యయనము సేయనినాడు ద్విజుండు శూద్రప్రాయుండగుంగావునం
గ్మబాహ్యుండనై యిహపరంబులకు వెలిగానున్ననన్నుంగరుణించవేయానిని
రసేనుండును దయావిస్మయదుఃఖంబులు మనంబునంబెనంగొనవించుకవి
రించి ప్రాణప్రతిమాన హితుండగు నొకపురోహితునిం బిలువం
చి వివిక్తంబునం గుమారునకు విధ్యుక్తోప నాయనాదిక క్రియ

లొనరించి వేద వేదాంగాధ్యయనంబు సేయించెం బదంపడి।
గీ॥ సాంగవేదవేదియగుభుజంగకుమారుం డాత్మజనకుంజేరిహర్షపూర॥
సుగుణవతింగులీనంసుషమాంగినొకకన్య । నరిసి పెండ్లిసేయుమయ్యనాకు॥
వ॥ అనివెండియు॥ సీ॥ ఇంటియాతనికిననేకాపదలువాపి యలరించునట్టిది
ల్లాలుసూవె। పతికనంగదశాప్రతతిదాకనీకనిరతసౌఖ్యమిమనదిసతియసూ
వె! మగనికినీరేడుజగములందుననిద్దమగుయశంబగునదిమగువసూవె। ప్రా
ణనాథునకుంగైవల్యసంప్రాప్తికిసదనమైనదిప్రాణసతియసూవె ॥ పనుల
దాది, కరణములంబరమమంత్రి । భోజ్యములందల్లి, రతిరంభ, భూమిక్షమల।
రూపునలక్ష్మి, యవగంగజేరొ్కనుచునిలగ్ర । వాస్తునేలెడునదిగేస్తురాలు
సూవె॥ వ॥ అనియనురాగంబు దెలుపుననాగకుమారుంగని శోకించిశూ
రసేనుండిట్లనియె॥ మ॥ కొడుకా! ముద్దులమూటయాసుతకు యోగ్యం
జూతురేకానిపాములకుం గాములకిచ్చికస్తిపడనేపోల్పేదుకన్నయ్యాలి। య్యి
లలోంజూచిభరింపగాంగలదుభోగీ! దానసిన్నిట్లు। చెప్పదు నేరుస్సుతనీరుచె
ప్పనపుడేమూలంబునంబెండ్లియా॥ శా॥ ఏతాదృగ్వ్యధపృత్తినింకిటసుబుద్ధీ!
నెమ్మనమ్మందున । న్నాతంజూడకుమందరాసిఫలముల్భక్షింపసత్త్రీని। జై
తబ్బిబ్బగునాన్నపాలురకసీవ్యాజోత్సవంబున్నమా। ఘూతాత్కాద్గ్రహణంబు
లోనిపనులౌగాదే వివాహంబులన్॥ క॥ ఎక్కరణినేనినాకిఁకఁ । దకఱకప
రిణయము సలుపందలంపుమటంచు। న్నాకిఱవచించుసుతోక్తుల। కకఱటయ
నియెట్టకేలకధిపుండను ంతిన్॥ వ॥ పురోహితానుమతంబున నొక్కవృద్ధా
మాత్యునాహ్వానంబొనరించి॥ చ॥ సురుచిరగాత్రలబ్ధిగురుశోధితసర్వకళా
కలాపభా। సురపరమోపలబ్ధపరిశుద్ధగుణాబ్ధిప్రసిద్ధయావనా । భరణవి
వృద్ధిమత్సుతుసింబట్టముంగట్టిన్పపాలుజేయుమిం । దిరవుగంబెండ్లిసేసితపి
యింపంగబోమనసయ్యెంబ్రగ్గడా॥ గీ॥ ఐహికాధిపత్యాదిసౌఖ్యౌఘమెల్ల ।
నిలనసహ్యంబునాకికవలదువలవ। దనుచుంజెప్పకచెప్పుడుందనకుందాన। మ
చ్ఛిరంబుకరంబిటుమంత్రి! చూతె॥ గీ॥ హత్తిజానుగుకొనవంటిదౌరబ్రతు
కు। దిరమయడియింతప్రాణమెత్తరినింబోనా। పోనుగానబ్రతికియున్నపు డె
[illegible] నేరటాల్ జూడనపేక్షవలయు॥ వ॥ కావుననసూచానసం
పన్న[illegible] కల[illegible] నాసన్నయునగు నొకకఱరాకన్నియం గోడలిమిన్న
గానెచటంబడయంగలవాడనోయని ఖిన్నుండనైయున్న నన్ననుగ్రహించి
సంబంధనిశ్చయంబుగావించి మదాశయంబు నెరవేర్పబుద్ధిమంతునకునీకుఁద

కట్టఁదకుఁ-వారలకసాధ్యంబని ప్రార్థించిన నతనివిషాదకారణంబంతయుఁ
జూజాయలసవసవగా నెఱింగినవాఁడు గాన నర్థిసచివాగ్రగణ్యుండిట్లనియె॥
క॥ ప్రభువరువిచ్ఛామాత్రా। ప్రభుస్పష్టియటంట దేవరకుఁదలఁచినన। వ్వి
భవేక్షణమెంతదిభవ్యభవా! కనుమూసి తెఱచునంతనుగాదే॥ సీ॥ శ్రీవిరా
జా!శూరసేనమహారాజ!ప్రాగ్భాగధరణికిఁ పట్టభద్రుఁ। డైకాశికాపురిన
గురాజధానిగాఁదన రెడువిజయాభిధాననృపతి। సుకులీనుఁడకలంకసుగుణా
లవాలుంఁడుజనపాలనాత్తవిశాలయశుఁడు। వివిధసంపత్సమన్వితుఁడుధనా
ఢ్యుఁడు పరమార్థచింతనాపరుఁడువరుఁడు॥ గీ॥ అతనికైనమంత్రులుసుతులలం
చిరభ్యుదయము। శౌర్యగాంభీర్యధైర్యసుస్థైర్యవర్యు। లార్యపితృమాతృపా
సనానల్పమతులు। కేశవాద్యభిఖ్యలనొప్పుకీర్తిపరులు॥ కం॥ వారికిఁగడ
గొట్టియె। వ్వారికివర్ణింపరానివైభవలీలన్। వారనిసిరులవ్వారిగ। వారిజ
ముఖియొకటిభోగవతియనఁబొడమెన్॥ క॥ నరసురకాకోదరముఖ। వర
శోణాధరలమాటవరుసకుఁ సేనా। క్కారితయునత్తరుణీమణి! కరయఁగసరి
రాదుసూసహస్రాంశమునన్॥ గీ॥ మించుఁగొమ్మించుమించుసమిసిమిపసి
డి। పొడయునమృతంపుటడుసునఁబొడివిప్రొద్దు। నెలలమెఱుఁగిడి చెలిఁజేసెన
లువయసఁగ। గరగరికమేనితళ్కుఁ-చూపరకుఁ జెలువు॥ చ॥ కరములఁ బెం
దొడల్మొ,నము గానునుపికరులు, ధుద్వితీయమై। నెరులు,వికంఠ్యమై వెదపి,ని
గధువందము పైఁగవాకు,-,బొ। ట్టిరవుగమాకుమారసుతలెంచి ఘిరుందును
నాడివోఁగఁగం। ధరము,మరల్పునన్నగవు,నల్వగనల్పసృజించెనచ్చెలిన్॥సీ॥
ఇంబులై కలికివాలంబులై బెళుకుమీనంబులై తళుకునేత్రంబులలరు। పొన్నలై
జిగిపొన్నగిన్నెలై తిగుపొన్నగున్నలై బిగినన్నుచన్నులలరు। నెమ్మలై తమ్మి
వాదమ్ములై గ్రమ్ము మోదమ్ములై పమ్ముపాదమ్ములలరు। నిండులై మెండు
పూదండలై మెండొంటికండలై దండికై దండలలరు॥ చకట్నై చుకటురాఁ
బోల్చ కుఁ-సెకుఁలలరు। ముల్లెలై చిల్కకొల్కులై కొల్కులలరు। మేలు
లై,శ్రీలసాళులై వ్రేళులలరు। సౌరులై తారలై తీరుగో[illegible]॥ గీ॥ నెరులు
[illegible] సరసం గాని। శ్రుతులుగావవిశ్రీనిజప్రతు[illegible]ని। మోవిగాద
[illegible] సుధాప్రాప్తిగాని। కన్నెగాదదిజాళువామిన్న గా[illegible] [illegible]లత్రే
[illegible] నా,నసునసున। లా,సుదుటఁగాగ్రి,పొక్కుటెం[illegible] [illegible]సూత్రి
[illegible] ప్రు, కేలదీఘఁటంబుదోప। రవణిబుధులెంతురత్న[illegible] [illegible]చు॥

ఉపలబ్ధి=బుద్ధి. విస్ఫూర్తి=అతిశయము. సమాఘాతము=యుద్ధము.

సీ॥ కచకుచోరునితంబకమ్ములుగురువులు,లఘువులుతుందావలగ్నములుగ। కా
లుసేతులునాసవ్రేళులులఘురేఖ,లలఘురేఖలుకన్బొమలునుదురుగ। నగము
లుపాలిండ్లు,నలము వేనలి,నఖరంబులుశ్రీభగణంబులుగను। కన్నులుత్పలమా
లికలు,గతిజంఘలుమత్తేభశాలినీవృత్తములుగ॥ నారు, వేణియు, పదములొ
ప్పారునాగ। ఖడ్గపద్మబంధములుగాఁగలితచంప। కాదిమాలికాగర్భచి
త్రాంగమలర। సకియఁగవులెంత్రులక్షణశాస్త్రమనుచు॥ గీ॥ మొగమెసుదు
దర్పణమెల। నగవెకౌముదియనంగనయశాస్త్రముచూ। పగుచనులుపుష్ప
మంజరు। లుగగాంధికులెంచితత్తరుసతింగనిసన్॥ గీ॥ నడుముమాయ, కే
దారమునాభి, కుచయుగంబుశ్రీగిరి,కూర్మముకాళ్ళమీఁదు। మోవిమధురాం
కమనికాంచిపుర్వ్వబోడిఁ। దైర్థికులుదలంచెదీరుక్షేత్రచయమనుచు॥ గీ॥ప్రొ
ద్దునెలమోవిమోములబుధునిచేన। నారుకొప్పులస్వర్భానుసౌరి,చనుల। ఘ
ల్గునునిహస్తఁజేతులఁబదములార్ద్ర। గనులరేవతిగోరులమీనుశుభము। గొ
లిపిగణకులుసతిగ్రహగోళమనిరి॥ కం॥ తరమాపొగడగచెలిసుం। దరమాజ
డకంధరంబదరమామెడకం। దరమాపొక్కిలికాకో। దరమానునుపారు,ఘి
రుదుధరమందరమా॥ సీ॥ తరుణీమణీపయోధరకంధరంబులుదరముగాదె
న్నమందరమదరమ। లలనాలలామకుంతలకటీతటములుదరముగాదెన్నకం
ధరమధరమ। నారీవతంసంబునాభికాంగప్రభల్దరముగాదెన్నగహ్వరమవ
రమ। సీమంతినీమణీశ్రీపదకరములుదరముగాదెన్నపుష్కరమసరమ॥ తరు
ణీమధ్యోరులెన్నద్వాపరమపరమ। కలికినగుకన్నులంగజాకరమకరమ। కాం
తభ్రూమకొల్కులింద్రసంగరమగరమ। పడతితాఁకుచములుబంభరమభర
మ॥ వ॥ మరియుంబరమారుణకోకనదపాదమ్ములగు పాదమ్ములును,పాద
ప్రసాదగౌరవ తారమౌక్తికమణీసఖంబులగు చరణనఖంబులును, సుఖప్ర
చారాచ్ఛకచ్ఛపపదంబులగుప్రపదంబులును, సుపదాధికనేత్ర పర్వవృత్తా
నుపూర్వశాలిగర్భప్రభాసంఘంబులగుజంఘంబులును, లంఘితకరభ[illegible]
[illegible]కారంబులగు నూరుద్వయీప్రకారంబులును, సారపర[illegible]
[illegible]శ్లేష్మంబగు కటీతటశ్రేష్ఠంబును, వరిష్ఠోష్ణరుగ్రధాంగర[illegible]
[illegible]ము, అఘనాశనవేదీమధ్యదర్శనాసాధ్యంబగుమధ్యంబును, [illegible]
వద్యావర్తలావర్తగభీరశోభియగునాభియును, ప్రాభవదర్పితదర్పకప్రభా
[illegible]దరంబగు కృశోదరంబును, సాదరాశ్రితకాకోదరరాజవిరాజితము[illegible]
మరాజియు, రాజదుత్తుంగరంగత్తరంగమంగళానుయోగంబు[illegible] ప్రస[illegible]

విభాగంబులును, అనురాగభాగధేయస్తృపర్ణాంతర పర్ణపరమంబగుచర
మంబును, సురమాకరావక్రచక్రరుచినిచయవిజయవచనంబులగు దోర్మూ
లకూలంకషలిఘచకుచంబులును, రుచినిచయపించశిలాఖండలమేచకముచేచ
కచకాధికమరీచీసూచకంబులగు కుచచూచుకంబులును, వాచకారుణతరు
ణతాంబూలీ దళకనద్రుగ్జాలపాలనాశీలంబు లగుదోర్మూలంబులును, లీ
లాకీలితాత్మ భూతప్ఫుల్లసుమనోమాలికానుగంబగు భుజయుగంబును, అగ
ణితారుణకిరణమసృణ విస్ఫురత్ప్రఫుల్లప్రవాళపల్లవతల్లజకలితతుములప్ర
బలంబులగు కరతలంబులును, చలదమణానపాయంబులై తేబరువునంబండ
బారిపొసగు బెసరకాయలంబోలిన వకిసలయవశకంబగు కృశతరకరశా
ఖాదశకంబును, నిశికరకరవికసితనవకువలయ దళవిదళన పరిగ్రహసహం
బులగు కరరుహంబులును, అహీనసూనాంబకకంబువిచ్ఛోకబంధురంబగు
త్రివళీకలితకంధరంబును, సుందరైకభూతస్యగ్రోధఫలద్వయాభాపూరంబ
గు చిబుకభాగంబును, యోగీకృతశర్కరామృతమధురధురంధరంబగునధ
రంబును మధురసబంధు జీవానురాగసంధ్యానురాగ పుంజరంజితప్రతిప
దిందురేఖావైఖరీ భూయిష్టంబగునుత్తరోష్ఠంబును, వరిష్ఠావదాతకుంద
కోరకవరదంబులగు రదంబులును, ద్విరదరదచంద్రికాసహవాసంబగు హా
సంబును, భాసురముకురసుషమాకాండంబులగుగండంబులును, దండితగం
ధఫలీవిలాసముఖరంబగు గంధవాహశిఖరంబును, సుఖప్రచారఖంజనపాల
నాతిపాత్రంబులగు నేత్రంబులును, యాత్రావిచిత్ర మత్స్యవ్యుచ్ఛేపమా
నుషంగంబులగు శ్రుతిపతయాళూత్తమాపాంగంబులును, అంగజధనుఃప్ర
కటియగుకుటిలభ్రూకుటియు, పటితరశ్రీవర్ణసంకీర్ణంబులగుకర్ణంబులును
వర్ణనాత్యధికపాత్రశిత మయూఖరేఖాఖేటంబగులలాటంబును, పాటవప్ర
భాపరిపూర్ణపూర్ణిమాచంద్రబింబాననంబగు తిలకతిలకితమందహాసభా
[illegible]బును, సూనశరాభరణనిటలతటఘటిత మధుకరనికరమనోహర
[illegible]బులగు నలకంబులును, తిలకితసూర్యచంద్రాదిభూషణభూషితనభ
[illegible]ంబును సీమంతప్రదేశాంతంబును, కాంతనీలోపలఘనాఘనా
[illegible]శరీవాలవిలావిశాలావాసంబగు నాపాదపతన్దీర్ఘ[illegible]
[illegible]శంబును, భాసురవిద్యుల్లతాసారంబగు పరిమళితమల్లికా మలశరీ
[illegible]లిగి చిలుకపలుకులఁపలుకులందులకించి, కోకిలస్వరంబుకు[illegible]
[illegible]నయించి, గజగమనంబుగమనంబుననదిగమించి మించుసమ్మె

చుబోడిబాధత్వంబున క్షమకును, ధైర్యంబున నీహార సార్యంబునకునుఁ
గాంభీర్యంబునగలశార్ణవంబునకునుఁ, పాతివ్రత్యంబుననహల్యాద్యపతీసీ
తాదులకునుంబుసుడై పతిదైవంబునుంగూర్చిప్రార్థించుచు సకలసుగుణగణ
సదనంబై విశేషవిలాసలక్షణంబులసాక్షాల్లక్ష్మియనసొప్పి ప్రస్తుతప్రామా
ణ్యవర్ణనాకర్ణనాసాధ్యంబై లోకాతీత వైభవంబునఁదేజరిల్లుచుండెనని
వెండియు॥ శా॥ ఏతాదృగ్విధభాగ్యలక్షణ మనోభీష్టార్థసంధాత్రియై
వ్రాతస్వర్ణసవర్ణగాత్రయును నీపుత్రుండునుంగూడినన్। సీతారాము
లుసాశచీంద్రులనవాణీబహ్మలోనారతీ। చేతోజన్ములునానుమేశ్వరులు
నాఁజెల్వొందరేబాపురే॥ క॥ అందమునకుఁజందమునకు। నెందుకునుంద
గినవారినిద్దఱఁగూర్చం। గుందనమువణియునతికిన। చందంబగుఁగాదెరాజ
చంద్రా! తలపన్॥ చ॥ అనుడునమాత్యశేఖరునిసాదర మేదురమోదదృ
ష్టిసెం। పనుపడనిచ్చ మెచ్చివిజయాత్మజనాత్మజనాత్మనాత్మజుం। దనరఁగఁ
బెండ్లిదిన్నియుకుఁదార్చఁగనేర్పుదలిర్పఁబెట్టొ? మె। వ్వనిఘటనాసమర్థుఁడన
వచ్చునో? నచ్చినవిచ్చనావుడున్॥ శా॥ ఈసింబ్రగ్గడనల్కనేలదొరరేతే
డా! భవద్వాంఛయా। కానిమ్మానెర్పఁగాఁగలననంగాఁజాలుదుంగానదే!
వా! నన్నంపుముపోయివత్తునిటనున్నట్లల్లసంబంధసం। ధానంబుంగనుగీటు
లోసలుపుదుంజైవాద్వితీయుండనై॥ ఉ॥ నాదొరమంత్రిచంద్రునిమనంబున
మెచ్చివిశేషభూషలత్న్యావరవస్త్రవస్తునిచయంబులనెన్నియునేనిచ్చిసం।
మోదముపుచ్చియుచ్ఛ్రితచమూవిసరావళివెంటనంటిపో। గాఁదగుఁసంబ
ళంబొసఁగికాశికివాసిగనంపిపుచ్చినన్॥ వ॥ అతండునుం గతిపయప్రయా
ణంబులవారణాసీపురాంచలంబునకు మహాసేనాసమన్వితుండై మహాసేన
వైభవంబునంబోయి తనరాకచారులవలననెఱుంగంజేయుటయు విజయా
వనీశుండును యుద్ధోచితంబుగనెదురొక్కలువడసితోడంగొనిచని యర్ఘ్యాసన
విన్యాసనాదిసత్కారంబులు నిర్వర్తించినపిదపనాగమనకారణంబడిగినవృ
ద్ధామాత్యుండును॥ మ॥ జగతీనాథకులావతంసమ! ప్రతిష్ఠానేశుఁడాశూ
రసేన। నగజేంద్రుండు "నిజాత్మజుండధిగతానంతప్రభాయావనుం। డుగళా
భిజ్ఞుఁడునాగరాజునకునీడుంజోడుగూడంగఁదీ। రగునీకూతురుమిన్నభోగ
వతిఁగోరంబంపఁగావచ్చితిన్॥ వ॥ అనిననతండ మందానందమకరందబిం
దుసందోహకందళిత హృదయారవిందుండై యట్లయగుంగాతమని తత్సం
బంధంబునకియ్యకొనుచు నయ్యేకిమీనిపట్టుపదంబులు వట్టుటకన్న నొండెక్క

యుండు; భవదీశానుమతం బెట్లట్ల యగునని నమంత్రియు॥ చ॥ తమతమ బంధు
వుల్లారలు దాతలు విప్రులుగూడఁ జేరికుం। కుమమును సొమ్ములుం బసుపుకోక
లు రైకలు మామపేరుగాఁ। గోమరెకుఁ గట్నముం జదివి కోరిక లీరిక లెత్తఁ బి
ల్లనిఁ। దమలములిచ్చి పుష్పకప్రధానమొనర్చుకపోలమొఁబ్రోలికిక్॥ గీ॥ పో
యిపోయినవృత్తాంతమును సవిస్తరముగ నాద్యంతమును తనరాజునకును।
బూస గుచ్చినగతిఁ జెప్ప ముదము పడుచు । సదయుఁడాతఁడాతని మెచ్చి స
న్నుతించె॥ సీ॥ ఒకకొన్ని నాళులూరక పెండ్లి పనుల సందడినుండి యొకనాఁ
డు తగిన వేళ। మౌహూర్తికులఁ బిల్చి మంచి ముహూర్తంబు రహితంబుగా
వించి రహిం దలిర్ప। శ్రీమంతులగు తాము చెలఁగుచు సకుటుంబ పరివారముగ వ
చ్చి పడుఁడటంచు॥ జుట్టాలకెల్లను శుభలేఖలను వ్రాసి వియ్యాలవారికి నెయ్యా
మలర॥ లగ్నపత్రికలంపి తాలలిగ నంది। మంత్రి సామంత భృత్య సమన్వితము
గ । ఓపుల సేనలతోడ నా వృద్ధమంత్రిఁ । బిలువ నంపించి పెండ్లికిఁ బెద్దఁ జేసి॥
గీ॥ ఆత్మజోదంతకర్తవ్యతార్థములను । వ్యక్తముగఁ జెప్పి యొక్కవివిక్త
మందుఁ । దదనుమతిఁ గ్రిఁగ్రై సేసి ధరణివిభుఁడు । నిలిపెఁ బెండిలి పల్లకిం బలి
దలిర్ప॥ వ॥ ఇట్లధిక పరిణయకరణీయ పరికర సంభారసన్నద్ధంబు గావించి
సేనలతో వృద్ధామాత్యుం బురస్కరించి యతిరసఖ్యాతానంత వైభవంబున
సుముహూర్తంబునకుఁ దర్లి వెళ్ళి రానాజ్ఞాపించుటయు నతండును దదా
జ్ఞానుసారంబుగ వారణాసికి నేగుఁ బెండ్లి సేయుచు నేగి విజయకృత స
త్కారుండై తన దేశాచారం బిట్టిదయని యసిపుత్రికకు మంగళస్నాన
స్నాతక ప్రముఖ సత్క్రియాకలాపంబులు నిర్వర్తింపించుటయు నప్పుడు॥
మ॥ కృతవైవాహికకృత్యుఁడవ్విజయుఁ డట్లేసిక్ సగేసత్వవా । గ్విత్తధుర్తా
రసికత్తికాత్మజకు నుద్వాహంబు శాస్త్రోక్తప । ద్ధతిఁ గావించి రథంబులశ్వ
మును వేదండంబులుం దాదులూ । ర్జితభూషాంబర పట్టణాలరణ్యమర్పించెం
బ్రమోదంబునక్॥ వ॥ అనంతరం బవ్విజయభూమిపతి భోగవతికిట్లనియె॥
చ॥ కరకరి సేఁజుమీ వరుని గానక కత్తికిఁ గట్టి పెట్టితిక్ । బరుసగు నత్తవారి
సదనంబునఁ గాపుర మెట్లు సేతొనా । ముద్దు పెవుబిడ్డ కాన! విను పుట్టినయిం
టికి మెట్టినింటికి న్నేరుఁ గొనరింతు కానిపుడమ్మ్నవవాసికి వంక తేకుమీ॥ మ॥ వ
రునింద్రైవముగా గురూత్తముని గాఁ బ్రాణేశు గా మారు గాఁ । బరుగాఁ జుట్ట
ముగాఁ దలంచి తరులం బ్రాల్మాలక త్యంతముం । బరిచర్యాకలితస్వభావవ
శుచుం బ్రిష్ణాపరాహ్ణాదులం । బరుసం బాడినఁ గొట్టి నంబతికి మార్మాటాడ

కుండందగుక్॥ సీ॥ ప్రాణనాథుఁడు భుజింపక భుజింపకు భర్త జలమాడక
యమున్న జలకమాడు । నేతని ద్రింపక నిద్రింపక ధిపతి మేలుకొనక మున్న మే
లుకొనుము । హృదయేశు నెఱుక లేక పనిఁ జేయకు మలవాటు పడియున్న యది
య కాని। ధవునిఁ గ్రై సేయకకవయకు మెన్నడు పతిప్రోషితుండుగా వాఁడి యుం
డు॥ మగనికెప్పుడు మారాడఁదగదు సాధు। నెంగిళులు మెక్కఁగాఁ జను నేవగిం
ప । కతఁడు గొడ్డ గొనగొడ్డ గొను తుతుకమందఁ । గుతుకమందుముసద్భ
క్తిఁ గొనికుమారి॥ క॥ బొజుగులతో విధవలతో । రజకులతో మగని మిగుల
రాయుజెలులతోఁ । గుజనులతోఁ బోరాములు । గజిబిజియగు నప్పుడైనఁ
గాదొనరింపక్॥ గీ॥ మిండగీడునుగో వాడు మిసిమికాడుఁ । దానొకరుఁ
డెందు నేని యేఁడారసిలిన । నోరఁ జూడక మది కాల్య మొందసీక । తలనువం
చుక తొలఁగు నాతల్లి కాన॥ చ॥ వికవికమంచు నుండకుము వేషము వేయకు
మొండుచోటికిక్ । మకమకలాడి చీటికిని మాటికిఁ బోఁ కెవు డెట్టి చోఁ బకాల్।
పకపక నవ్వఁ బోకలరఁ బాంసులపిల్చినఁ బలుకేరితోఁ । జకచక మాటలాడ
కగుచైవుల నేమరకుండుమమ్మరో॥ క॥ పరపురుషులెంతసుందర । తరులైన
నందరులటంచుఁ దలఁచెత్తకుమీ । వరుఁడెంత హీనుఁడైనను । వరదైవంబ
నుచు నమ్మవలెనమ్మాయీ॥ ఉ॥ వేకువ నిద్రలేచి తన పెన్మిటి కత్తకు మామకిం
టనా । నాకులకుం గురూత్తములకన్నిలి మొక్కి కడే ప్రత్యహంబునుక్ । పీక
దొలంగి కాల్యకరణీయముల న్నెరవేర్చి పేర్చిలో । నైకపవిత్రవృత్తయని యె
త్తరిఁగీర్తిఁ బొందుమందిసీ॥ వ॥ అనిమఱియుం గరితలకుఁ గఱపఁదగు బుద్ధు
లు వేనవేలెన్ని యేఁగల వవియన్నియు నుంగఱపి వృద్ధామాత్యుఁ జేరం జీరి భో
గవతిం జూపి యిట్లనియె॥ చ॥ ఇదికడుముద్దరాలు సతికింతయు నోర్వదు తల్లి
దండ్రిచా । టుదిగడఁ జేరఁ జెల్లరఁ దటుకుకున నేర్వని మాటలాడునె । య్యెద
నున నెట్టులుండనగు నయ్యది యేమి యెఱుంగదకటా । బదరెడు నత్తమామ
లకు భర్తకు నెట్టుల సేవ సేయునో॥ శా॥ క్రంటం బెంచితిఁ బెద్దఁ జేసితిని నాగ
స్వామిచేఁ బెట్టితిం । గంటే యింకిటమాది గాదు సుమి యిక న్యావత్సంబు
మీ । వెంటన్వచ్చెదు మీదవారెవరొనీవే తల్లివై తండ్రివై । కంటక్ ఱెప్పనఁ
దప్పసైచి కరుణం గాపాడఁగాఁ జేయవే॥ మ॥ అని యెన్నో పచరించి ధీసచి
వు చేనకొమ్మ చేవై చియ । ప్పనగావించి హిరణ్యరత్నపటసంపద్వస్తుపుం
జంబుతో । ఘనసేనాసచివావనీసురులతోఁ గట్నంబులం బెట్టిచా । లనవీనం
బగసారెబం చెనధికాహ్లాదంబు సంధిల్లగక్॥ వ॥ ఇట్లు పంపిన పిదప శూరసే

నామాత్యుండుభూరిసేనాసమన్వితుండై భోగవతింజతురంతయానంబునం
గూరుచుండంబుట్టియతివిభవంబున విజయరాజేంద్రుని వేడుకవీడుకోలువడ
సికతిచిద్దివసంబులకుఁ బ్రతిష్ఠానంబునకఱిగి శూరసేనునకుఁ గోడలింజూపి
ననతండునువిజయకృతమర్యాదలకలరి, కొడుకుపడతితనపడతినగరికనిచి,
కాశీశామాత్యభృత్యసామంతాదుల కనేకబహుమానంబులొసంగి, నిజప
దంబునకుఁబుచ్చివృద్ధమంత్రిమన్నించి సకుటుంబముగానత్యంతకౌతూహ
లాయత్తచిత్తుండై రాజ్యంబేలుచు సుఖంబుండెనంతట॥ క॥ అశ్రాంతనుత
సతీజన । విశ్రుతమైవన్నెగన్నవిజయాత్మజదా । శ్వశ్రూశ్వశురులకనిశ
ము । శుశ్రూషయొనర్చుచుండెఁబాపరహితగడన్॥ వ॥ అందులకత్తమా
మలత్యంతసంతోషాయత్తచిత్తులగుచుండిరాసమయంబున॥ సీ॥ మగరాల
చకచకల్దెగడుగోడలసౌరుగలలోనిమేడలోనలరువాడు । నిగనిగలాడుపం
దిరిపట్టిమంచపుఁదూగుటుయ్యేలలపైనూగువాడు । గమగమవలచుచొక్కపు
పునుఁగుజవ్వాజిగందంపుజలువలఁగదలువాడు । నవరత్నకీలితనవకంకటా
దిభూషణభూషితాంగుడైదనరువాడు॥ గీ॥ అతఁడునాగేశ్వరాహ్వయుఁ
డధికవిభవ । కలితపరిణయుఁడొకనాఁడుగన్నతల్లి । దంద్రములనుఁజేరిమత్స
హధర్మిణిసతిఁ । గనులఁబెట్టరిదేమి? నాకనుచుఁబలికె॥ వ॥ అనిపలికిన
కొడుకుపలుకులకువగచి తల్లియగునదియొక్క ధాత్రికంబిలిచి నీవుభోగవ
తీనగరంబునకుఁబోయి నీయింటియాతండుపీనులకంటె యాతడయనితెలిపి
యుత్తరంబువడసితత్తరంబునరమ్మనిననదియునట్లయనివిజయరాజ నందినిక
డకుఁగడకంజనివిజనంబుననసునయవాక్య పూర్వంబార్తస్వరంబుననయ్యం
చుకయుంగొంచకచెప్పిననప్పతి వ్రతాతిలకంబును॥ ఉ॥ దైన్యమునొంద
నేమిటికిధాత్రిమానుషికిన్మనుష్యుఁడ । నోన్యముఁబాయరానినెనరంటఁ
గఁజేసెడునాథుఁడౌటసా । మాన్యముభూతలేశ్వరుకుమార్తైకనాకుహ్వా
దీశుఁడైజగ । న్మాన్యుఁడునాగరాజగుటనాదగుభాగ్యముకాదె? ధాత్రి
కా॥ గీ॥ భోగపతికినాకుభాగధేయంబగు। భోగితోడఁగూడిరాగభోగ।
పూగమందుఁజెల్లబాగగువిధిగాని । యాగపెట్టులగునునాగయాన॥ క॥ అ
నమెచ్చిహాదివచ్చెద । నసిచనిసతిపతులకుఅలనత్రసులవార్తల్ । వినిచితద
నుమతిసతిఁవో । కొనిపోయెందిరుగవచ్చిగొనబుసనటకున్॥ ఉ॥ భోగవ
తీసతీమణియుఁబుణ్యయశస్కులనత్తమామలన్। రాగమురాగఁజూచితన
రాకఫలింపఁగృతోపలాలనా । వాగనుమోదిమైయనుభవత్సదృశుల్మహా

నీయులెట్టిచో । నీగతిదైవకృత్యమునకింతయువంతవహింపఁబాడియే॥
గీ॥ కనుకవిధికివగవఁబనిలేదుమనకింకఁ । బాముసామినాదుప్రాణనాథుఁ।
గంటఁబెట్టుడంటివంటిలే । ప్రియంబు । గాయమెడలకుండఁగాయఁగా
చి॥ చ॥ అనవుడుసమ్మతించివిజయాత్మజనాత్మజుసౌధవీధికిం। గోఃచని
సౌరసేనియడుగోః భవదీశుఁడుచూడుమంచుఁజూ । పినపరనాథసూతి
యతిభీషణవేషునహీశుఁగన్నులం । గనుగొనినివ్వెరంపడెనికామభయాకు
లమానసాబ్జయై॥ మ॥ కడకంజేతులుగాఁగలించుకొనియుక్కంజాతపత్రా
క్షియ। ప్పుడునాగేశసదేశదేశమునకుంబూర్ణానుమోదాత్మయై। వడిగాఁ
బోయిసుగంధబంధురసుమస్వర్ణాసనాసీనున । ప్పుడుచుంబ్రియప్రాణ
నాథుఁబలికెంబాదంబులన్వ్రాలుచున్॥ వితతాస్వప్నమహాప్రభావవిలస
ద్వేషా! భవత్సేవయా । నుతిపాత్రాస్మిమమత్వమేవగతిరన్యోనాస్తిదే
వఃపతి । వ్రతచిత్తాంప్రతిగృహ్యమాంకరుణయారక్షస్వజీవేశయం। చతి
మోదంబునశయ్యఁజేరిపతితోనత్తన్విహత్తైన్మనీ॥ క॥ అనుదినముహావభా
వము । లనువడనుచితప్రకారమత్యాసక్తిం । దనువుచుఁగ్రీడించెడునవ్
వ్వనితంజిల్వపరితోషభరితంజేసెన్॥ గీ॥ అటులఁగొన్నిదినములఁజిగినయ
ప్పుడు । తత్ప్రభావగరిమధరణివరుని । వరకుమారుఁడధికతరపూర్వవిజ్ఞా
న । కలితుఁడగుచునొకటఁజెలికిననియె ॥మ॥ తరుణీ! నీపరిచర్యకేనలరితిం
ద్వత్కీర్తిలోకత్రయిం । దిరమైవర్ధిలుగాతమేగరితలున్నీతోటిసాటౌదురే।
వరమేమీఁగలనాఁగలాడనికనీభవ్యప్రసాదంబుచే । నరచేతఃగనఁబోచెఁ
బూర్వభవముగాత్యుగ్రశాపోక్తియున్ ॥ఉ॥ నావుడజెట్టిదెట్టిదివినందగి
నట్టిదయేనిఁజెల్పుమో । దేవర! యంచువేడినసతింబలివలెఁడు జేవి! దే
వియయుం । దేవరనర్మగర్భములఁదేరుచునుండగహస్తకంకణం । బైవెలు
గొందునేనుదరహాసముఁజేసితిగర్వినైసతీ॥ గీ॥ భోగవతికినీకుభోగవత్యభి
ధాన । కాత్మనాథుశేషునాత్మజాతు । నన్నుమత్తుఁగినిసినరయోనిఁబుట్టు
రా । పాపి! యనుచుహరుఁడుశాపమొసఁగె॥ క॥ శప్తుడనైయేనప్పు
డు । గోప్తాత్వంపాహిదేవకుటిలంగర్వా। లిప్తంమామనివేడుడుఁ । దృ
ప్తుండైపలికెదేవదేవుఁడుగరుణన్॥ సీ॥ అడలకునాగ! నేయాడినయది
పృథాపోవదింకిటనీవుభూమినొకట । రాజేంద్రునకునాగరాజవైజన్మిం
చిసతియగునీభోగవతికతమున । లలితపూర్వజ్ఞానకలితుఁడైతననుచుసత్తే
త్రతీర్థముల్సకియతోడఁ । దిఱిగియాడెడుచోఁబవరగౌతమీతీర్థమునఁగడతే

రునీబోజుగురూపు॥ విదపపురుషుఁడైకొన్నాళ్ళుసుదతిఁగూడి। యవనిసా
మ్రాజ్యవిభవంబులనుభవించి। తుదకుమఱియునునన్నుఁజేరిపొదలుదనుచు।
శాపమోక్షముపలికెనోసాధ్వీతిలక॥ క॥ గరితా! వినుమది గావున। దుర
వస్థంబొగలువారిఁదొడిబడనరయుం। గురుతరధర్మంబనిననుఁ। బరితప్త
నిఁజేయుతీర్థపదములకేఁగన్॥ వ॥ అనిపలికినంబరమానందభరితాంత
రంగమైయమ్మంగళాంగియంగీకారంబపాంగంబులఁదెలిపి, తద్వృత్తంబ
త్తమామలకెఱింగించియుత్తరంబుపడసి, తీర్థయాత్రాచణశీలమైతదను
కూలాలంకారాలంకృతయగుచుఁ గతిపయజనసహాయంబునఁబతినిందోడఁ
బెట్టుకొనిదేశాటనంబుసేయుచు, సప్తద్వీపసముద్రముద్రితంబులగునంగ
వంగకళింగ కాశ్మీరకాంభోజసౌవీరసౌరాష్ట్రమహారాష్ట్ర మగధమాళవ
నేపాళ కేరళ చోళ పాళ పాంచాళ గౌళ మళయాళ సింహళ ద్రవిళ
ద్రావిళ పుళింద లాట మరాట కర్ణాట నాట కల్హాట పానాట పాండ్య
ఘూర్జరయవన బర్బర విదర్భ కేకయకోసల కుంతలకురుజాంగ లాంధ్ర
సైంధవాది నానావిధభాషా భూషితషట్పంచాశద్దేశంబులును; చూతకే
తకీవేణువైణవజంబుజంబీరవంజులకుంజరాసనపనసపున్నాగనాగ, నాగ
రంగ, నారంగ శారద కోవిదారకుంద మందార పిచుమంద కందరాళ
నారికేళ బాలరసాల సాలకోలమాలతీతమాలాది కుంభినీరుహసంభృతం
బును, గజగవయసింహశార్దూల గండభేరుండసైరిభమృగాదనవానరా
చ్ఛభల్లమృగపృకశుకపికచంచరీ కోలూకకాకకోక కేకీకలహంసాదిసంకు
లంబును, నగులోకాలోకత్రికకు దస్తోదయహిమవద్వింధ్య మాల్యవత్పా
రియాత్రకగంధమాదనాదిశైలంబును;బదరికారణ్యనైమిశారణ్యద్వైతా
రణ్యాదివివ్యారణ్యంబులును;గంగాతుంగభద్ర, యమునసరస్వతినర్మదసింధు
కావేరివేత్రవతివేగవతి, కృష్ణవేణి, భవనాశని తామసహారిణి, తామ్రప
ర్ణిభీమరథీబాహుద, సరయుభోగవతిపార్వతితాపి పయోష్ణివిశోకవీత స్తి
తిచంద్రపుష్కరిణి లోనగునదులును; శ్రీశైల, కాశీ, కేదార, శ్రీకాళహ
స్తీశ్వరపట్టసగయా, ప్రయాగ, కురుక్షేత్రబదరీనారాయణాయోధ్యామ
ధురా, మాయా, కాశీకాంచ్య, వంతికాద్వారవతీ శ్రీకూర్మశ్రీరంగమం
గళాచలజగన్నాథశేషాచల సింహాచలారామపంచకాది దివ్యక్షేత్రంబు
లును, తిరిగితిరిగి, దాటిదాటి చూచిచూచి సేవించిసేవించి విసికివే
సారి పోవుచుంబోవుచు నొక్కచోటనైనను భర్తృశాప విమోక్షంబు

గామి మిగులంబొగిలి మగనిమోచుచు నాచంచలాక్షి యక్షీణక్షైర్యం
బున భారతవర్ష భూషణంబగు నాంధ్రదేశంబున వింధ్యావాగ్భా
గంబున ధర్మపురీపరిసరంబునఁ బ్రాక్సముద్ర గామినియగు గోదా
వరీ తీరంబునకుంబోయి తత్తీర్థంబున సంకల్పపూర్వక స్నానదానాదిస
త్క్రియా కలాపంబులు సభర్తృకంబుగానొనరించి, తత్తీరంబుననొకశివ
లింగప్రతిష్ఠఁగావించిషోడశోపచారంబులంబూజించిప్రార్థించియిట్లనియె॥
మ॥ అకటా! ప్రొద్దుమొగంబదెట్టిదొకనాడైనఁగడంగంగఁజూ। డకలో
లోగిలినేరికంటఁబడకుండంబొల్పు రాజన్యపు। త్రికకున్నాకుభరంబుగాఁది
రుగుదిగ్దేశాలలోనెక్కడే। నొకచోఁబాములువాయఁబామునరుఁడైయుం
డండుగాశైవమా॥ కం॥ నిడుపడనిపుడమిఁదెలుపక। బుడుతప్పటినుండివలె
నిపుడుగోష్యముగా। నిడుకొనకరవ్వగానిటు; కడుపొలముల కేనటంచుఁగ
దిపితినయయో॥ సీ॥ శ్రీవిశాలాక్షిహృత్ప్రియుఁగాశి విశ్వేశుఁగనికొల్చితిని
మణికర్ణికానాడి। భ్రమరాంబికేశుశ్రీపర్వతమల్లేశుఁగనుఁగొంటిఁబాతాళ
గంగనాడి। గిరివర్ధనీమనోహరునిరామేశ్వరుసేవించితినిమహాసేతువాడి।
భద్రకాళీశునిఁబట్టసవీరేశుఁగొలిచివేడితిభద్రకుండినాడె॥ మరియుధరనె
న్నియేనగునరయనన్ని। తిఱిగిచూచితినాశనేదేశమునను। నానొసటిగీటదె
ట్టిదోకానికష్ట। మెడలఁబతిశాపముడుగదేనేమిసేతు॥ వ॥ అనివగచుచుగొ
తమిదికుఱ్ఱమొగంబై॥ చ॥ పతియటతాఁచుశాపముడుపంబుడమిందిరుగా
డునంటరా। సుతయటతాబళాయిటులఁజూచియెఱుంగముతల్లులార నా।
సతమగురట్టుతోఁబ్రతుకజాలనుగంగమతల్లి! నన్ననీ। కృతముగనుంచుకొ
మ్మనుచునేటఁబడంగమకించునంతలోన్॥ చ॥ మెడఁదగిలించుకోబడినమె
త్తలమేగలనాగరాజువే। విడివడినీటిలోఁబడిగుభిల్లునముల్గుడుశాపమోక్ష
మై। పడతిసమీపదేశమునవచ్చిప్రకాశిలెభవ్యదివ్యరూ।పుడునవభూషణాం
గుఁడగుపూరుషుఁడైతెరలోనిబొమ్మనాన్॥ సీ॥ కన్నులుజెవులంటఁజెన్నుమీ
గనివాడుకన్నులుజెవులంటఁజెన్నుమీరె। గూఢపదంబులగొనబుగాంచనివా
డుగూఢపదంబులగొనబుగాంచె। ముక్తకంచుకుడయ్యెముఱిపెమందనివా
డుముక్తకంచుకుఁడయ్యెముఱిపెమందె। నమృతముగాస్యుఁడైయలరనియ
ట్టివాడమృతముగాస్యుఁడైయలరుచుండె॥ చిన్ననాటివెమాటలుబెద్దనాటఁ।
దరిమెఱిగెదునట్లర్థగౌరవమున। మొదలఁబొదలనిపదములెపిదపఁబొదలె।న
నఁగదీపించెనారాజతనయుఁడపుడు॥ ఉ॥ అట్టులఁగామరూపధరుఁడైపర

మాద్భుతదివ్యవైభవం। బుట్టినపడంగఁబొల్చుచునుగ్మలిఁగూడుక[illegible] వా
రిచే। నెట్టనరానియట్టినుతులెన్నయుసన్నయశాలివొందుచుం। బుట్టినయిం
టికేగితనపూర్వచరిత్రముఁదెల్పెఁదండ్రికిన్॥ క॥ జననియుజనకుఁడుగౌడ
లిఁ। దనయునిఘనతరముగాఁగదమకౌగిళులం। దనుపుచులాలనవచనము।
లనువడసంతోషభరితులైరికుమారా॥ చ॥ అపుడుకుమారుఁడిట్లనియెనత్త
లిదండ్రులనయ్యలార! నే। నిపుడుసతీసమేతముగనిచ్చోటువాసియథేచ్ఛగా
నుమా। ధిపుఁగొలువంగఁదన్నిలయదేశముఁజేరఁగఁబోవువాఁడన। న్నృపగ
దురంగసంభవుఁడనికేరినవారనిరిట్లునారదా॥ గీ॥ గొడ్డువీఁగికన్నబిడ్డఁడ! పడ
రాని। పాట్లుపడియకాఁదెపడసితిమిట। పొకఁజెవికియున్నముకాఁకలిమి
డుకల। మమ్ముఁవిడుతునననుటమంచిదటర॥ వ॥ భవదేకపుత్రులమైజరాతు
రులమగుమమ్ముఁగన్యానుకంపాతిశయంబునసరసిభరియింపుచుఁబూజ్యసాం
మ్రాజ్యవైభవోపేతుండవై కొడుకులంగనిమమ్ముఁగడతేర్చి కడపటఁగొం
తకాలంబునకుఁ బరంధామంబగుపరమేశ్వరపురంబున కేఁగుదెంచి మా
తోఁగలసిమెలసియుండవచ్చుననిన తనయుండునుం బితృవచనంబులకుమా
రాడజాలకందులకియ్యకొనియె ననంతరంబ॥ సీ॥ నిజభుజాశ్రితధారుణీ
భూరిభారమాత్మజునందుశూరసేనజనభర్త। దగిలించితత్పోష్యుఁడగుచిం
తకాలంబుమునిసకళత్రుఁడైతనువుఁదొరగి। పరలోకగతుఁడయ్యెఁబదఁపడి
నాఁగనతెలిసిపితృలకూర్ధ్వదేహికములు। క్రియలాచరించిసత్కీర్తిదిక్కుల
బర్వసకలజనానురంజకముగాఁగ॥ వసుధఁబాలించిపెక్కేండ్లువైభవంబుఁ
లనుభవించుచునిజపదమందుఁగన్న। సుతులఁబదుగురనిలిపితాసుదతిఁగూడి।
శివపురంబునకేఁగెనోభవవిదూర॥ వ॥ అదిమొదల తీర్థంబు నాగతీర్థంబు
నాఁబడెనాగేశ్వర కాళేశ్వరాభిధానంబులభోగవతీప్రతిష్ఠితంబగు మహా
దేవలింగంబులొంగారు; కాళేశ్వరంబనునపరాభిధానంబుననొప్పు నాప్ర
దేశంబునసలిపిన స్నానదానాదికంబుసర్వసంపత్ప్రదం బవ్వాలస్మరణమా
త్రనసర్వసిద్ధికరంబగుమాతృతీర్థంబు చూపట్టుఁదత్కథావిధానంబెట్టిదనిన॥

మాతృతీర్థ వృత్తాంతము.

ఉ॥ మునికులదుగ్ధవారినిధిపూర్ణనిశాకర! విన్మద్వాపరా। దినొకట
బూర్వదేవతలుదేవతలుంగడుఁబోరుపోరిరం। దుసురలోడిరక్కసులతో
రపుదాడిమికాఁగరాకతు। త్తనివడిఁదోకదీయఁబరుగారెడుపిచ్చుకలట్లైరెరి
సూ॥ వ॥ ఇటులంగాందిసీకులై పలాయమానులగుచుమేనుకందితిరిగిచూడక

వ్వేలుపులునా సొష్టపుటంబులెత్తి యనుపహ్వయనిబెట్టువెట్టునూర్చుచు[illegible] దట
తటంగుండియలుగొట్టుకొనఁ దట్టతడంబడుచు నెట్టకేలకుందోరిదోరికైలా
స్థితిన్ రథమిలం దండప్రమాణంబుగా । కానందంబుగఁ జక్కనై నిలువగో
త్రాధీశ్వరుం డిమ్ములం । చౌనఃపున్యము గాఁగ దాకు నముచి భ్రాంతాద్రు
లన్ శత్రులం । దానా సంయమనీపురాతిథులగా దర్పంబునం జేసెఁగా॥ మ॥ ర
థులున్ సారథులుం గరుల్ హయులు రారాజుల్పదాతుల్మహా । రథముల్సాదిని
షాదులున్సమసిపోఁ ద్రస్తాత్ములై చిక్కువా । ర్వృధులాత్రింబరవంగఁ బోరు
డిగెన వ్వేళన్ సుపర్వుల్మనో । రథసిద్ధిం గొని మెచ్చి రా దశరథున్ రాజాధిరా
ట్సారథున్॥ క॥ ఈతీరున విజయముఁ గొని । భూతలపతి దేవతాప్రపూ
జ్యుండగుచుం । గౌతుకమున వీడ్కొని సా । కేతంబునకరిగె మహిషి కేలఁ

కలఁ బొదలన్॥ వ॥ అరిగి నగరు కడ నవతరణంబు సేయునపుడు తేరోడిగి
ల్లుటయుం గని రాజతల్లజుండు డిల్లపడి యప్పల్లవాధరి నిది యేమనిన నా మ
సంగ్రామంబున । దన చేసిన దంతయు నెఱుంగించిన సంతసించి యతం డిట్ల
నియె॥ మ॥ అతివా, నీకతనం గదా రణమునం దాదిత్యశత్రుక్షయం । బతి
శౌర్యంబునఁ జేసి వాసవిబుధేంద్రాద్యాసనస్థుండనై । స్తుతియింపంబడి దేవ
దత్తకుసుమస్తోమేష్టగంధంబుది । క్తతిఁ బర్వంజను దెంచి నానిటకమర్త్య
ప్రాభవం బేర్పడన్॥ గీ॥ సకియ, నీదు సాహసమునకు మది మెచ్చు । వచ్చె
రెండు వరములిచ్చువాడ । వేడుమనిన పడతి వేడెద వలసిన । యప్పుడంత ద
నుకనట్టి యుంచు॥ వ॥ అనిన నట్లయగుం గాతమని యనేకచీనిచీనాంబరా
భరణాదులు కానుకలొసంగి మహిషీత్రికసమన్వితుండై పూజ్యసామ్రా
జ్యం బేలుచు సుఖంబుండె॥ లయగ్రాహి॥ అంతట వసంత మనిరంతరశకుం
తరుత తాంతమతికాంత ముషితాంతకృతపాంథ। శ్రాంతముకృతాంత దిగు
పాంతమలయాంతరనిశాంత భవ సంతతసుశాంతతరవాతా । క్రాంతమతి
శాంతసీమవంతము వనాంతతరుకాంతమలకం తునకు సంతసము సింధు
క్లాంతముపొలంతులకుఁ గాంతి దమనంతగుణవంత మొగిరఁ తుగొనె నెంత
యును నంతన్॥ సీ॥ మావిపూఁదేనెలను త్రిలియలి గాయకాళి సుస్వరములఁ
నోలిఁ బాడె । శుకశారికాదిసచ్ఛకునసంతానమై తాళికాళిఘనశబ్దములఁ బ
లికె । జివురాని మదిలియుచ్చైస్స్వరంబున వనప్రియకోటి కాహళశృతులఁ బ
ట్టె । తెకరులల్లార్చుచు నాక్కొటఁ గొలకులహంసకాంతాళి నాట్యంబు
లాడె॥ నట్టియామనిసంతసమావహిల్లి । మన్మథోత్సాహజనకుండు మాధ
వుండు । సొగసులకు నెల్లఁ దానకమగుచు నెప్రడు । వెలయుచున్నట్టి వనల
క్ష్మిఁ బెండ్లియాడె॥ క॥ అలమాధవుఁడు వనేందిర । సలలితగతిఁ బెండ్లియా
డు సమయమువంపుం । దలఁబ్రాలుజల్లుకొనిరను । పొలుపున నలరారె మ
ల్లెపూలు ధరిత్రిన్॥ గీ॥ మాధవునిఁ గూడఁ గమకించి మలయమునము । తోవ
నేందిర తొల్లింటి తోపుచీర । విడిచికొత్తం గెంపుచీరఁ దాల్చె ననఁగఁ । జె
ట్లఁ బ్రాఁయాకులూడి కెంజిగురులలరె॥ వ॥ అట్టిసకలశృంగారసమాగమం
బగు వసంతాగమంబున నొకదివసంబున॥ మ॥ కలపంబద్దిన నీలి కోకతల
పాగా పీలిపూఁదావళం । బులు సింగంబుల చుంచుదండ కడియంబుల్లేడి లేఁదో
లు కా । శెలువిండ్లమ్ములు కత్తులీ బెలలరుం జేకట్లు బెన్నెమ్మికుం । చెలువుం గ
న్గిన చెంచుఱేడొక డువచ్చెన్ రచ్చకున్మ్మెచ్చటన్॥ వ॥ వచ్చి రాజదర్శనంబు

గావించి, జల్లులునుం, బుసుగు పిల్లులును, లేడి పిల్లలును, బికిలిగఱు లనల్లిన బాణంబులునుం, గస్తూరియుఁ గుస్తుంబరియుఁ జారపప్పు వెదురుబియ్యమునుం దేనె పెరలులోనగు కానన సంపాదితంబులగునవి కాను కలువట్టి నెట్టికొన మోప్పు కేలు ఫాలంబునం జేర్చి పేర్చినభక్తినిట్లనివి న్నవించె ॥ఉ॥ జియ్య, హసాదు నామనవి చేకొని చిత్తమునందలంపుమా । యయ్యలకొండఁగారడవి నాకులనల్లిన యిండ్లగూడెమం । దెవ్వ్యేడకైన మీకరుణ నేసతమంచుఁ దలంచుచున్ననక్ । బయ్యన చెంచుఁ జెంచుదొరబ ల్వగు నేర్పుగలాఁడ వేటఁలక్ ॥శా॥ సామీ! యీమనిదీమసంబగుచు నెంచం జెల్లి మూకారును । స్వామిల్లందలిపూపుతేనెచిగురుం బండ్లుంగడున్నెక్కి-డు । త్తామై తేటులుకోయిలల్చిలుకలుం దాదావుగాఁగూయుచో । మే మెప్డున్నడయాడుచుందుమడవిన్ సేమముంగోరుచున్ ॥సీ॥ తుంటరితావు లఁగట్టినంటినకస్తూరియసలు వెన్మేనులనలదియలది । సింగంబు డెబ్బవి చ్చినకరితలరాలుముత్తెంపు పెత్తులహత్తిహత్తి । యేకలంబుల మోరమె గదోపులును గూలు వెదురుబియ్యము కూడు బాదవిబాదవి । మెలుగులుదీ సిమాయిండ్లఁ బెట్టినపుట్టజున్నులుచవిబుట్టజుట్టిజుట్టి ॥ సుదతులనుఁగూడి యొనటులకదుపులందు । నిసుకతిన్నెలఁబులిపొదరిండ్లఁదరుల । నాకుఁటిం డులసుఖముగానను దినంబు । నాటలాడుచునుందు మోయయ్య మేము ॥మ॥ ఒడయండా! వినుమాదువంగడమునందొక్కొక్కడున్వేటకై । నడయాం డంజనునప్డుసింగము దురైనం బారివేఁబట్టి పైఁ । బడిచుంచుంగొని మేనిచమ్మ టలిలంబారంగనూర్పులడుం । బాడమం గాటసవారుచేసెడుమదిన్మో దంబు రాడంబునన్ ॥ఉ॥ వేటల నేర్పరుల్జనులు వేగురునాసుడినుండికొల్వ గాఁ । దోటకువీటికెంతయునుఁ దోడనివీడని వేడ్కబిడ్డలం । బోటులఁ గూడి సౌఖ్యములఁ బొందుచు గూడెము గట్టుకుంటిమే । నాటికి వేటవంకన యినందయసేయకపోతిగాదొరా ॥వ॥ అనిన విని మనంబున నానందంబు పె నంగొనదశరథుండెల్లి వేటకై మీ తోటకరుదెంచెదఁ బొమ్మనిబహుబహు మతులిచ్చి యంపిపుచ్చి మఱునాఁడరుణోదయంబున సాకల్యంబుగఁ గాల్యకర ణీయంబులు నిర్వర్తించి మించిన వేడ్కనశేషవిశేషాలంకృతుండై గంధవా హబాంధవంబగు నొక్క మహాసైంధవంబు నెక్కి కొనిపెక్కురు వేటకాండ్రు చివ్వంగులబోనులురులుబిచ్చుకత్తెలీటెలు కుక్కలు డేగలులోనగు నాఖేటన సాధనంబులం గొనిబలసి నడువ నడవినడిచి ఢక్కాహుడుక్కాదులం బట్టి

తోలించినమృగాదులు బయలు వెడలెనపుడు మృగయులు ఘోరసారమేయం బులచాఁరింబడినకోలంబుల శూలంబుల నొంచియు, డేగలడీకొలిపిపిట్టలంబ ట్టియు, నురులురువడించి హరిణాదులం జదిపియు, జివ్వంగులవిడిచి మృగం బులవధించియు ననేక విధంబుల వేటలాడుచుండిరా సమయంబున ॥గీ॥ డేగ బారినిఁబడక వేఁవేగఁ బారు । పారువమ్మునకైవమ్ము పారిపారి । భీరుడూ ర్చుచుఁకరసంజ్ఞ భూరమణున । కెఱుఁగఁ జెప్పినవిన్వంకనరయకతఁడు ధరణిసీడనుఁబట్టియదానినడచె ॥మ॥ బలుతాఁచాటుగఁ బీటవెట్టుకుసికొ ల్పక్ సింగములొచ్చిలిజా । గిలపుంగుక్కలు రెండు రెండుకడలక్ గీపెట్టుచుక్ బట్టరా । నలకం తేనవకాశమీకకడిమిక్ గవ్వించుచెవ్వారికిక్ । జలుపె క్కించెదు పందిమూరగతుడైచానేసె రాజమ్మునన్ ॥కం॥ వెడవెఱ్ఱిటుంబడి కోల్పులి । వడిఁగాండ్రని పారియొకనిఁబట్టుడుగనివెఱ్ఱి । ల్మిడిజనివీకంబె బ్బులి । నడిదంబుననడచెనొడయఁడౌరాయనగక్ ॥గీ॥ ఆకొన్నసింగమొ క్కడు । వీకంబతిమీదఁబడు [illegible] విచ్చుంగత్తిక్ । లోకులు మెచ్చగదానిం దేకువజెడఁగోసెనొడలుతిలలంతలుగక్ ॥వ॥ ఇట్లు వివిధమృగవిహంగమవ ధంబాచరించియు నాఖేటఖేలనంబునందనివిసనక వ్వసుంధరాధురంధరుండ వ్వనంబునం బాఱునొకనదికిం గుఱువడిఁగట్టించియాలోనాలోనికిన్నీరువట్టునం జే రినమృగంబుల నేలమాటునం బొంచివధించుచుండునవసరంబున ॥శా॥ గంగా స్నానము సేయఁబోవుచుఁగడుం గాంతారమార్గంబులం । దుంగష్టంబు లకోర్చి మెట్టుకొనుచుం దూరంబునందుండి సా । రంగవ్యాఘ్రిమృగాదనా థమృగఘోరంబయ్యరణ్యంబుఁ జే । రం గావచ్చెఁగుమారుఁడొక్కరుడు దోరాఁదల్లియుండండ్రియుక్ ॥గీ॥ అల్లకారుటడవి మెల్లనసుతుఁ డూత । గాగనడుచునపుడుఁగనకవినక । పొంకుచుండునట్టిముకాలి ముదుకలిఁబ డుగులిట్టులసిరికొడుకునరసి ॥మ॥ కొడుకా నేడతిదూరమున్నడచుటంగో డమ్యోఁబాదంబులం । గడునెఱ్ఱంబడి పొంకు లెక్కదగయుక్ రానమ్యో మే మింకనో । క్కడు గేనిన్నడలేము గావున వనంబందాగిపోనోప్పని । య్యో డనంచున్వడి నేలఁగూలఁబడి వాయెండం గబిట్టూర్చుచుక్ ॥ఉ॥ వెంటనె బిడ్డ గంటఁదడి వెట్టుకకన్గొని దుఃఖితాత్ముడై । కంటకభూములందుఁగడుకష్టి మెయిన్నడిపించుచుంటిమీ । వంటిమహాత్ములక్ సుజనవంద్యు లనంధుతఁద ల్లిదండ్రులక్ । వింటకుశక్తిలేని యతివృద్ధులనిద్దరనక్కటక్కటా ॥గీ॥ అడుగడైనను నడువలేక డలుగుడుచు । బడుగులనుఁదల్లిదండ్రులనడవినషు

మ । వడిగ నడపించుచుంటి గాకోడుక ననుచుఁ । గ్రూరచిత్తుఁడ నేనని కుతల
గుడుచు । సుతుని గన్గొని పలికి రాసతియుఁ బతియు వ॥ కుమారా నీ మూలం
బున నంగదాగన్నులును గాళులును లేనిమాకుఁ గాశీవిశ్వనాథు నర్చింపఁ గలిగె
ను దానన గునా పుణ్యంబు నీయది యమ్మ నడపించుటం జేసి కూ్రరాత్ముండ
ననికుతిలం గుడువఁబని లేదు వినుము కం॥ వాసిగ పుణ్యస్థలములు । కాసిం బడి
పోవ ఫలము ఘనమగు ననుటల్ । గాశిజను మాకు మార్గా । యాసము సుఖ
మీయమూలమగుగా దేసుతా ఉ॥ ఎప్పుడు కాశివిశ్వపతి నెప్పుడు జూచెద మ
న్నపూర్ణమే । మెప్పుడు కాలభైరవుని నెప్పుడు జూతుము జహ్నుకన్యనిం
కెప్పుడిఁ కెప్పుడెప్పుడని యేకద వచ్చితి మింత దవ్వులే । నప్పుడు గుడ్డి వారమడు
గైన సురాగల మే కుమారకా వ॥ అని యూరడంబలికి నోరెండు కొనం బిపాసా
కులితమానసులై మరియును గీ॥ అలతి పల్లె పథశ్రమ మపనయింపఁ । జను
దుమను కొన్నఁ బెందగ జనగ నీదు । జీవనంబులు వోసి మా జీవనములు వెడలనీ
కెప్డు నిలుప వే కొడుక వట్టి ॥ వ ॥ అని పలుకుచు వడదాకి వాకు లేక పడియున్న
కన్నవారిం గాంచి దుఃఖాక్రాంతచిత్తుండై తత్తరంపడియుత్తరికుమారుండు
చేనొక కమండలువు వట్టికొని కూతవేటు దూరంబున నున్న చిన్న నదికిం జనిబు
డబుడమను రవంబు వాడమనొంగి నీరు వట్టునట్టి యెడ॥ ఉ॥ మాటున డాగి దూ
రమునఁ బ్రమాగను వెట్టుక చూచుచున్న యా । ఖేటనలోలుఁడా నృపతి కిమ్మని నెమ్మ
దిప్పుచ్చ సేయకా । రాటము గాగనమ్ముని వరాత్మజు హత్తియటంచు నెంచి
నో । నాటగనే సెనమ్మునననందగు నాయువు పట్టునందు నల్ కం॥ అచ్చో
టు భూపతి బాణము । చిచ్చర పిడుగట్లు వచ్చి చెవిదాకు డుహా । చచ్చితి నెవడ
వు రా యని । గ్రచ్చర జలమందుఁ గూలెఁ గడు ఘూర్ణిలుచున్ ॥వ॥ అట్లు వడి
మూర్ఛిల్లి కొంత వడకిం దెలిసి యిట్లనియె ఉ॥ ఏదురనీవు రకర సూడవే ! యది
నికురవమైన నన్ను నా । గోడునుఁ గన్న విన్న దయకుం దగువాడని తోచకుండు
నే । వేడుకకైన నేను పృథివీస్థలి నెరికిఁ గీడు సేయన । న్నీడను చాగ నేయుటకు
నేమి యొనర్చితి నీకుఁ జెప్పరా॥ గీ॥ ఎప్పుడిట్టి బాధ చెప్పగా వినఁగన । నిప్పు
తాకు కన్నగొప్పదిదియ । వేగనసువు లేగ వేగ తిఁ దాళుదుఁ । జావఁ జేసినల్లఁ
ద్రావు వచ్చి॥ చ॥ అనవుడు తిల్లపోయి హృదయంబున శోకము వెగ్గలంబుగా ।
జనపతి మోసమయ్యె నని చయ్యన నయ్యతి సూతి చెంతకుం । జనియ మ
హాపరాధమిది సైచిదు రాత్ముని నన్ను బ్రహ్మఘా । తినిఁ గరుణింప వేయనిమ
దిం దయవుట్టెడునట్టు వేడియుఁ ॥కం॥ దశరథ భూపతి మృగయా । వ్యసనం

బున వచ్చి నీరువ వైచెదు నిన్నుఁ । బసరమనై గజమని యీ దెసగలుగెం చిలిసి
టంచు తెలిపి మరియు నుల్ వ॥ మహాత్మా నీ జలంబులు గ్రహించు తెరంగెఱయ
దగగొన్న నెరికో దాహంబు దీర్పనని తో చెడి నీ మీరెవరు? మీవృత్తాంతంబెం
చుక వచించు మనుడు నతఁడు స్సురని నిట్టూర్పుని గుడించి నీవు కొన
విననవర్హుండవైన నాకుఁ బ్రాణోత్క్రమణసమయంబుగాన జెప్పెద విను
ము. నేను వైశ్రవణుండను మునికుమారుండ ముదిసిన మాతాపితరులం గాశి
కిం గొనిపోవువాఁడ నిట వారికి బెట్టుగ నీరువట్టుటం జేసి నేసిత్తైద కుంజలంబు
గొంపోవచ్చి నాపాలి మృత్యువవై వచ్చి నని చేసిటులయితి నని వెరఁగయి నా॥
శా॥ ఏకాలంబున కేనిఁ బ్రాణులకు చావే నిక్క మాగావునల్ । నాకై శోకము
నొందగా నివినుమా నాపోష్యముం గోరివ్వ । ద్ధాకారంబున గన్నులంగనక
దుఃఖాయత్తులై మద్గురుల్ । శోకబంధదరంచులోన నగతుల్ లోకైకరక్షాసిధీ
శా ॥ అష్టయిశ్వర్యము లేదికా వబడి దుఃఖాయత్తులై వారయో । మృష్టాన్నం
బు మేసంగరారు సరె నే డేకంద మూలంబులుల్ । దృష్టింబొందమి యెట్లు వే
గుదురొ సామి యష్ట కష్టంబులంగ ప్రాతరష్ట తరంతు ధాయసుతు తీక్ష
ష్టరబకష్టంబిలల్॥ ఉ॥ పుట్టిన నాటనుండియును భూపతి వింటివె నేటిదాక యొ
ప్పట్టున నైన వారలను బాసి యొకండనునింత సేపు నే నెట్టిదశ్యైన నుండనపు డెట్ట
యి పోవుటకార్తివా । రెట్టి విపద్దశంబడిరొ యెట్టులనుండిరొ యేఘ్నమైరొ
కో॥ వ॥ అని పలువిధంబులం బలవించుచుఁ గడచిన పనికి వగవబని లేదని తన
కుఁ దాన యుపశమించుకొని దేవా నీ వీ కలశోదకంబులు గొని పోయి మాతలి
దండ్రులకు దాహాభరంబువాపి భరింయింపు మిదె నాప్రాణంబులు పోవుచు
న్నయవి యని గొండ్రింపుచు నసువులం బాసె నంత భూకాంతుం డత్యంత దుః
ఖాక్రాంతుండై॥ చ॥ వనముల కేల వచ్చితిని వచ్చితి వెంట నెపోక వేటసల్పను ద
ల పేల పట్టితిని పట్టితినంత నబోక నేన్గులం । గనుగొన నేల కాచితిని కాచితి నేని క
యంచు నమ్మహాత్ముని ముని నేల తుంచితి నితుంచితి నింకెటు లౌదు దైవమా చ
జనపతి వేటవచ్చితిని సాధు భవత్తనయుం వధించినా । నని ముని కేను చెల్ప నత
డాగ్రహమొప్ప గ్రద్ధెళ్ళ మంచున । న్నిని సిశపించెదుం దెలుప కేజను నంతేన
లోని చూవునం । గనుగొని వంశనాశనముగా నొనరించెదు నెద్ది మేర యో
వ॥ అమ్మహామునికడకఱిగి మదజ్ఞానకృతాపరాధం బెఱిగించి నన్ను మ
న్నించుమని ప్రార్థించుటకర్జంబని తలంచి కలశంబువ జలంబు వట్టుకొని కుమా
రసూచితమార్గంబు వట్టి మునికడ కరిగ నంతలో నా దంపతులు కొడుకును

ద్దేశించి ॥ఉ॥ ఏమిర తండ్రి! పెంచఁగ వహించితె పెంచు తల్లిఁ దండ్రిమ । మ్మి మెయిఁగగావఁ బాల్పరచియే జలముల్ గొనివత్తువంచు నీ । వేమరి యింత సేపు చట నిట్లు విళంబనమున్న మాఁదును । మ్మో నెడువారు లేరెవర యోచనుచున్న విప్రాణవాయువుల్ ॥చ॥ మలమల మాఁడు వేళ ననుమాత్ర మునీళ్ళకుఁ బుచ్చ నేల నం । చలగితివో నినున్ మృగములా కొనివా చవి చేసుకొన్నవో? జలములఁ డిగ్గ జారితో? నిశాచరులారసి త్రెళ్ళ నేసిరో । తెలియఁగ రాదు కారణము ధీనిధి! యింతకు రాకయుంటకున్ ॥ వ॥ అని యనేక విధంబుల విలపించుచున్న యా వృద్ధజంపతుల యొద్దకు దశరథుండు సకమండలుండై మెల్లన నడుచుటయుం బాదవిన్యాసశబ్దంబు నవ్వారు కుమారుండు వచ్చెనని వానినుద్దేశించి॥ మ॥ కనవే రాఘముఁ గన్న తండ్రి తడయం గా కారణం బేమిరా । పెను దాహంబున వేగుచుంటిమి రనీ వేమాకు దిక్కై కృతిరా । కనులుం గాళులు లేని మా పయిఁ గృథా కారంబు నీ కేలరా । యనుకంపంగన మన్ననిల్తుమురమే మా రాకుమారోత్తరా॥ క॥ అనివగచుచు నిటు రార । మ్మనుచును పలవించుచుండు నంత మహీశుండును మెల్లన నడుగిడుచుం । జని మునికి నమస్కరించి జతనిలుచుటయున్॥ ఉ॥ ఘూటుస్వరంబు నందన కుమారుఁడు గాఁడని నిశ్చయించి యా । రాటముతో మహీశు ముని రాజుగ నుంగొని పల్కె నెవ్వరీ వేటికి వచ్చి నాఁడ వెట సేని మదాత్మజు నాత్మ వేది ఘూ । రాటవినీటికై చనెడు నాతనిఁ జూచితి వే? మహామహా॥ తరళ॥ అనుడు రాజను నేన యోధ్యపురాధిరాజను వేటకై । వనికి వచ్చితిన వ్పటచ్చటవారకేగుచునుండమీ । తనయు నిన్న యవేదిఁ జూచితిఁ దత్కథాక్రమ మెల్లనే । వినుతు మెల్లన చల్లనీరిది వీఁగఁ బెంద గదా ప్రివుడీ॥ చ॥ అనిసభయుందు భూపతి నయంబునఁ దెల్పు మువిల్లపోయి యా । మ్మునిసుత వార్త యేమి యని సొల్పరఁ చెల్పెడు నంచుకించమై । తనయు నివృత్తముఙ్ విని నదాక జలంబులు గోలివంత యు । న్మనమున జంకువో జెలువుమా? నినుఁ జూడ భయంబు ప్రట్టెపుఙ్॥ వ॥ అనిన నద్ధగణీకాంతుండత్యంత సాధ్వసంబున గడగడ వడంకుచుఁ గోరయుంచకంతయు నెరింగించిన విని హాహాకారంబు సేయుచు ధరణి గొరిగి మూర్ఛవోయి కొంతవడికి నృపాశ్వాసితులై తెప్పిరి యప్పరమ దంపతులిట్లని విలపించిరి॥ చ॥ పుడిసెఁడు నీళ్ళవోసి మనవున్నెవు దారికి మెట్లు గట్టుదు? । కొడుకని నీవు పుట్టినదిగో తెగడుంగము సంత సంబునం । బడి యెద మింతకిప్పుడల పాపవు దైవము సైఁపలేక పా । పడనిను మమ్ముఁ బాపియిటు బాముల పాల్పడమాఱ్చెన కక్కటా॥ ఉ॥ హాసుకుమార హావరగుణాకర హాకవిరాజ

హాజగ । ద్భాసుర కీర్తి హాజనన పావన హామముఁ గన్నతండ్రిమ । మ్మాసల నీవు సేయుటకు మారుగ నిన్నుఁ జితాగ్నిఁ బెట్టిమా । దోసపుఁ జేతుల న్వెలిగిదు మ్మొగఁ జేయఁగ నయ్యెనయ్యయో॥ వ॥ అని గోలుగోలునం గంటికి నిమంటికి నేకధారగ నేడ్చుచు రాజు దిక్కు మొగంబై ॥ గీ॥ ఓరి రాజాధమా గుడ్డియుసుఁ జెవుడునఁ । బొందివృద్ధులమగు మా సుపుత్రుని నొకని । నరికి మువ్వుర నరికిన దురితమంది । తింటి కంబము డెగ నేయ నిల్లువడచె॥ వ॥ అనుచు నత్యంతామర్షంబున నీవును పుత్ర వియోగ దుఃఖంబునం బొడవడంగుమని శపియించి వారాదుఃఖంబునందుర పిల్లుచుఁ గాలధర్మంబు నొందిరట దశరథుండు నతిశోకవ్యాకులిత చిత్తుండై యుత్తరిసత్తాపసత్రయంబున కగ్నిసంస్కారాద్యుత్తరక్రియలాచరించి యథాగతకృతగమనుండై కులగురుండగు వశిష్ఠు సాహ్వానంబు గావించి జరిగినదంతయు నెఱుంగించి తదనుమతిం బాపోపహతికిఁ బ్రాయశ్చిత్తహయమేధయాగంబు సేసి పూతుండై యపుత్రకుండు గాన ఋష్యశృంగపుర స్కారంబునం బుత్రకామేష్టి సలిపి యందగ్నిదత్తపాయసాన్నంబు భార్యాత్రయంబునకుఁ బంచియిచ్చె వారునుం దద్భక్షణాతివిశేషంబునం జేసి గుర్విణులై రనంతరంబ॥ గీ॥ కాంచెఁ గౌసల్య రాము రాక్షసహరాముఁ । బడసెఁ గైకేయి గురుభక్తిభరితు భరతుఁ । గనె సుమిత్రయు శౌర్యలక్ష్మణు సిలక్ష్మ । ణుని నిశత్రుఘ్ను శత్రుఘ్ను ఘనుల సుతుల॥ చ॥ నలువచతుర్ముఖంబులన నాలుగు సంద్రములో యనన్మహా । త్పలనయనాయుధప్రథిత బాహు చతుష్కము నావసుంధరం । గళలఁ గభీరతన్ రిపునికారణదక్షపరాక్రమంబునన్ । నలువురు నన్నదమ్ములు ఘనంబు బొగడ్తల కెక్కిరున్నతిన్ । క॥ నలుగురు కొడుకులు ముగ్గురు । మెలతలు నుంగలసి మెలసి మెలగుచునుండన్ । బలువైభవమెసఁగ ధరా । తలమేలుచు దశరథుండు దనరుచునుండెన్ । సీ॥ అప్పుడు కౌశికుఁ డధ్వరావనార్థము వేఁడి తన్మహానుమతి సులక్ష్మణుల రామలక్ష్మణులనుఁ గొనిలలిఁ జను చధ్వమధ్యమున మహావిద్యలన్నియు నొసగి । నుపదేశ మొనరించె నృపసూతి యాటజోపకంఠమ జేగి తాటకను వధించి । మరిసుబాహునిఁ దునిమి చిమారీచు దోలి నిరంతరాయమ్ముగ యజ్ఞమరసె॥ గీ॥ సానుజుఁడు రాముఁడంత నమ్మౌని వెంట । మిథిలకరుదెంచి సీతకై ప్రథితమైన । యీశు చాపము వేగురు నెత్తరాని । దానినవలీలఁ గొని సభలోన విరిచె॥ శా॥ రారాజున్విను తించుచుండ శుభతూర్యధ్వానముల్ మ్రోగుచో । నా రాజన్యుఁడు గాళలం గడిగి కన్యాదానముం జేయఁగా । శ్రీరాముండు పరిగ్రహించి శుభదృష్టిఁ

బెండ్లియాడెన్వారా । కారోపేతమఖోర్వీజాతసుగుణౌఘస్ఫీతసీతం దగన్॥
వ॥ అటకు మున్న నిజసమాహ్వానంబున వచ్చియున్న భరతలక్ష్మణశత్రుఘ్ను
లకును మంగన్యలనిచ్చి వివాహంబుగావించి సపుత్రకుండగు దశరథునంపిపుచ్చి
టయును॥ శా॥ మధ్యేమార్గమునందు రాముడెదుర్రై మాత్సర్యమొప్పంబ
రా। సాధ్యంబైన కుఠారధారతళుకుల్ సర్వంసహాదిఙ్నభో। మధ్యంబులొక్క
రు లేక నిండికొనభీమప్రక్రియం జూపరా । వధ్యుంగావొనరించె రాముడహో
తావష్టంభనోద్ధాముడై॥ గీ॥ పరశురాముభంగపరచిన రఘురాము । మె
చ్చి దశరథుండు గ్రుచ్చియెత్తి। కౌగిలించి విపులకౌతూహలమ్మున । జేరె పు
రముసపరివారుడగుచు॥ సీ॥ పదపడి సామ్రాజ్యపట్టంబు వశిష్ఠుయుడగు రా
ఘునకుగట్టనవని నేత। తల్పపోయుటకు బాపకలితయౌ మంధరాబోధగ్గై కే
యిదుష్టబుద్ధిదలచి । తనవరద్వయము రామువిపినవాసంబు భరతుడు ధరయే
లుదొరయుగాగ । నడిగిననొడయండును దుపవశము గామినడలుచుండుడు
రాముడదియెజెలిగి॥ తాపసాకృతిదాల్చి సోదరుడు సతియు। దోడరారా
జ్యసౌఖ్యమ్ముల్ద్రోచివైచి। కారుటడవులదిరుగంగగదలిపోయె। లీలబితృ
వాక్యపాలనాశీలుడగుచు॥ వ॥ దశరథుండును పుత్రవియోగవేదనాదోధూ
యమానమానసుండై మానిశాపంబు స్మరించుకొని పరితాపంబునొందుచు
ననశనవ్రతంబు పూని యొక్కచోటుబడియుండెనంతట॥ ఉ॥ పుత్రవియో
గదుఃఖమునభూపతికంతవిదాహతాపముల్। గాత్రమునందు గ్రమ్మికొనె
గంప్రము పెంపగమయ్యెనేత్రముల్ । శోత్రములడ్డమాకపడెశోషిలెవాతె
రవేకిపుట్టెపహ్రు । ద్గోత్రము భిన్నమయ్యె స్పృహతోనణగెంబలు కేగెనాడు
లున్॥ క॥ దంచినగతి శాలయెరగి। లించినగతి నడుము మెడలయేరురదాక్లా।
గించినగతి కాళ్ళగ్నిన్నంచినగతి జ్వరము దాకె భూపతికంతన్॥ క॥ చలివ
చ్చె మెడబునొక్కెను। దళసరిగను భాస్కెమేనుతలయేరొదవెం। బలుతేబుపో
టులట్టులు। నిలువెల్లం బోటువొడమెన్నృపతికినురియున్॥ శా॥ ప్రమనాడీత్రిక
సన్నిపాతముననాప్మాజానికుద్యత్ప్రలాపము। నుద్వృత్తన నేగలేచుటకడుంబ
ద్ధాహువిన్యాసమున్। భ్రమయు స్వేకియూధోచితోచితుదకానాడీస్థితుల్।
నప్పిపోదత్ప్రనుమెంతేనియు లేకయొండెనుగకాంతుండుండెనొంటూప్పు
కోన్॥ క॥ ఎటువైచినకాల్సేతులు । నటులుండగనెదిరిదన్నునరయకనూ
క్ష్వా। స్పుటనిశ్వాసంబునగడుసం। కటపడిపడిదశరథుండుకడతేరెనొగిన్॥
వ॥ అనంతరంబు బ్రహ్మహత్యాది పాతకంబునం జేసి యమదూతాకృష్యమా

ణుండై దక్షిణాశాపథంబువట్టిపోవంబోవ ముందర॥ మ॥ కనియెన్ బజ్జ్వ
రథుండు దుష్టజనహృద్ద్రావస్వరూపాప్రియరుద్ఘనహుంకారగతాట్టహాసకలి
తోగ్రప్రక్రియారోమహా । క్షణకృత్కింకరభర్త్సితాతివృజినప్రఖ్యాతజం
తువ్రజా। ననజాక్రందనభీతిదానముక్తాంతస్థానము గ్రైనమున్॥ మ॥ క్ర
కచంబుల్పటగార్లకత్తులురులుంగంబంబులుల్ లోనినా। రకసంఘస్థితయాత
నోపకరణవ్రాతంబువప్రంబుగా । నొకటన్నిప్పులమేర క్రత్తగనుభీత్యుద్రేక
ముంగొల్పుచున్ । వికృతంబై కననొప్పుసంయమనినిస్వీక్షించెరాజార్తుడై॥
వ॥ ఇట్లతిభయంకరంబయిన సంయమనీపురంబెట్ట కేలకతికఠినంబునందరియం
జనియటగోధరక్తాంతలోచనుండును బ్రళయకాలాంబుద నిస్వనుండును
పరిభ్రమద్భ్రుకుటీకుటిల నిటలతటవిటంకుండును, వికంకట వికటాకారుం
డునైన పితృపతింగాంచి చలించుచున్న సమయంబునం దదనుమతంబున॥ సీ॥
కాలుసేతులుగట్టి గాశృంఖలంబులగట్టివైతరణిలోబెట్టెనొకడు । క్రొ
వ్వాడిగోరుల గ్రుడ్లు బెన్నెత్తురులుమలంగ మెటికెదానొకరుండు। గడికం
డకండలుగానొడలెల్లనుజెక్కెఖడ్గంబుననొకరుండు। తలక్రిందుగాగట్టి
బలుఅంపములదుండెతుండెంబులుగగోసెనొండొకండు॥ ఎఱ్ఱగానగ్ని
గ్రాగినయినుపరసము। ముక్కులను జెవులనుబోసెనొక్కరుండు। పూతి
గంధబంధుశమలమూత్రకూప। మునశిరోదఘ్నముగరోయబూడ్చెనొకడు॥ వ॥ ఇట్లు దశరథుండనేకవిధనారకబాధలనుభవించుచుండెనంతనక్కడ॥
చ॥ రఘుకులసింధుసోముడగు రాముడుసానుజరాముడై జగ । ద్విఘటిత
పుణ్యసంఘజల విస్తృతతుంగతరంగగంగదా । లఘుగతిదాటి దుష్టమృగ
లక్షణలక్షితసాధ్వసంబర। వ్యఘునపథంబువట్టియడి యాసలదైన్యముదో
పబోవుచున్॥ వ॥ కొంతదవ్వరిగియరిగి గమనాయాససంజనిత శోక
వ్యాకులితచిత్తమైతత్తరించుచు నతిప్రయత్నంబున నడుగొకయామడగు
నట్లుస్సురనివెట్ట నూర్చుచునడచు జానకింగని దుఃఖాయత్తచిత్తుండై రామ
చంద్రుండు లక్ష్మణుదిక్కుమొగంబై ఇట్లనియె॥ శా॥ కంటే! తమ్ముడ! దైవ
సంఘటనలోకంబందునెవ్వారికిం । గెంటన్ రాదుసుమీ! మహద్విభవయు
క్తింబొల్పు రారాజుకుం। బంటైనోములకెల్ల బుట్టిచనునీ పద్మాక్షికారొక్క
నలో। గంటన్నించుచునశ్రువుల్ నడిచెడునష్టంబుగా నిత్తరిన్॥ గీ॥ కటు
కుతాలాత్త్రియరకాళ్ళగాడివెడలు । క్రొత్తనెత్తురులాతనాకొమరుమిగు
లె। బిడుసుపాంజేబుమువ్వల వరుసకరణి। నడకబోడిమినబాడిమెలు నాతిక

మరే॥ వ॥ అనుచు వైదేహి నుద్దేశించి॥ సీ॥ అతివరో వరభర్మహర్మ్యతలంబు లే
బహుభీతిదంబులీ పర్వతములు। తరుణిరో నిరుపమోద్యానవనంబు లే కడు
సంకటంబులీ కాననములు। వెలదిరో బహుమూల్యపీతాంబరమ్ము లేవర్ష్మశ్రం
బునొరయుని వల్కలములు। సకియరో రుచికరశాల్యోదనంబు లే యతిక
షాయంబులీయాకలములు॥ అకట రాజాధిరాజునకాత్మజాత। వైననీకిట్టి
కొందలమావహిల్లెఁ। గఁదె యదృష్టవిహీనుల మొదటిలెక్క వాఁడనైయున్న
నాఁ జెట్టబట్టబట్టి॥ వ॥ అనివగచుచుం గతిపయప్రయాణంబులఁ జిత్రకూటం
బునకఱిగెనంతనక్కడ॥ సీ॥ గురుజనాహూతుఁడై భరతుఁడు మాతులనగ
రస్థుఁడరుదెంచి వగలుగుడిచి। తదుదంతమెఱిగి మా తనుఁగడు దూఱాడి యు
ర్ధ్వ్యాసుత్తరకర్మలాచరించి। చిత్రకూటాద్రికి శీఘ్రంబచని రామురక్షోవిరా
మునిరమణఁగాంచి। భక్తిఁ బాదలఁ బాదపద్మంబులకు మ్రొక్కి వనటఁగదురఁ
దండ్రివార్త దెలిపి। వినతుఁడగుచునిట్లు వేయువిధంబులనన్న ననువదయించివి
న్నవించె॥ శా॥ అన్నా! నిన్నొకనిన్గన న్నొకని గానధ్యాత్మఁ దానెంచిపా।
పౌన్నత్యంబునఁ గేకయాత్మజ యరణ్యావాసముం జేతకై। నిన్నుంబంచినత
ప్పునై చిమరలక్ విచ్చేసి రారాజవై। నన్నుం దమ్ములఁ బౌరజాన పదులన్బా
లించి రక్షింపవే॥ వ॥ అనియనేకవిధంబులఁ బ్రార్థించినను రామచంద్రుం
డు పితృవాక్యపరిపాలనాయత్తచిత్తుండై రాజ్యశాసనంబున కొడంబడక
ప్రతికూలోత్తరంబిడిన భరతుండతనిచే ప్రత్యాఖ్యాతుండై తదీయపాదుక
లంగొనియర్చించుచు నంది గ్రామంబున నివసించి రాజ్యానుసంధానంబు సే
యుచుండెనిట రాఘవుండును సాకేతసమీపంబగుటఁ జ్ఞేసి చిత్రకూటంబు
వాసి తాపసశరణ్యంబగు దండకారణ్యంబు సొచ్చి యచ్చటిఋషులకు రక్షో
భయంబువుచ్చి గోదావరీతీరంబున సజాయానుజంబుగ నివసించియుండె
నయ్యవసరంబున॥ చ॥ పితరులసామికింకరులఁ జేర్చిఁ గనుంగొనియిట్లు
పలుక్రా। సుతుఁడగు రామభద్రుఁడతి శుద్ధుఁడు గౌతమిఁ జేరెఁ దత్ఫలం। బత
నిపితన్గమింపనగు నట్టిదకావుననొండువలుకీ। రతిరయమార నాదశరథా
ధిపుఁ బెట్టకుఁడింక బాధలక్॥ కం॥ అనుడు భటుల్ నరకంబుల। ననయంబుం
బచ్యమానుఁడగుపంక్తిస్యం। దనుధన్యుఁడవైతివిలె। మ్మనుచుక్ లేవంగనెత్తి
రతికుతుకము రాక్॥ గీ॥ అపుడు దశరథుఁడిట్లనునయ్యలార ఘోరనరకంబు
లంబడికొట్టుకొనెడు। నన్నుఁ బాపి సముద్ధరణంబొనర్పఁ। గారణంబేమొ తె
ల్పుడీకరుణతోడ॥ వ॥ అనుడు వారయ్యాభవతుక్మారరత్నంబగు రామ

చంద్రుండు సానుజుండై గౌతమీతీరసమాగతుండయ్యె దానంజేసి నీవు ఘోర
నరకంబువలన నాకృష్టుండవైతివి అతండు నిను స్మరించుచు గౌతమీస్నానం
బొనర్చి పిండప్రదానంబుఁ జేసెనేని సర్వపాపవిముక్తుండవై దివ్యపదంబు
నొందగలవనిననతండును॥ గీ॥ యమునికింకరులార నేనటకుఁబోయి। పుత్రు
లకు మీదు వాక్యంబు పొసగఁబలికి। వత్తు శరణంటి నాజ్ఞయీ వలయు ననుడు
నెనరుదొలుకాడఁ బోయిరమ్మని రిభటులు॥ వ॥ దశరథుండు ధరణీతలంబు
నకవతరించఁబయనంబయ్యె నాలో గౌతమీతీరనివాసులగు సీతారామలక్ష్మ
ణులు నాఁడశనంబబ్బమింజేసి యుపవసించిరపుడు దుఃఖాక్రాంతచిత్తుండై
లక్ష్మణుండన్నకిట్లనియె॥ మ॥ అమరాజేయులదైత్యులందు నిమిశకార్ధ్రాస
నాసీనుడై। కోమరొందఁదగు రాజునందనులమై ఘోరారిసంహారదుర్దమ
తేజంబుననొప్పునట్టి మన మేతత్క్రూరకాంతారమ। ధ్యమునందుంబడికూ
డుఁ గుడ్డలకు హైన్యంబందుచున్నామయో॥ వ॥ అనిమఱియును॥ చ॥ ఎటువ
లెచూచినైతు మిపుడీ నవలా మును రాజనాన్నముం। జిటజిటగ్రుగునేయిడు
క చేకొని మెక్కఁగ నేవగించున। కటకటనిన్నఁ గోలెనొకకాయయు నియ్యె
డలక్ లభింపమిం। గటకటలాడుచున్నయది గావిధియెంతటినిర్దయాత్ముఁడో॥
వ॥ అనివగచుచు సౌమిత్రింగని రాముండిట్లనియె॥ కం॥ పెట్టనివారికి నురలక్
బుట్టని దే సాక్షియనుట భువివినలేదా। పెట్టనిది నిమే తేనిటు। పుట్టదు మన కేమి
సేయబోలెదు ననుజా॥ గీ॥ అనుచు నన్యోన్యసంభాషణావసరము। నందు
మెల్లన నడుగిడుచటకు దశర। థావనీనాథుఁడరుదెంచె నంతలోన। నక్కైకను
గొని లక్ష్మణుఁడిట్టులనియె॥ చం॥ నిలునిలు రాక్షసాధమయ! నింద్యచరిత్రుఁడు
రాముఁడిచ్చటక్। మెలఁగెడు నెవ్వఁడీవిచట నిల్వఁగరాదు తొలంగిపొమ్మిక
వెలుపల పోయి వేబ్రతుకు వెంగలిఁబోవకనిల్తు వేనినీ। తలద్రుఁచెద్రివ్వనేతున
నితాధనువెక్కిడెనుక్కు పెంపునక్॥ శా॥ ఏతాదృగ్విధమంత రాజవినియుక్
వీక్షించియున్వంచిమో। మే తేగాద్గదికంబు సాధ్వసముతో నిట్లంచు వాక్రుచ్చె
సా। కేతాధీశుఁడ రాక్షసాంతకుఁడఁ బంక్తిస్యందనుండన్ననుక్। మీతండ్రిం
దెలియంగఁజెల్లుమది సందేహంబుఁబోనిమ్మికక్॥ గీ॥ బ్రహ్మహత్యాత్రికం
బున బహుళదుఃఖ। మావహిల్లంగ నరకంబులందుఁద్రోయఁ। బడుటనాదే
హమిట్టులబడలువడియె। నేమిచెప్పెదనా వెతలింక మీకు॥ వ॥ అనిననదియంత
యునువిని యత్యంతదుఃఖాక్రాంతచిత్తులై యున్నకొడుకులంగని దశరథుం
డువెండియు॥ క॥ నానిసుపులార! గంగాఁస్నానము దానంబు పిండసలిలా

ర్పణమొక్. మానుగమీరొనరించిన। నేనేగుదుబ్రహ్మహత్యలేదియదివిక్రిక్॥
వ॥ అనినవినిరాముండెదియానౌనట్లయగుంగాతమని పిండప్రదానంబునకు
భక్ష్యభోజ్యంబులేమియు లేమింజేసిలక్ష్మణునిరీక్షించుటయు నతండదియె
రింగిభక్షణార్థంబిపుడహింగుదీ ఫలపిండ్యాకంబుసంతరించితి దానంబిండ
దానంబీగంగాకూలంబున జేయనగుననిన నందులకురామచంద్రుండు సం
దియంబందుచుండెనప్పు డాకాశవాణియిట్లనియె॥ చ॥ మనుకులసార్వభౌ
మవినుమాయనుమానము వోగతార్తిమై। జనముయదన్నమానుచు నెసం
గుదదన్నము దేవకోటికీ। ఘనమనియారగించికుతుకంబున నిష్టదులైవసిం
తురీ। పునునిడుఁపిండిపిండములు భూతలమందుఁదిలోదకంబులుక్॥ సీ॥ నా
వినిగౌతమీస్నానంబుగావించి తర్పణంబులుతండ్రిఁదలచివిడిచి। సీతాధిపతి
పితృ ప్రీతిగాఁబిణ్యాకపిండప్రదానంబు వేడ్కఁసలిపె। నవుడాడకరుదెంచిర
శివసులాదిత్యులును లోకపాలురురుద్రగణము ।తత్ప్రభావంబునదశరథుం
డనఘుడుదివ్యుడాదిత్య సదృశశరీరి॥కిన్నరస్తూయమానుడైకీర్తనీయు। మగు
విమానవరారూఢుడగుచుఁదనరి। యధికతరవైభవంబుననమరగణము।నం
దునంగూడె నాశ్చర్యమావహిల్ల॥ అసమయంబున॥ మ॥వికృతాకారునితం
డ్రిజూడకమదిన్వి భ్రాంతుడై రాముడం। తకుమున్వచ్చినదేవకోటినడుగక్
వారందరస్మద్గణ। ప్రకరంబందునదివ్యుడైకలిసె మీరాజీతఁడేచూడుమీ।సు
కుమారాకృతకృత్యుడైతి విపృధాస్త్రంబులింకేటికిక్॥కం॥ అప్పుడుకృ
తకృత్యుడవై। తప్పాయనిదశరథుండు నాశీర్వాదం।బుప్పతిలంగౌగిటఁగొని।
ముప్పిరిముదిమందిమూర్థముంబుడుకుచనుక్॥ కం॥పుత్ర!పితౄణముదీర్చని।
పుత్రుండొకపుత్రుడగునెపుడమినతండే। శత్రువగుబుణముదీర్చిన। పుత్రుఁ
డెపుత్రుండుసుమ్మబుద్ధిక్ దెలియక్॥ గీ॥గౌతమీతీరమునఁ బితృప్రీతిగాగ।
నీవుపిడంబువెట్టుటనేనుబ్రహ్మ। హత్యలెడబాసిత్రిదివంబునందగంటి। గెడపి
తింకపితౄణంబుకొడుకుకుట్ట॥ గీ॥ అనుచుసంభాషణముసేయనవసరమున
నసిద్ధగణములుదేవార్థశిద్ధిగోరి। పితరులకుఁజేయుపనియయ్యె సుతుడవై
తి। పీవుజనుముయధాసుఖమేమునట్ల॥ వ॥ అనిపలికిదేవగణంబుదశరథపు
రస్సరంబుగా స్వస్థానంబునకజిగెనంత రాఘవుండు గౌతమీమహాత్మ్యంబ
భివర్ణించుచుసౌమిత్రింజూచి॥ శా॥ ఆహా!కంటివెతమ్ముడా!మనమునందా
శ్చర్యమిగ్గౌతమీ। మాహాత్మ్యంబుమహౌఘయుక్తుడున సన్మాన్యుండునస్మద్గు
... సురలోకవైభవముచే నొప్పారియిప్పట్లను। త్సాహం

ందిమెలంగెడుక్ మనమదుల్సంతోషమగ్నంబుగాక్॥ సీ॥ మనములోఁ
దలచినమాత్రనవి విధాఘులడచునిగ్గౌతమియమరవినుత । కనులఁగన్గొనన
మాత్రనఁగామితార్థంబులిచ్చునిగ్గౌతమి యీశ్వరాణి। స్పృశియించుమా
త్రననసియింపఁజేయుఁ బాపంబులిగ్గౌతమిబ్రహ్మపథగ। జలమాడుమాత్ర
నఁగలిగించుసురలోక సౌఖ్యమిగ్గౌతమసర్వసుఖద॥ మరియుజలపానమొ
నరించిమంత్రసమితి। సతతమునుతించివరసూనవితతిభక్తి। గడురఁబూ
జించిచేతుజఁగాపురంబు। సేయువారలపుణ్యంబుచెప్పవశమె॥ వ॥ అని
మరియును॥ శా॥ ఏమేపుణ్యముపూర్వజన్మముల యందెంతేనియుం జేసితి
మో। ఆయాపుణ్యఫలంబున న్మనకునీయాత్మార్థసంధాయిగం। గాయిస్సురు
సౌఖ్యదాయిగనుగోఁగాఁ గోల్వఁగాఁగల్గెనా । మ్మానంబయ్యెపవిత్ర
ముండెమనజన్మంబుల్ కృతార్థత్వముక్॥ వ॥ అనిగంగంగొనియాడుచుని
త్యంతహర్షంబున నటనొకశివలింగంబుఁబ్రతిష్ఠించిశోడశోప చారంబులం
బూజించియిట్లనివినుతించె॥ మత్తేభకుంభదళనవృత్తము॥ మ॥ దాక్షాయ
ణీవితతవక్షోజగంధ గతవక్షఃకవాటకలిత।శ్చక్షుస్సుపర్వలసదక్షయ్యాకాం
క్షికరబుక్షాధినాథమకుటః। అక్షీణసత్వజితరూక్షేభభక్షకమహోక్షాక్షోత్త
మార్వాగమన। శిక్షాకరో బుధవిపక్షేక్షురక్షితజితాక్షుశ్శుభం దిశతుమే॥
తరిణీవృత్తము॥పరమేశ్వరగిరిజేశ్వర సదసశ్వరకరస।తకరుణాకరగురుణా
ంతకరణామరశరణా।నిరుపాధికజనపోషకవరవేషకనిరతం।పరిపాలయమాం
నగరాలయవరుణాలయధరమాం॥ మణిదీప్తివృత్తము॥ వందేనందితనందన
వందంసుందరకందరబృందదేహ్వా। వాసంజన్మవినాశననాశంభాసురహాసవ
హృద్వాసం । శర్వంసర్వసుపర్వసుపర్వం గర్వితగోవరగంధర్వం ।
లీలాచాలిత పాతకజాలం, పాలితసన్ముని రాడ్బాలం॥ వ॥ అనియిట్ల
త్యంతభక్తి తాత్పర్యంబునఁ బ్రార్థించినం బ్రసన్నుండై పరమేశ్వరుం
డు వాత్సల్యంబునవత్సా ! వరంబువేడుమనుటయునుం బ్రసాదంబవిరా
మచంద్రుండును॥ చ॥ వరములువేరయేమిటికి వేడమహామహ, వేనవేలు
మ। ద్విరచితవృత్తరత్నములఁదెల్పినుతింపఁగనెల్లకోరికల్ । ధరనగునట్లు
గౌతమిజలంబులఁబిండములుంపఁదతృప్తిల్ । నరకము లేదునట్లునిటస్నాన
మొనర్పమహౌఘమేగువ।ట్లరమరలేకదాసుడగునాతనికింగరుణింపవేదయక్॥
క॥ అనవుడునట్లగుఁగావుత । మనుచుక్ శంకరుడదృశ్యుడైయెటయేనిం।జని
యెందాశరథియునట । వనితయునను జుండుగొల్వవసియించెదగక్॥ వ॥

అయ్యవసరంబుననటకుదశగ్రీవుచెలియలు శూర్పణఖయనునది చనుదెంచి రామునింగామించిన లక్ష్మణుండుతత్కర్ణనాశికాని కర్తనంబునవైకృతం గావించెఁదన్నిమిత్తాగతులగు ఖరదూషణాదులందొట్టిపదునాలుగువేలరక్కసులరాముండుకడంచి దండకారణ్యంబువిగతకంటకంబు గావించెనంతంజుప్పనాతియునన్నపాలికింజని, సీతారామవర్తనంబును దనపరాభవంబునెఱింగించి దుఃఖించుచునిట్లనియె॥ చ॥ కలనసమస్తదేవతలఁగన్నెదలించెదునంతలోననే। గెలిచినయట్టిబల్లిదులుకేవలులేమిమువంటివారికిం। జెలియలినైననాకిటులఁజిన్నమనుష్యునిచేఁబరాభవం। బొలయనుపేక్షసేసియిటులుండుటధర్మమె వీరకర్మమే॥ వ॥ అనినవినిరావణుండత్యంతరోషావేశంబుననీచుమారీచుంబైడి వేడింజేసి దండకారణ్యంబునకనుచుటయుసీతాభిలాషసేసి వ్యాగాకృష్యమాణుండైరాముండు రామావనార్థంబునాయి ద్రవిడిదానివెంబడికడుదూరంబఱిగియఱిగి యమ్మునవమ్మాయామృగంబుగూలనేయనదిహాలక్ష్మణా!యనియాక్రందనంబుసేయుచుంజచ్చె నదివినిసీతభీతచిత్తయైమఱదినఱుగుమనుటయు నతండును॥ క॥ అమ్మాయయమ్మలికమువిడు। మమ్మాయమ్మాన్యుఁగెల్వనతిదితలకుగా। ముమ్మెనవాల్దాతైవ[illegible]। మమ్మాటకెనవమ్మమమ్మనుద్దులగుమమ్మా॥ సీ॥ అనివలదన్నవిననిసీతనిర్బంధమునలక్ష్మణుండన్నఁగనఁగఁబోయె। నాలోనరావణుండుదెంచిమాయమైంగానివిపోయెసీతదక్షిణపుదారి। మొరవెట్టునామెకై మొనసిజటాయువుకడుపోరిచచ్చెరాక్షసునిచేత। మరలినరామలక్ష్మణులుసీతనుఁగానకడవిలోవెదుకఁగనఁగుదెంచి॥ స్వీయకార్యహతుఁడగుజటాయువునకు। నుత్తరక్రియలొనరించిపోత్తుకొనుక। బంధుఁబరిమార్చిశోకంబుపరిఢవిల్లఁ। గదలిపోవుచుఋశ్యమూకంబుఁజేరి॥ వ॥ అటసుగ్రీవునితోసఖ్యంబువాటించిబాలింగూలనేసివానికిం బట్టంబుగట్టిహనుమంతునివలన జానకీవృత్తాంతంబరసి కపిసేనాసహితుండై దక్షిణసముద్రంబుదాటిరావణాది రక్షోగణంబులరణంబునమరణంబునొందించి- విభీషణుంబరిచరుఁగాఁగొని హనుమత్సీతాలక్ష్మణసుగ్రీవాంగద జాంబవదాదులతోఁబుష్పకాధిరూఢుండై మరలిసాకేతంబునకుఱుగుదెంచిపట్టాభిషిక్తుండైభూరాజ్యసామ్రాజ్యంబేలుచుసుఖంబుండెననివెండియును॥ మ॥ ఇదిరామాయణసంగ్రహంబుసురమౌనీవింటివే సంతసంబొదవన్రాముడుదండకాఖ్యవనమందున్నప్డుగోదావరీ। నదిఁబిండరబిడిమైత్రికాఘుముడుగఁ గావించెఁదస్నాలమై। పొదలెందీర్ఘమురా

మనామమునసాహాంతస్మహాఘఘ్నమై॥ వ॥ అనంతరంబశ్రుత్రతీర్థయమతీర్థభద్రతీర్థశేషతీర్థపట్టసతీర్థమార్కండేయేశ్వరతీర్థ జనార్దనతీర్థము క్త్రీశ్వరతీర్థకోటితీర్థాదిదివ్యతీర్థంబులవృత్తాంతంబునుసప్తసాగరసంగమమాహాత్మ్యంబును త్తరభాగంబున సవిస్తరంబుగఁజెప్పంబడియెనైన నిందుసంక్షేపరూపంబునవానింగొన్నికొన్నిచెప్పెదవినుమనిన నానందించునందనునకు శతానందుండిట్లనియె॥ మ॥ దితిగర్భంబగిలించిపాపముగఁ జేవేంద్రుఁడాత్మకధ్రుతి। వ్రతుఁడైగౌతమినాడిశంకరునిఁగొల్వందత్ప్రసాదంబునం। జితుకంబారినగర్వమేడుగతులంజెన్నొందిసత్పుత్రులై। బ్రతుకంగానటఁబుత్రదంబగుచుఁదీర్థంబయ్యెఁబుత్రాఖ్యచేఁ॥ క॥ లక్ష్మీతీర్థమువిదబన। లక్ష్మీలక్ష్మీవివాదలలితమునాక్షా। ల్లక్ష్మీసంవర్ధనమున। లక్ష్మీనాశనమువినుములలిఁదనరారుఁ॥

——* భద్రాచలతీర్థము. *——

వ॥ కొన్నితీర్థంబులకివలనుత్తరతటంబునభద్రతీర్థంబుగలదుతద్వృత్తాంతంబెట్టిదనిన॥ చ॥ భువిమునుఁబుత్రకాంక్ష మెయిఁబొల్తుకతోడ సుమేరుశైలమే। పవనముపర్ణముల్ జలముభక్షణసేయకవానకెండకుఁ। ఇవమునకుంజలింపకొకయెబదినూరులయేండ్లుపద్మసం। భవునిగుఱించితాఁదపముభక్తినొనర్చెదృఢవ్రతంబునఁ॥ అప్పుడొకఁడునాడు॥ క॥ కమలజుఁడుప్రొల్చియిష్ట। క్రమమునరామార్చనాభిరతుసుకృతమతిఁ। గొమరునిడేచనియెఁగాల। క్రమమునవారికిజనించెగాత్రివమకోడుకై॥ వ॥ అక్కుమారుండునురామభద్రపదాంకితుండుగాన భద్రుండనునామంబువడసి దినదినప్రవర్ధమానుండై దండకారణ్యంబున శ్రీరామధ్యానైకతత్పరుండైపరమతపంబొనరించుచుండెనిట్లనేక వర్షంబులుగడచిన వెనుకటిత్రేతాయుగంబునరాముడుసజాయానుజుండైవనంబులం గ్రుమ్మరుచువచ్చియచ్చిరుకొండనధివసించి భద్రా! నీనిర్నిద్రతపఃప్రభావంబునకుమెచ్చితి వరంబిచ్చెదవేడుమనుటయును॥ సీ॥ నీలంపుఱాలడాల్దిలింపజాలుమైకాలమేఘంబునాఁగరముదరమున। లీలదాపలిచక్కిచాలుపేరిటికత్తెకొత్రికాఁకరుమెఱుగునాఁగొమరుమిగుల। పేరురంబునజారుపేరునఁగౌస్తుభమింద్రధనుస్సునానెసక మెసఁగ। కడధనుశ్శంఖచక్రములను గంటలుచాతకరుతమునాసరసమొలుక॥ గీ॥ పరమకరుణాగసముభక్తవరులకొసగు। వానివెలుపలవిల్లమ్ములానితమ్మ। డున్నవానినుర్మనఁబలుక్రుచున్నవాని। రామభద్రునిభద్రుండురమణఁగనియె॥ క॥ కనిభయముభక్తివిస్మయ। మునువినయముమైళముల్లమునఁబెనఁగొన

మే। దివిషాగిలపడిసాష్టాం। గనమస్కృతిచేసియిట్లు కడకనుతించెన్॥

దండకము॥ శ్రీజానకీహృత్ప్రయోజార్యమా! హాటకాహార్యధైర్యా! సమానోపమానేతరానూనభవ్యప్రభావా! విభావస్వనూనానగోత్రోద్భవా! భావనాతీతభావా! భవద్వైభవం బెన్ననింద్రోభవాబ్జోద్భవాదుల్ మదిం జాలరన్నందలం బంగనే చాలుదున్ లోలచిత్తుండ మత్తుండఁ జాలన్ సుమీ నాఁగనేతియ్యమాయామనుష్యాది నారాయణా! నారదవ్యాసవాల్మీకిగర్గాదివాచంయమిస్తోత్రపాత్రా! జగత్పాత్రసంభావ! నీవే కదా? వీకఁ జోరార్ణవన్నకారార్ణన్నగ్రాహంబు శిక్షించి దంతీంద్రు రక్షింతువీవే కదా? యేకదా చోరుఁడై నీరధిం జేరు నా సోమకుం గాముకుం జేపవై యేపు వేమాపి పెన్మిన్నుకత్త్రాతకర్పించితీవే కదా? వీఁకఁ దాఁ బేలవై లీలమై వెల్లిలో ముల్గు గట్టెత్తి బిట్టాదిదేవాళికెంతే సుధాప్రాశనం బిచ్చితీవే కదా? సోకు దానేలఁ జుట్టంగఁ గోలంబవై పుట్టిబిట్టాతనిం గట్టి లోకంబు రక్షింతువీవే కదా? జోకఁ దా కొల్పి శ్రీనారసింహంబవై రంహమా దైత్యసంహారముం జేసి యాత్మార్చనాహ్లాదుఁ బ్రహ్లాదు నింపొంది బ్రోచితీవే కదా? నాకదా! గుజ్జుకుజ్జుండవై యబ్బలి న్వేడి ముల్లోకముల్ గ్రొంటివీవే కదా? లోకదాహంబు వాపంగ రాముండవై సారెకున్ రాజలోకంబు శోధించి శోధించి ఖండించితీవే కదా? యేకదారానుకులవ్రతా! దేవ! శ్రీరామనామంబునన్ లోకవిద్రావణున్ రావణుంగూల్పఁ గానుద్భవం బందినాపాలిభాగ్యంబవై రెంగటన్ బాల్చిన స్నేలనున్నట్టి నీవావి కుంతాధివాసుండవా వాసుదేవుండవా దేవదేవుండవో దేవ! నీకే నమస్కారముం జేతుఁ జేతోగతిం బ్రోచి రక్షింపవే నన్ను నీదాసునిన్ రామచంద్రా! ప్రభాపూర్ణచంద్రా! నమస్తే నమస్తే నమః॥

క॥ అని వేడ భద్రుఁ డిట్లను। నను నేలఁదలంచితే నినారాయణనీ। వనుజునితో ధరణిజతో। ననయము నాశిరమునందు నాఁగఁగవయ్యున్॥

వ॥ అని భక్తుండతిభక్తితాత్పర్యంబున వేడిననట్లయగుం గాతమని రామభద్రుండా భద్రశైలశిఖరంబున సహాయానుజుండై నివసించియుండెనది మొదలఁ జటఁదన్నామనంబునఁ దీర్థంబు పుణ్యప్రదంబయ్యె నక్కడ శ్రీరామజయంతినుత్సవంబు గావింతు రనంతరంబ కొన్నితీర్థంబులకవ్వల గోదావరీగర్భంబునఁ బట్టసాచలతీర్థంబు గలదు తద్వృత్తాంతం బెట్టిదనిన॥

—❀ పట్టసాచలతీర్థము. ❀—

కం॥ గురుభక్తిఁ బట్టసంబను। పరమాయుధ మొకఁడు శివుని భజియించి శివం। కరనాపైనిలువు మెప్పుడన। హరుఁడట్లగు గాత పిదప ననివర మొసఁగున్॥

వ॥ అనంతరంబ కొంతకాలంబునకు దక్షప్రజాపతి యీశ్వరధిక్కారంబున నొక్కయజ్ఞంబు గావించుట యునటకనాహూతయయ్యు నుంగాతురగుసతి చని జనకావమానంబున తన దేహత్యాగంబు గావించు కొనుటయు నదివిని యంధకనిగ్రహుండత్యుగ్రహంబునం బరచిపోవునపుడు తన్నిటలతటపతితస్వేదబిందుసందోహంబువలన వీరభద్రుండు నారుద్రుండు పొడమి తదనుమతంబున నతిరౌద్రంబున జని దక్షాధ్వరధ్వంసంబు గావించి మరలివచ్చునప్పుడు పట్టసాద్రికరుదెంచి భద్రకాళీసహితుండై నివసించియుండెనయ్యావసరంబున॥

ఉ॥ తీర్థము లేని క్షేత్రమది దివ్యము భవ్యము నైననిద్ధరన్। సార్థకమేమి లేదనుచు సన్మతితోడఁ దలంచి లోకర। క్షార్థముతో ద్రవ్వఁ బట్టసమునందున నొప్పుగు గుండమందునన్। దీర్ఘములయ్యధోభువనదివ్యతరంగిణి నుండి యూరెమున్॥

క॥ ఆనీర మహామానవు। లానీరజభవుని వ్రాతలపయెట్లయినం। గానీ? నూరేడులనం। గానేటికిఁ జావులేక కడగుదురనఘా॥

వ॥ దానం జేసి సంయమనీపురంబునం బిలువఁ బిట్టలేదయ్యె భూమండలంబుజనంబునం బిక్కటిల్లెనది యెఱింగి బ్రహ్మసులా వీరభద్రుం బ్రార్థించుటయు నతండక్కుండంబుపై నొక్కశిలాఫలకంబు వెట్టెనందుపై కొన్నినాళ్ళకా గోదావరి వారైన తీర్థంబున స్నానపానాదుల జనులు చిరంజీవులగుదురది క్షేత్రపంచకంబునందొక్కటియై ప్రసిద్ధిఁ జెందె నటుపిమ్మట కొన్నితీర్థంబు లపై మార్కండేయతీర్థంబు గలదది యెట్టిదనిన॥

—❀ మార్కండేయతీర్థము. ❀—

చ॥ కలదు మృకండుఁడన్ ముని జగంబున నాతనికిన్ సుశీల నాఁ। బొలతుకవారలిద్దఱును బుత్రులులేమిని గంగఁ జెంతను। జ్వలమగు శంకరుం గురిచి సాధుతపంబొనరించి సత్తమున్। సలలితకీర్తిఁ గాంచిరతిశాంతమతిం జిరజీవిఁ బుత్త్రురున్॥

క॥ కని సుతు మార్కండేయుం। డను పేరునఁ బిలుచు కొనుచు నతఁ డుత్తుక మునన్। బెనుచుచు నానాతండున్। దినదినమునఁ దెల్లయెక్క నెలనానలరెన్॥

వ॥ ఆమార్కండేయుండును బాల్యప్రభృతి శివభక్తిపరాయణుండుగాన నుపనయనానంతరంబునం బిత్రగ్నిశుశ్రూషణరతుండును శివపూజా

తత్పరుండునై యుండ పదియేనువత్సరంబులునిండవచ్చె నప్పుడొకనాఁడాకాశవాణినీకుఁ బదియారవయేఁడరుదెంచు నాఁడు మరణమగుననినతండు జడియక తండ్రియనుమతంబున గౌతమ్యుత్తరతీరంబున నగుపుష్పగిరికేగియట నొకశివలింగంబుప్రతిష్ఠించి తపంబొనరించుచుండె నాసమయంబున॥ మ॥ గళగర్తప్రతిపాదితాస్యవివరోద్గాంతోగ్రనిర్ధ్వానని। స్తుతశబ్దీకృతరోదసీకుహరుఁడస్తోకాగ్నిభీముఁడ్గ నా ; చలితప్రస్ఫుటహస్తుఁడత్యధికదుష్టభ్రూయు। గుఁడుజ్వలజ్జ్వలనజ్వాలాభిభాభనేత్రముఖుఁడా వైవస్వతుండుగ్రుఁడై। పెలుచన్ విప్రుని ప్రాణముల్ గొనిచనన్ విచ్చేసె నచ్చోటికిన్॥ గీ॥ వచ్చిలింగంబు చెంగటఁ బెచ్చుపెఱుఁగు। భక్తిఁ దపియించు నమ్మునిఁ బట్టినరసి। కంఠమందునఁ బాశంబుగట్టి దిగిచె। మునియుఁ గనువిచ్చి యట్టిగర్గోని యెనతని॥ వ॥ కనుంగొని యధికసాధ్వసకంప్యమానకాయుండై గడగడలాడుచుం జడియక వ్వడుని నెడదనిడుకొని యిట్లని ప్రార్థించె॥ ఉ॥ ఎక్కడనుంటివో యిపరమేశ్వర! గ్రక్కునరాగదో యివి। డెక్కడివాఁడొ కాని యొకఁడే కటిచీకటులీను మేనివా। డెక్కటిదున్న నెక్కికొని యుక్కడఁగుం జనుదెంచి కంటినిన్; గ్రుక్కుకయున్న నన్ దిగిచె గుత్తుకకుం దగులించి పాశమున్॥ చ॥ గడగడలాడునెమ్మనముఁ గాయముకంపమునొందుఁ గన్నులున్। వెడలెడు మీఁదికిన్ బిగువువీడెడు వాఁడులు దప్పె ప్రాణముల్। నడికెడు మూర్ఛవచ్చెఁ నిఁక నాకొకరుండిటదిక్కు లేఁడయో। వడివడివచ్చి దాసునిఁ గృపామతిఁ బ్రోవవె చంద్రశేఖరా॥ సీ॥ కడలి ద్రచ్చెడు వేళఁ గలిగిన విషముఁ గుత్తుకఁ బట్టి జగము రక్షింపలేదె। సురలకసాధ్యమై యెరియునలువపునరుఁ జేఁబట్టి జగము రక్షింపలేదె। కూసి యెల్లరఁ జంపుకొను లేడి రక్కసుఁ జెవిఁ బెట్టి జగము రక్షింపలేదె। విపరీతమొనరించు త్రిపురాసురులఁ గోడు చెడఁగొట్టి జగము రక్షింపలేదె॥ గీ॥ మరియు ననితరసా ... పరగు పనులెన్నియేనియు జేసితివెన్నఁదరమె। యట్టినీకు భారమ్మగా ... డల। దాసుననుఁ బ్రోవరాగదే తరుణయాకిశ। వ॥ అనియనేకవిధంబు ... పేడి॥ గీ॥ హరమహాదేవశంభో యటంచు భక్తి। గదురశివలింగమున ... లింగ। నెమ్మనమ్మున ముదలీయమ్మచేసి। హరమహాదేవశంభో య

టంచునుండె॥ మ॥ అపుడాలింగమునందునుండి గిరిశుండావిర్భవంబందిలె। మ్మపుడప్పా! వెరపేమటంచు నెదుటన్ హేయాకృతిం దోమున। కృపహాత్ముకశమనుం గనుంగొనుచు నోరీ! పొమ్మటంచాడియె। ల్లపుడుం జావకపోల్చు నట్టిసువరంబర్పించె నమ్మానికిన్॥ వ॥ అట్లనుగ్రహించి శివుండంతర్ధానంబునొందె నది మొదలా లింగంబు మార్కండేయేశ్వరనామంబునం బాలుపొంది సేవకులకభీష్టంబులొసంగు నపమృత్యుపరిహారంబగు నామార్కండేయతీర్థంబున కొక్కింతదూరంబున గోదావరియేడుపాయలై సాగరసంగమంబునొందెనని నలువం గాంచి నారదుండిట్లనియె॥

—* సప్తసాగరసంగమమాహాత్మ్యము. *—

చ॥ కమలజ! త్ర్యంబకంబునుత గౌతమి వేడుకనింతదూరమేఁ కముఖముతోడవచ్చి కుతుకంబున నచ్చట నేడు పాయలై। గమనము సేతకుం దగిన కారణమెట్టిదియై యెలంగునా। క్రమమదియంతయున్ వినఁగఁ గౌతుకమయ్యె నెఱుంగఁ జెప్పవే॥ వ॥ అనినం బరమేష్ఠి యిట్లనియె॥ మ॥ కొడుకా! గౌతమమౌని వెంటఁబడి యగ్గోదావరీదేవి దుం। దుడుకుల్ సేయుచు నార్చి గ్ర... కుచుం దుంగప్రచారంబులం। దొడుకుం దోడ్పడిపోవు లేగపగిదిన్ గోత్రాంతరితంబులన్। గడలన్నిండి సముద్రునింగదియ వేడ్కం బోవుచోనంతటన్॥ వ॥ ఏతత్ప్రకారంబు సహింపదుస్తగంబవితలంచి గత్నాకరుండు మానుషాకారంబుధరియించి మార్కండేయేశ్వరతీర్థంబుకడ గంగతో నెదురుకోలువడసి యిట్లనియె॥ మ॥ తరుణీ! నిన్ భరియింపఁ జాలుదు నెయేతద్భిషణావేశమా। పురుషాకారము। దాల్చి యొకగా మొగమైపో త్రీయవే వచ్చినన్। గరుణాంతఃకరణంబుతో నిటనమూణ్ణాగ్లైన మార్గంబులై। యరుదేఁ దాల్చెద నట్లు చేయుమనుచున్ యాదఃప్రభుండేగనన్॥ వ॥ ఆసమయంబున॥ గీ॥ కశ్యపాత్రిభరద్వాజకౌశికులును। జామదగ్నివశిష్ఠులు స్వప్రదేశ। ములకుఁ గంగఁ గొంపోవచ్చి మునినిగంగ। ప్రార్థనము చేసిరిమ్మరి మ్మాచుచు భక్తి॥ వ॥ అనంతరంబ గ్గౌతమియు గౌతమానుమతంబున రత్నాకరోపదేశంబునను ఋషిప్రార్థనంబున నమ్మార్కండేయతీర్థంబుకడ నేడుపాయలై సప్తర్షిపురస్సరంబుగా సాగరసంగ

ముం బుహొంచె॥ ఉ॥ కశ్యపమౌనిజుష్టయయి కుంధినిం బొందినవాక దేవతా। వశ్య
ములెల్ల వాకలకుం బాయనితుల్యఫలంబు నిచ్చుటన్। గౌశ్యపిం దుల్యభాగయనిక
శ్యపుం జూడకుం దోడి దెచ్చుటన్। గౌశ్యపియందు నామములం గాల్చునఘంబులు
శేవకాళికిన్॥ క॥ అత్రిసమానీతంబుం బవిత్రం బై కడలికఱిగి వెలసెడునదిలో। క
త్రయవిశ్రుతమై తగు। నాత్రేయియనంగ బ్రహ్మహత్యాపహమై॥ క॥ ధా
రుణిని భరద్వాజుని। తోరత్నాకరమునంటితో చెడునదియున్। భారద్వాజం
బని యెడు। పేరున వెలుగొందుం బాపవిసరఘ్నం బై॥ మహాస్రగ్ధర॥ అల
విశ్వామిత్రజుష్టంబయి కడలిని నత్యంత గాధానురక్తిన్। గలియంగాం బారు
సేరా। గమగదితములక్ష్యమ్యాముల్ సత్ఫలంబుల్। గలుగంగాం జేసి తాభక్తవ
రులం గరుణన్ గాంచి రక్షించుచున్ భూ। తలమందుం గౌశికాఖ్యం దనరెడు
దురితధ్వాంత సూర్యోదయం బై॥ క॥ గౌతమముని చే సంద్రము। నాతతగతిం
గూర్పం బడినయాపగ ధరణిన్। గౌతమియనగం దుధి। ఖ్యాతింగొని వెలసెం
గలుషహరమై వరమై॥ గీ॥ పృథివి జామదగ్ని వృద్ధగౌతముండనం। జెలంగుమౌనిక
డలింగలుపుక తన। నలరు వాక జామదగ్నియు వృద్ధగౌ। తమియునన గంబడి యెసు
ముఖమగుచు॥ శా॥ ఆశాంత ప్రధిత ప్రభావుండు వశిష్ఠాఖ్యాక శాపాయుధుండీ
శార్చానిరతుండు గౌతమునిం దానెంతేసిం బ్రార్థించి స్వా। వాసంబంతర వేదిం
జేరంగొనిపోవం బొల్చుగంగమ్మ యున్। వాశిష్ఠాఖ్య వహించి పాపహరమై వర్ధి
ల్లునెప్పట్టునన్॥ చ॥ కడకనరుంధతీశ్వరుండు గౌతమిం దోడుకపోవ వేళం దా।
ర్క్ష్యుండు దివినుండి రివ్వురను చున్ రయమారంగ నేగుదెంచి యొ। క్కుడుగున ముక్కు
నంగమిచి యా నదిం గొంత హరించి చోరుండై। వడివడి దక్షిణంబుగను వారు
డుంగన్గొని యవ్వశిష్ఠుడున్॥ చ॥ కనుంగవ నుల్కలొలుకన్ నలుకం బదతాడిత కా
లసర్పమో। ఘనుంగ దురోజు చెవ్వడవు రా? ధీగరుడుండవె తస్కరుండవై। ననుంగ
నుంబ్రామి యివ్వ మఘునన్ మదధీనధునిన్ హరింతు వే? నినుంగడ తేర్తు గాని యి
టు నీ దొరం జూచియ సూవె సైచితిన్॥ మహాస్రగ్ధర॥ అనుచున్నొనాడె రోషం
బడరంగ గరుడవ్యాహృతం బైనవాకన్। జను లేవారేనిం జూడం జనియు మునిగి
నన్ సద్గతుల్లేక పాపం। బున నానాపంకకూపంబున మునిగి తుదన్ బుట్టుబో

నీచయోనిన్। జననంబుం బొంది పాడై చనియెద రనునుగ్రశాపమిచ్చెన్ వశిం
ద్రా॥ క॥ శాపభయోద్రేకంబున। నాపన్నగవైరి వైష్ణవాచార్యులతో
శాపాయుధునిం డగ్గరి। కోపమ్ము పసంహరింపు గురుజనవర్యా॥ చ॥ ఎఱు
గక తప్పు చేసితి నిహీనుండ నన్ను ననుగ్రహించి నేం। గరకరిం గొన్న యిన్నదికిం
గల్గిన శాపము ప్రమ్మరింపవే? పరమదయాసముద్ర! యని పల్కుడు నల్కుడో
రంగి యెంత యేం। గరుణ దలిర్ప నట్లయవుం గమ్మని యిమ్ముని యిట్లు పల్కె
డున్॥ గీ॥ రవిదినంబులయందు సంక్రమణదినము। లందుం బర్వదినంబుల
యందు మాత్ర। ముదక మాడగ నగు శాపమొందదెవుడు। నిరతము లనా
డగల ఫల మింత మాత్ర। లోనజనులకు లభియించు వైనతేయా॥ వ॥ అని విశాపం
బువలికి వశిష్ఠుండు యథేచ్ఛం జనియె వైనతేయుండు నుతననదిసాగరసంగమం
బు సేయక టనడించి వైకుంఠంబునకఱిగె నదియు నుందనంతెన సాగరసంగమం
బునొందె॥ గీ॥ వైనతేయహృతంబయి వనధిం జేరు। నట్టి నిమ్నగ వైనతేయంబు
నాగ। బర్వదినములమునిగిన వారికెల్ల। దురితములడుల్చి సుఖమిచ్చి పరగుచుం
డు॥ వ॥ మునివర! యేడు పాయలసముద్రముం జేరినగంగవృత్తమున్। మనమ్ము
ననిల్పి తే? ఋతులమాలిన వారు సదారులై క్రమం। బున నలసప్తసంగములం బో
యి జలంబులనాడి రేని పెం। పున నొక యేటిలోపలనం బుత్రులనొందుచునుం
డురి నేటికిన్॥ కం॥ నావుడు సంతోషంబున। దేవముని ప్రవరుండని యెద్ర
హిణునితో డన్। దేవా! నీకరుణన్ గోదావరి వృత్తంబు వింటి ధన్యుండనైతిన్॥

—* పుష్కర మాహాత్మ్యము. *—

వ॥ మరియు నగ్గోదావరి పుష్కరమాహాత్మ్యంబు విన డెందం బానం
దించుచున్నయది శ్రమయని విచారించక కించిజ్ఞుని నన్నించుక మనుగ్రహించవే?
యనిన నతం డిట్లనియె॥ గీ॥ గురుండు మేషాది రాసులకును గమించు। చుండు పం
డ్రెండు నేడులను త్తమంబు। లైన గంగాదినదులకు నమరుచుండు। పుష్క
రంబని యెఱుగుమీ? మునివరేణ్య॥ క॥ అందునను సింహరాశిని। బొందు
గ గురుండున్న యేడు పుష్కరమగుచుం। బొందొందిగౌతమీనది। యందరిదు

రితములడుల్పవరసినమాత్రకే॥ గీ॥ మాఘమందలునరువదిపుణ్యమైన। సుది నములమూడుకోట్లు నేబదియారులక్షలమఁదీర్థములానగియందుఁదీర్థ। ములనుకలుపహారంబులై కలసియుండు ॥ఉ॥ అప్పుడునాదిమధ్యమునసంతమునందుననుత్తమంబులౌ। ముప్పదియారురోజులలపుష్కరవర్షమునందు దేవతల్। ముప్పిరిగొన్నభక్తిమెయిముప్పదికోటులు మూడుకోట్లులున్।దప్పక గౌతమీనదినిఁదారునివాసముసేతురెప్పుడున్ ॥గీ॥ ఎల్లనదులనునదములు నెల్లఋషులు। నెల్లసురలునుపుష్కరమెల్లియనఁగ! వచ్చిగోదావరీనదివాసమందు। రేటిదనుకనుదురితము లేదుకొరకు ॥చ॥ అరువదివేలయేడులు సురాపగనాడిననాఫలంబు । పుష్కరమునఁనొకవారమల గౌతమినాడిననౌఫలంబుతో। సరిపడదంచు వేదములుచాటిపచించెదుఁగాననప్పడే।దురితములైననాశమగుదీర్ఘములాడిననట్టివారికిన్ ॥ గీ ॥ పుష్కరప్రవేశదినమ్ము మొదలుగాగ।నిత్యమునుస్నానసంధ్యాదినిత్యకర్మ। లాచరించుచుచెప్పినయట్లదాన। ధర్మములుచేయనగునేటిదనుకనరుఁడు ॥వ॥ ఏతన్మాహాత్మ్యంబుసవిస్తరంబుగానెఱింగింపదుస్తరంబుతోచినయంతమట్టుగుట్టు వెట్టకెఱుఁగించితినని మరియును ॥చ॥ మునివరగౌతమీమహిమ పూర్ణముగానెఱుఁగింపనూరుహ। యనములువట్టునింత దెలియంగ వచించితిగానసంతయుణ్।మనమునజూచుకొమ్మిక(గ్ర)మంబుననీకస్ఫురించువేదములున్వినుతియొనర్పలేవమచు వేగతులన్ వివరింపగాఁగలన్ ॥గీ॥ యోగములనూర్ధ్వరేతసులై గడంగు। మునులకేగతివచ్చునోమునివరేణ్య! గౌతమీతీరవాసంబుగన్నసర్వ।జంతువులకాగతియగల్గుసత్యముగను ॥గీ॥ మునికులాంబుధిచంద్రమ! పూర్వజన్మ।మందునిహజన్మమందుసమార్జితంబు। లైనపాపంబులన్నియున్నవనియుందు దగ్ధమగుగౌతమీతోయదర్శనమున ॥చ॥ బుధనుత వేదభోదితముఖ్యద మైతగుగౌతమీమహా। కథనొకపద్యమేనియు నొకానొకయక్కరమేనివిప్రుఁడుం।బుధుఁడువచింపగావినినబాత్తముజూచిపఠించెనేనిహ్నా।త్పథగతసర్వకామ్యములవశ్యమునొందెడునట్టివాఁడునున్ ॥క॥ అ

నితమ్మిచూలినారద।మునికిన్ గౌతమిమాహాత్మ్యమునదొలిభాగం। బును వినిచెననుచుసూతుఁడు। వినుపించెన్ శౌనకాదివిబుధులకెలమిన్ ॥చ॥ వివిధపురాణవర్యమునవీనకథారమణీయమున్ సదా। శివమహిమాధికాస్పద మశేషవిశేషవిబోధకంబునీ।ప్రవిమలగద్యపద్య రుచిరంబగుకబ్బముభక్తివ్రాసినన్।దవిలిఫలించినన్వినిఁదారసిలుం బరమార్థసంపదల్ ॥మ॥ గగనోర్వీభవ్యగాంకసంఖ్యశకమాగన్ సర్వధార్యబ్దముం।దగజాజానిపదార్చనారతుఁడుకృష్ణాభిఖ్యుఁడాంధ్రావనీ।వ్యగ్రముదాజమహేంద్రపట్టణసమీపగ్రామవాస్తవ్యుఁడా। భగణాబ్జారకముగా వసుంధర దలిర్పంజేసె నీగ్రంథమున్॥ చ॥ చిరుతన శేషవిద్యలవిశేషముగాగడి దేరనుజ్వలం। బెఱుగరసంబుగానొకసరహీనముగానొకభవద్దయారస। స్ఫురణదలిర్పనీకృతిసమంత్సుకతన్ రచియించిలోకమం।దరయగ దైవమీవనిసమర్పణచేసితిఁజిత్తగింపుమీ॥

—*| ఆశ్వాసాంతము. *—

చక్రబంధము॥ శా॥ స్వర్గాకృష్ట సుసాంపరాయిక మహా వస్త్రీస్థమూర్తిత్రమా। సర్గోష్ణతియబద్ధకామకవిభోషాపద్మభూ… ।…రామూర్ఖస మూహమోహకరదేవాతిగ్మాభూవిక్రమా। మూర్గా…స్వదమాంగసంగభవభీమాకృత్తకాలభ్రమా॥

పాదభ్రమకము॥ కం॥ సారసమునామసరసా। ధీరశమగసుధీసపనధిసుగమశరధీ।శూరపరహరపరశూ। మారవిసరదమవరశీవమదరసరమా।

మాలిని॥ మునిహృదయనివేశా మూర్ఖరక్షోవినాశా। కనదమనివేశా కావ్యకృచ్చిత్తకాశా।ధనదకలితకోశా దైవతాత్తోపదేశా। వనితరనిదేశా పార్వతీజీవితేశా॥

గద్యము.—ఇది, శ్రీపరమేశ్వరానుగ్రహ సమాసాదిత కవితావి
చిత్రా, పస్తంబసూత్రపవిత్ర, కౌశికమునిచరకవర్తిగోత్ర,
శ్రీపాదకులకలశార్ణవ పూర్ణ రాకాకైరవమిత్ర,
సుబ్రహ్మణ్యార్యపౌత్ర, వేంకటయజ్వాగ్ర
పుత్ర, సుచారిత్రాభిధనాతనోభ
యకవిమిత్ర, సకలసజ్జనవిధేయ కృష్ణమూర్తినా
మధేయప్రణీతంబైన గౌతమీమాహాత్మ్యం
బను మహాపురాణంబునం బూర్వ
భాగంబునందుఁ బంచమా
శ్వాసము.

శ్రీ పరమేశ్వరార్పణమస్తు.



END OF
TITLE